అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:04 సంచిక :346 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ శనివారం- 09 -ఆగస్టు - 2025

ఆ ఇద్దరినీ సమాజం క్షమించదు

- ఫోన్ ట్యాపింగ్ కేసులో ముగిసిన బండి సంజయ్ విచారణ
- ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు హాజరైన బండి సంజయ్
- కేసీఆర్?, సీఎం రేవంత్ రెడ్డిపై పలు విమర్శలు గుప్పించిన సంజయ్

వివరాలు 2లో..

హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణను సీబీఐకి అప్పగించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. కేసీఆర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి కుమ్మక్కయ్యారని, అందుకే కేసీఆర్ కుటుంబానికి సీఎం క్లీన్ చిట్ ఇచ్చారని ఆరోపించారు. హైదరాబాద్‌లోని దిల్‌కుషా అతిథి గృహంలో సిట్ విచారణకు హాజరైన అనంతరం మీడియాతో బండి సంజయ్? మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ సిట్‌కు అధికారాలు లేవని, విచారణతో కాలయాపన తప్ప ఇంకేం జరగదని అన్నారు. గతంలో బీఆర్?ఎస్? దోచుకుందని, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటోందని ధ్వజమెత్తారు. భార్యాభర్తల ఫోన్లు ట్యాప్? చేసి విన్నారు : కేసీఆర్ ప్రభుత్వంలో అత్యధికంగా తన ఫోన్ కాల్స్‌నే ట్యాప్ చేశారని కేంద్రమంత్రి బండి సంజయ్? వివరించారు. తన కుటుంబ సభ్యులు, పని మనుషుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. భార్యాభర్తల ఫోన్లు ట్యాప్ చేసి విన్నారని మండిపడ్డారు. తన వద్ద ఉన్న ఆధారాలు, సమాచారం అధికారులకు ఇచ్చినట్లుగా తెలిపారు. వాస్తవానికి మావోయిస్టులకు సంబంధించిన ఫోన్లు ట్యాప్ చేయాలని, కానీ, ఆ జాబితాలో తమ పేర్లు పెట్టి ట్యాపింగ్‌కు పాల్పడ్డారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు ఫోన్లు కూడా ట్యాప్ చేశారన్న బండి సంజయ్ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మొదటిసారి వాంగ్మూలం ఇచ్చింది తానేనని వివరించారు. కేసీఆర్ ప్రభుత్వం విచ్చలవిడిగా ఫోన్లు ట్యాప్ చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కుమార్తె, అల్లుడి ఫోన్లు కూడా ట్యాప్ చేశారని తెలిపారు. గత ప్రభుత్వంలో సాధారణ ఫోన్ కాల్స్ మాట్లాడేందుకు భయపడి వాట్సప్ కాల్స్ మాట్లాడేవాళ్లని అన్నారు. అప్పటి భారత రాష్ట్ర సమితి మంత్రులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని బండి సంజయ్? వివరించారు. వారిద్దర్నీ సమాజం క్షమించదు : కేసీఆర్ కుమార్తె, అల్లుడి ఫోన్లు ట్యాప్ చేశారని వారినీ విచారణకు పిలవాలి అని బండి సంజయ్? డిమాండ్ చేశారు. ఎస్‌ఐబీని సొంత అవసరాలకు అడ్డాగా కేటీఆర్ మార్చారని మండిపడ్డారు. నాయకులు, లాయర్లు, వ్యాపారులు, సినీ నటులు, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని బండి సంజయ్? అన్నారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసును విచారిస్తున్న హైకోర్టు జడ్జి ఫోన్ కూడా ట్యాప్ చేశారని బండి సంజయ్ అన్నారు. ఫోన్ల ట్యాపింగ్ ద్వారా అనేక లావాదేవీలకు సంబంధించి లబ్ధి పొందారని ఆరోపించారు. ప్రభాకర్‌రావు, రాధా కిషన్‌రావు బాగోతం చెబుతుంటే తనకే సిగ్గనిపించిందన్నారు. వారిద్దర్నీ సమాజం క్షమించదని, ఇద్దరికీ ఉరిశిక్ష వేస్తే ఒకేసారి చనిపోతారని, క్షణక్షణం బాధపడాలన్నారు. తమ కార్యకర్తలను, ఇతర పార్టీ నాయకులను క్షోభకు గురి చేశారని వివరించారు. ఇద్దరు నిందితులను కాపాడే ప్రయత్నం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తోందని బండి సంజయ్? ఆరోపించారు. వ్యాపారుల లావాదేవీలు తెలుసుకొని కేటీఆర్ బ్లాక్‌మెయిలింగ్ చేశారని విమర్శించారు. ఫోన్? ట్యాపింగ్? ద్వారా వేలకోట్లు దోచుకున్నారు : ఫోన్ ట్యాపింగ్ ద్వారా రూ.వేల కోట్లు దోచుకున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్? ఆరోపించారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి వద్ద రూ.7 కోట్లు పట్టుకున్నారని గుర్తుచేశారు.

వైసీపీపై ఉన్న కోపాన్ని వైఎస్ఆర్ విగ్రహాల మీద చూపిస్తారా?

నందిగామ గాంధీ సెంటర్‌లో వైఎస్ఆర్ విగ్రహాన్ని తొలగించారన్న షర్మిల

వైఎస్ఆర్... వైసీపీ సొంతం కాదని స్పష్టీకరణ

కూటమి ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం అని విమర్శలు

అమరావతి : నందిగామ గాంధీ సెంటర్‌లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని తొలగించిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వైసీపీపై ఉన్న రాజకీయ కోపాన్ని ప్రజానాయకుడు వైఎస్ఆర్ విగ్రహాలపై చూపించడం దారుణమని ఆమె విమర్శించారు. "వైఎస్ఆర్ గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చివరి క్షణం వరకు ప్రజల కోసం తన ప్రాణాలను అర్పించారు. ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికి దిశానిర్దేశం చేశాయి. మిగతా..2లో

అమెరికాకు భారత్ భారీ షాక్

2

- అమెరికా నుంచి ఆయుధాల కొనుగోళ్లను నిలిపివేయనున్న భారత్!
- ట్రంప్ విధించిన కొత్త సుంకాలే ప్రధాన కారణం
- దాదాపు రూ.30 వేల కోట్ల విలువైన ఒప్పందాలు పెండింగ్
- రక్షణ మంత్రి రాజ్?నాథ్ సింగ్ అమెరికా పర్యటన రద్దు!
- భారత్-అమెరికా సంబంధాలు దశాబ్దాల కనిష్ఠానికి పతనం
- రష్యా నుంచి చమురు కొనుగోలుపై ట్రంప్ ఆరోపణలు

బీజేపీలోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు'

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు

రాంచందర్ రావు బాంబు పేల్చారు.

బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు బీజేపీలో

చేరేందుకు తమతో టచ్‌లో ఉన్నారని స్పష్టం చేశారు.

హైదరాబాద్, ఆగస్ట్ 08: తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు బాంబు పేల్చారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరేందుకు తమతో టచ్‌లో ఉన్నారని తెలిపారు. ఆ ఎమ్మెల్యేలు ఎవరనేది త్వరలో చెబుతామన్నారు. ఆ ఎమ్మెల్యేలు.. మిగతా..2లో

బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం

2

- పలు ప్రాంతాల్లో నేడు, రేపు భారీ వర్షాలు కురిసే అవకాశముందన్న అమరావతి వాతావరణ కేంద్రం
- ఈ నెల 13 నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశం

అమరావతి : వర్షాకాలంలో వేసవి తరహా వాతావరణంతో అవస్థలు పడుతున్న రాష్ట్ర ప్రజలకు ఉపశమనం లభించనుంది.

ఓటు హక్కుపై మీరు దాడి చేస్తే... మీపై మేం దాడి చేస్తాం

ఈసీపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ఫైర్

'ఒక వ్యక్తి, ఒక ఓటు' హక్కుపై దాడి చేస్తే ఊరుకోమని హెచ్చరిక

లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ, ఈసీ కుమ్మక్కై మోసానికి పాల్పడ్డాయని ఆరోపణ

ఒక్క బెంగళూరులోనే 1.25 లక్షల ఓట్లను దొంగిలించారని సంచలన వ్యాఖ్యలు

ఐదు పద్ధతుల్లో ఓట్ల ఫ్రాడ్ జరిగిందని వివరించిన రాహుల్ గాంధీ

దేశవ్యాప్త ఓటర్ల జాబితా, వీడియోలు విడుదల చేయాలని డిమాండ్

ఈసీకి రాహుల్ గాంధీ వార్నింగ్

2

ఢిల్లీ : భారత రాజ్యాంగం ప్రసాదించిన 'ఒక వ్యక్తి, ఒక ఓటు' హక్కుపై దాడి చేస్తే, ఎన్నికల కమిషన్ (ఈసీ)పై తాము కూడా దాడి చేస్తామని, కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో భారీగా అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ శుక్రవారం బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో నిర్వహించిన నిరసన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,

ఎస్సీఓ సదస్సుకు రండి... మోదీకి ఆహ్వానం పలికిన చైనా

- ఈ నెలాఖరులో చైనాలో జరగనున్న ఎస్సీఓ శిఖరాగ్ర సమావేశం
- సదస్సుకు హాజరుకానున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- మోదీ పర్యటనను అధికారికంగా స్వాగతించిన చైనా ప్రభుత్వం
- 2020 గల్వాన్ ఘర్షణల తర్వాత మోదీకి ఇదే తొలి చైనా పర్యటన
- సరిహద్దు వివాదంపై ఒప్పందం తర్వాత మెరుగవుతున్న సంబంధాలు

2

ఢిల్లీ : భారత్, చైనా మధ్య సంబంధాల విషయంలో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. 2020లో గల్వాన్ లోయలో జరిగిన హింసాత్మక ఘర్షణల తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారిగా చైనాలో పర్యటించనున్నారు. ఈ నెలాఖరులో టియాంజిన్ నగరంలో జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ)

వైసీపీకి పులివెందులలో ఓటమి భయం పట్టుకుంది

2

వైసీపీ నేతలపై మంత్రి సవిత ఫైర్

డైవర్షన్ పాలిటిక్స్ తో గందరగోళం సృష్టిస్తున్నారని విమర్శ

వైసీపీ దాడుల వల్లే సునీత పులివెందులకు రాలేకపోతున్నారని వ్యాఖ్య

దాడులు చేసి ఆ నిందను టీడీపీపై మోపుతున్నారని ఆరోపణ

సూపర్ సిక్స్ పథకాలతో పులివెందులలో టీడీపీ గెలుపు ఖాయమని ధీమా

అమరావతి : పులివెందులలో వైసీపీ నాయకులు ఓటమి భయంతో డైవర్షన్ రాజకీయాలకు తెరలేపారని మిగతా..2లో

హోటళ్లకు మంత్రి నాదెండ్ల హెచ్చరిక..

నాణ్యత లోపిస్తే కఠిన చర్యలే!

ఆహార నాణ్యత పాటించని హోటళ్లపై కఠిన చర్యలు తప్పవన్న మంత్రి నాదెండ్ల

విశాఖలో 51 రెస్టారెంట్లలో 44 నిబంధనలను ఉల్లంఘిస్తున్నట్లు వెల్లడి

హానికర పదార్థాలతో ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆందోళన

ఈ అంశంపై ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘం అధికారులకు ఆదేశాలు జారీ

బయట ఆహారం తినేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన

2

అమరావతి : రాష్ట్రంలోని హోటళ్లు, రెస్టారెంట్లు, ఫుడ్ కోర్టులలో ఆహార నాణ్యతా ప్రమాణాలను గాలికొదిలితే కఠిన చర్యలు తప్పవని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్రంగా హెచ్చరించారు. ప్రజల ఆరోగ్య భద్రతే ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమని, ఈ విషయంలో ఏమాత్రం ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

కూటమి నేతలంతా కలిసి పులివెందులను గెలుచుకురండి

- ఏపీ రాజకీయాలను హీటెక్కిస్తున్న పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక
- 40 మంది కూటమి నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్
- జగన్ చేయని విధంగా పులివెందులను అభివృద్ధి చేద్దామన్న చంద్రబాబు

మిగతాది 2లో

అమరావతి : పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికను ఇటు అధికారంలోని కూటమి పార్టీలు, అటు వైసీపీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. టీడీపీ అభ్యర్థిగా బీటెక్ రవి భార్య మారెడ్డి లతారెడ్డి, వైసీపీ అభ్యర్థిగా తుమ్మల హేమంత్ రెడ్డి ఎన్నికల బరిలోకి దిగారు. ఇరు పక్షాలకు చెందిన కీలక నేతలు పులివెందులలో మకాం వేసి హోరాహోరీగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి నేతలకు కీలక సూచన చేశారు. కూటమి నేతలంతా కలిసి ఒక సంకల్పంతో పులివెందుల జడ్పీటీసీని గెలుచుకురావాలని చెప్పారు. పులివెందుల అభివృద్ధిపై తాను ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికకు సంబంధించి కూటమికి చెందిన 40 మంది నేతలతో చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మేరకు నేతలకు సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో పులివెందుల టీడీపీ ఇన్చార్జ్ బీటెక్ రవి, బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి

ఎస్సీఓ సదస్సుకు రండి...
మోదీకి ఆహ్వానం పలికిన చైనా

శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు వస్తున్న ప్రధాని మోదీకి స్వాగతం పలుకుతున్నట్లు చైనా శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. ఈ ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో టియాంజిన్‌లో ఎస్సీఓ సదస్సు జరగనుంది. ఈ సమావేశానికి భారత ప్రధాని మోదీ వస్తున్న విషయాన్ని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి గువో జియాకున్ బీజింగ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ధృవీకరించారు. "ఎస్సీఓ టియాంజిన్ సదస్సు కోసం ప్రధాని మోదీ చైనాకు రావడాన్ని మేము స్వాగతిస్తున్నాం. అన్ని సభ్య దేశాల సమష్టి కృషితో ఈ సదస్సు విజయవంతమవుతుందని, ఎస్సీఓ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని విశ్వసిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. గల్వాన్ ఘర్షణల అనంతరం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దాదాపు నాలుగేళ్ల పాటు సరిహద్దుల్లో ఉద్రిక్తతలు కొనసాగాయి. అయితే, ఇటీవలే వాస్తవాధీన రేఖ (ఎల్‌ఏసీ) వెంబడి గస్తీ విషయంలో ఇరు దేశాల మధ్య ఒక అంగీకారం కుదరడంతో ప్రతిష్టంభన వీడింది. ఈ సానుకూల వాతావరణంలోనే ప్రధాని మోదీ పర్యటన ఖరారైంది. 2019 తర్వాత మోదీ చైనాలో పర్యటించడం ఇదే ప్రథమం. ఈ పర్యటనకు ముందు, ఇరు దేశాల మధ్య సంబంధాలను సాధారణ స్థితికి తెచ్చేందుకు ఉన్నత స్థాయి సమావేశాలు జరిగాయి. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఇటీవలే చైనాలో పర్యటించారు. ముఖ్యంగా, ఉగ్రవాదంపై ద్వంద్వ వైఖరిని విడనాడాలని, లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని అజిత్ దోవల్ ఎస్సీఓ భద్రతా సలహాదారుల సమావేశంలో గట్టిగా నొక్కి చెప్పారు. భారత్, చైనా, రష్యా, పాకిస్థాన్ సహా మొత్తం పది దేశాలు సభ్యులుగా ఉన్న ఎస్సీఓను 2001లో స్థాపించారు. ఈసారి టియాంజిన్‌లో జరిగే సదస్సు, సంస్థ చరిత్రలోనే అతిపెద్దదిగా నిలవనుందని చైనా వెల్లడించింది. సుమారు 20 దేశాల నేతలు, 10 అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమాలలో పాల్గొననున్నారు.

వైసీపీకి పులివెందులలో
ఓటమి భయం పట్టుకుంది

రాష్ట్ర మంత్రి సవిత తీవ్రస్థాయిలో ఆరోపించారు. జడ్పీటీసీ ఎన్నికల్లో ఓడిపోతామనే ఆందోళనతోనే వైసీపీ నేతలు ఉద్దేశపూర్వకంగా గందరగోళం సృష్టిస్తూ, ఆ నిందను టీడీపీపై మోపే ప్రయత్నం చేస్తున్నారని ఆమె విమర్శించారు. పులివెందులలో నెలకొన్న పరిస్థితులపై మంత్రి సవిత మాట్లాడుతూ, "వైసీపీ నాయకులు చేస్తున్న దౌర్జన్యాలు, బెదిరింపుల కారణంగా వైఎస్ వివేకానంద రెడ్డి జయంతి కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఆయన కుమార్తె సునీత కూడా భయపడుతున్నారు. గత మూడు రోజులుగా జరుగుతున్న దాడుల వెనుక వైసీపీ నేతలే ఉన్నారు. వారే దాడులు చేయించి, దాన్ని టీడీపీకి అంటగట్టాలని చూస్తున్నారని సునీత ఆవేదన వ్యక్తం చేశారు" అని సవిత తెలిపారు. పులివెందులలో టీడీపీ గెలుపు ఖాయమని మంత్రి సవిత ధీమా వ్యక్తం చేశారు. "గత ఏడాదిగా పులివెందులలో ప్రశాంత వాతావరణం నెలకొంది. మా సూపర్‌సిక్స్ పథకాలకు ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. ఈ సానుకూలతల నేపథ్యంలో ఇక్కడి రెండు స్థానాలనూ టీడీపీ కైవసం చేసుకుంటుంది. ఈ నిజాన్ని జీర్ణించుకోలేకే వైసీపీ నేతలు ధర్నాలు చేయడం, పోలీసులను బెదిరించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు" అని ఆమె పేర్కొన్నారు. 'జగన్ రప్పా.. రప్పా' వంటి నినాదాలు, వైసీపీ నేతల అసభ్యకర వ్యాఖ్యలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, టీడీపీ ఎల్లప్పుడూ ప్రజాస్వామ్యబద్ధంగానే ఎన్నికలను ఎదుర్కొంటుందని మంత్రి సవిత స్పష్టం చేశారు.

వైసీపీపై ఉన్న కోపాన్ని
వైఎస్ఆర్ విగ్రహాల మీద చూపిస్తారా?

అలాంటి మహానేత పేరు పెట్టుకున్నంత మాత్రాన వైఎస్ఆర్... వైసీపీ సొంతం కాదు, పేటెంట్ హక్కు కాదు. తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడి విగ్రహాలను కూల్చడం ఎక్కడి దిక్కుమాలిన చర్య?" అని షర్మిల ప్రశ్నించారు. నందిగామ గాంధీ సెంటర్‌లో వైఎస్ఆర్ విగ్రహం చుట్టూ వైసీపీ ఏర్పాటు చేసిన అక్రమ నిర్మాణాలను తొలగించడంపై తమకు అభ్యంతరం లేదని, కానీ అదే సాకుతో విగ్రహాన్ని తొలగించడం దుర్మార్గమని ఆమె స్పష్టం చేశారు. "మహానేత మరణం తర్వాత నాటి ప్రభుత్వం గాంధీ సెంటర్‌లో వైఎస్ఆర్ విగ్రహాన్ని ప్రతిష్టించింది. ఇప్పుడు ఆ విగ్రహాన్ని తొలగించడం కూటమి ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం" అని ఆమె వ్యాఖ్యానించారు. వైఎస్ఆర్ విగ్రహాలను కూల్చడం ద్వారా ప్రజాభిమానాన్ని దెబ్బతీయాలన్న ఉద్దేశం స్పష్టమవుతోందని షర్మిల విమర్శించారు. "వైసీపీకి వైఎస్ఆర్ విగ్రహాలకు సంబంధం లేదు. ఆ విగ్రహాలను కూల్చడం ద్వారా ప్రజల మనోభావాలను అవమానపరుస్తున్నారు. తొలగించిన చోట వెంటనే రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయాలి. లేకపోతే ఉద్యమం తప్పదని హెచ్చరిస్తున్నాం" అని ఆమె హితవు పలికారు.

అమెరికాకు భారత్ భారీ షాక్

ఢిల్లీ : అమెరికాతో కీలకమైన ఆయుధ కొనుగోలు ఒప్పందాలను భారత్ తాత్కాలికంగా నిలిపివేసినట్టు తెలుస్తోంది. భారత ఎగుమతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్తగా భారీ సుంకాలను విధించడంతో, ప్రతిగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలను ఉటంకిస్తూ 'రాయిటర్స్' కథనం పేర్కొంది. ' ఈ పరిణామంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు గత కొన్ని దశాబ్దాల్లో ఎన్నడూ లేనంత కనిష్ఠ స్థాయికి పడిపోయాయి. భారత్ తీసుకున్న ఈ అనూహ్య నిర్ణయంతో సుమారు 3.6 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.30 వేల కోట్లు) విలువైన రక్షణ ఒప్పందాలు అర్థాంతరంగా నిలిచిపోయాయి. ఇందులో భారత సైన్యం కోసం స్ట్రైకర్ యుద్ధ వాహనాలు, జావెలిన్ యాంటీ-ట్యాంక్ క్షిపణులతో పాటు, నౌకాదళం కోసం ఆరు బోయింగ్ పీ-8%×% గూఢచార విమానాల కొనుగోలుకు సంబంధించిన చర్చలు కూడా ఉన్నాయి. ఈ ఒప్పందాలను ఖరారు చేసేందుకు భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ త్వరలో వాషింగ్టన్‌లో పర్యటించాల్సి ఉండగా, ఆ పర్యటన కూడా రద్దయినట్టు సమాచారం. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ ఉక్రెయిన్ తో యుద్ధానికి భారత్ ఆర్థికంగా పరోక్షంగా సహకరిస్తోందని ఆగస్టు 6న డొనాల్డ్ ట్రంప్ ఆరోపించారు. ఈ కారణంగా భారత ఎగుమతులపై అదనంగా 25 శాతం సుంకాన్ని విధించారు. దీంతో మొత్తం సుంకం 50 శాతానికి చేరింది. అయితే, ఈ ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. అమెరికా, ఐరోపా దేశాలు కూడా తమ ప్రయోజనాల కోసం రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తున్నాయని, తమను మాత్రమే అన్యాయంగా లక్ష్యంగా చేసుకున్నారని భారత్ పేర్కొంది. అమెరికా గనుక రష్యాలా సమాన ధరకు చమురును సరఫరా చేస్తే, రష్యా నుంచి దిగుమతులు తగ్గించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని భారత వర్గాలు తెలిపాయి. అయితే, ట్రంప్ బెదిరింపు ధోరణి, దేశంలో పెరుగుతున్న అమెరికా వ్యతిరేక జాతీయవాదం కారణంగా ప్రధాని నరేంద్ర మోదీకి ఈ విషయంలో రాజకీయంగా ముందుకు వెళ్లడం కష్టంగా మారిందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతానికి ఇరు దేశాల మధ్య రక్షణ భాగస్వామ్యం, నిఘా సమాచార మార్పిడి, సంయుక్త సైనిక విన్యాసాలు యథావిధిగా కొనసాగుతున్నాయని ఓ భారత అధికారి తెలిపారు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆయుధ దిగుమతిదారుగా ఉన్న భారత్, సంప్రదాయంగా రష్యాపై ఆధారపడినా, ఇటీవలి కాలంలో ఫ్రాన్స్, ఇజ్రాయెల్, అమెరికా నుంచి కొనుగోళ్లను పెంచింది.

కూటమి నేతలంతా కలిసి
పులివెందులను గెలుచుకురండి

తదితర నేతలు పాల్గొన్నారు. గత టీడీపీ హయాంలోనే పులివెందులకు కృష్ణా జలాలు అందించి పంటలను కాపాడామని చంద్రబాబు తెలిపారు. ఇప్పుడు పులివెందుల జడ్పీటీసీని గెలుచుకురావాలని... జగన్ కూడా చేయని విధంగా పులివెందులను అభివృద్ధి చేద్దామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

హెూటళ్లకు మంత్రి నాదెండ్ల హెచ్చరిక..
నాణ్యత లోపిస్తే కఠిన చర్యలే!

ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన తనిఖీలలో వెలుగు చూసిన వాస్తవాలు ఆందోళన కలిగిస్తున్నాయని మంత్రి తెలిపారు. అక్కడ తనిఖీ చేసిన 51 రెస్టారెంట్లలో ఏకంగా 44 చోట్ల ఆహార నాణ్యతా నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తున్నట్లు అధికారులు గుర్తించారని ఆయన వివరించారు. పాడైపోయిన ఆహారాన్ని వడ్డించడం, పరిశుభ్రత పాటించకపోవడం, హానికర రంగులు వాడటం వంటి అనేక లోపాలను గుర్తించి, వాటిపై చర్యలకు అవసరమైన ఆధారాలు సేకరించినట్లు పేర్కొన్నారు. "కొన్ని హెూటళ్ల నిర్వాహకులు నాసిరకం, హానికరమైన పదార్థాలను వంటకాలలో కలుపుతూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. దీనివల్ల ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు" అని నాదెండ్ల మనోహర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘం కూడా చర్చించిందని, నిబంధనలు పాటించని సంస్థలపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలను ముమ్మరం చేస్తామని, నిబంధనలు మీరినట్లు తేలితే ఎంతటి పెద్ద సంస్థలపై అయినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ప్రజలు కూడా బయట ఆహారం తీసుకునేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, నాణ్యతపై ఏమాత్రం అనుమానం వచ్చినా అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు మళ్లీ చురుగ్గా మారేందుకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా మారాయి. ఇప్పటికే పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. వీటి ప్రభావంతో శనివారం తర్వాత రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు జోరందుకుంటాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. రాబోయే రెండు వారాల్లో ఎక్కువ రోజులు వర్షాలు కురిసేందుకు అవకాశముందని భారత వాతావరణ విభాగం పేర్కొంది. ఈ నెల 13 నాటికి అల్పపీడనం : రాష్ట్రంలో ఆగస్టు నెల ప్రారంభం నుంచి వేడి, ఉక్కపోత వాతావరణం నెలకొంది. పలు ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రుతుపవనాల కారణంగా మేఘాలు కమ్ముకుంటున్న నేపథ్యంలో శుక్రవారం నుంచి ఎండ తీవ్రత తగ్గే అవకాశముందని, ఈ సీజన్ చివరి వరకు రుతుపవనాలు చురుగ్గా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. వారం రోజులుగా పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. దీంతో ఈ నెల 13 నాటికి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముంది. ఇది పశ్చిమ దిశగా కదులుతుందని అంచనా. తర్వాత వెనువెంటనే అల్పపీడనాలు ఏర్పడతాయని, తుపాన్లుగా బలపడే పరిస్థితులు ఉన్నాయని కొన్ని వాతావరణ నమూనాలు అంచనా వేస్తున్నాయి. 215.6 మి.మీ. వర్షాపాతం నమోదు : రుతుపవనాలు ప్రవేశించిన తర్వాత రాష్ట్రంలో ఇప్పటి వరకు చెప్పుకోదగ్గ వర్షాలు పడలేదు. జూన్, జులై నెలల్లో రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్ర అభివృద్ధి, ప్రణాళిక సొసైటీ వెబ్‌సైట్‌లోని వివరాల ప్రకారం జూన్ 1 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో సగటున 288.8 మిల్లీమీటర్ల వర్షం కురవాల్సి ఉండగా 215.6 మి.మీ. నమోదైంది. 'ఈ నెలలో విస్తారంగా వర్షాలు కురిసేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. గతంలో మాదిరిగా ఏకధాటిగా వాన కురిసే పరిస్థితులు తక్కువ. సెప్టెంబరు నాటికి సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుంది' అని ఐఎండీ మాజీ డైరెక్టర్ జనరల్ కేజే రమేశ్ పేర్కొన్నారు. నేడు, రేపు భారీ వర్షాలు : రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో శుక్ర, శనివారాల్లో, తర్వాత మంగళ, బుధవారాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. శుక్రవారం పల్నాడు, ప్రకాశం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో భారీ వర్షాలు, మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తోంది. గురువారం నెల్లూరు, కోనసీమ, కాకినాడ, వైఎస్సార్ కడప, అనకాపల్లి, ప్రకాశం, అనంతపురం, ఏలూరు జిల్లాల్లో వర్షాలు కురిశాయి. అత్యధికంగా నెల్లూరు జిల్లా వింజమూరులో 73.5 మి.మీ. వర్షపాతం నమోదైంది.

ఓటు హక్కుపై మీరు దాడి చేస్తే... మీపై మేం దాడి చేస్తాం

మొదటి పేజి తరువాయి

ఇది కేవలం తన గొంతు కాదని, యావత్ హిందుస్థాన్ గొంతుక అని స్పష్టం చేశారు. ఎన్నికల మోసం ఫిర్యాదుపై తన నుంచి అఫిడవిట్ కోరారని, కానీ తాను ఇప్పటికే లోక్‌సభలో రాజ్యాంగంపై ప్రమాణం చేశానని రాహుల్ గుర్తుచేశారు. "రాజ్యాంగ మౌలిక సూత్రం 'ఒక వ్యక్తి, ఒక ఓటు'. ఈసీ అధికారులు దానిపైనే దాడి చేస్తున్నారు. అంటే మీరు పేదలపై దాడి చేస్తున్నారు. ఎన్నికల్లో మోసం చేసి సులభంగా తప్పించుకోవచ్చని అనుకుంటే పొరపాటే. సమయం పట్టొచ్చు, కానీ మిమ్మల్ని ఒక్కొక్కరిగా పట్టుకుంటాం" అని రాహుల్ హెచ్చరించారు. బెంగళూరు సెంట్రల్ నియోజకవర్గంలోని కేవలం ఒక్క మహాదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌పై తాము దృష్టి సారించామని, అక్కడే బీజేపీ, ఈసీ కుమ్మక్కై మోసానికి పాల్పడినట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. "మహాదేవపురలో మొత్తం 6.5 లక్షల ఓటర్లు ఉంటే, అందులో 1.25

లక్షల ఓట్లను దొంగిలించారు. అంటే ప్రతి ఆరుగురిలో ఒక ఓటును తారుమారు చేశారు" అని ఆయన వివరించారు. ఈ మోసం ఐదు ప్రధాన పద్ధతుల్లో జరిగిందని రాహుల్ ఆరోపించారు.

1. సుమారు 12,000 మంది నకిలీ ఓటర్లు ఐదారు పోలింగ్ బూత్‌లలో ఓటు వేశారు.
2. దాదాపు 40,000 ఓట్లను నకిలీ ఐడీలతో నమోదు చేశారు.
3. ఒకే ఇంటి చిరునామాపై వందల ఓట్లు నమోదు చేశారు. ఒక బీజేపీ నేత ఇంట్లో 40 మంది ఓటర్లు ఉన్నట్లు చూపగా, తాము వెళ్లి చూస్తే అక్కడ ఎవరూ లేరని తెలిపారు.
4. దాదాపు 4,000 మంది ఓటర్లకు ఫొటోలు లేవని, ఉన్నా అవి అస్పష్టంగా ఉన్నాయని చెప్పారు.
5. ఫారం 6 ద్వారా కొత్తగా చేర్చిన 34,000 ఓట్లలో చాలా మంది 89 నుంచి 95 ఏళ్ల మధ్య వయసు వారే ఉండటం అనుమానాలకు తావిస్తోందని అన్నారు.

ఎన్నికల కమిషన్ రాజ్యాంగం కోసం పనిచేయాలి కానీ, బీజేపీ కోసం కాదని రాహుల్ గాంధీ హితవు పలికారు. దేశవ్యాప్త ఎలక్ట్రానిక్ ఓటర్ల జాబితాను, పోలింగ్ వీడియో రికార్డింగ్‌లను విడుదల చేస్తే, ఈ మోసం కేవలం కర్ణాటకకే పరిమితం కాలేదని, దేశవ్యాప్తంగా జరిగిందని నిరూపిస్తామని ఆయన సవాల్ విసిరారు. ఈ పోరాటంలో తాను ఒంటరి కాదని, దేశంలోని ప్రతిపక్షాలన్నీ ఇదే ప్రశ్నను లేవనెత్తుతున్నాయని, ఈసీ వెంటనే డేటాను విడుదల చేయాలని రాహుల్ డిమాండ్ చేశారు.

'బీజేపీలోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు'

మొదటి పేజి తరువాయి

మా పార్టీలో చేరే తేదీలు సైతం తెలియజేస్తామని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏబీఎన్‌తో రాష్ట్ర బీజేపీ చీఫ్ రాంచందర్ రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై నమ్మకం లేక తమ వైపు వారు చూస్తున్నారని పేర్కొన్నారు. అయితే ఆ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలే కాదని.. ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశముందన్నారు. ఆగస్ట్ 10వ తేదీన బీజేపీలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేరనున్నారని తెలిపారు. బీజేపీలో చేరికలకు ఇది ఆరంభం మాత్రమేనని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇలా పార్టీలో చేరే వారి సంఖ్య భారీగా పెరుగుతుందని ఆయన జోస్యం చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగిస్తేనే అసలు దోషులు బయటకు వస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడం లేదన్నారు. అయితే ఓటర్ల జాబితా అంశంపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు అయన అసహనానికి పరాకాష్టగా తెలంగాణ బీజేపీ చీఫ్ అభివర్ణించారు. బీసీల మీద ప్రేమ.. సీఎం రేవంత్ రెడ్డికి కొత్తగా వచ్చిందంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

ఎందుకిలా అంటే..

బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తారంటూ ఒక చర్చ అయితే రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తుంది. అంతేకాదు.. అందుకు సంబంధించిన ఓ ఆడియో సైతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సరిగ్గా అలాంటి వేళ.. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, అబ్రహం.. ఇప్పటికే ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. వారిద్దరు బీజేపీలో చేరేందుకు ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది.

పార్టీని ముంచిన లేఖ..

ఇంకోవైపు.. ఈ ఏడాది ఏప్రిల్ 14వ తేదీన వరంగల్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల వార్షికోత్సవ సభను నిర్వహించారు. ఈ సభ సక్సెస్ అయింది. ఆ కొద్ది రోజులకే తన తండ్రి,బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌కు ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖ సోషల్ మీడియాలో ప్రత్యక్షమైంది. ఈ లేఖలో పలు అంశాలపై ఆమె చర్చించింది. అంతేకాకుండా.. మాజీ సీఎం కేసీఆర్ చుట్టు దయ్యాలు చేరాయంటూ ఆమె వ్యాఖ్యానించింది. దీంతో ఈ లేఖను లక్ష్యంగా చేసుకుని అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీలు.. బీఆర్ఎస్ పార్టీ లక్ష్యంగా చేసుకుని విమర్శలు సంధించాయి. దీంతో బీఆర్ఎస్ పార్టీలోని అంతర్గంగా చోటు చేసుకున్న పరిణామాలన్నీ.. ఈ విమర్శలతో బహిర్గతమైనట్లు అయింది.

భవిష్యత్తుపై నమ్మకం లేక..!

అదీకాక.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం, కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ అందించిన నివేదికల్లో అసలు సిసలు సూత్రధారి ఎవరనేది ఇప్పటికే ప్రజల్లోకి బలంగా వెళ్లినట్లు తెలుస్తోంది. దీంతో బీఆర్ఎస్ భవిష్యత్తుపై ఆ పార్టీలోని పలువురు నేతల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో పలువురు పార్టీ మారాలనే నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.

ఆ ఇద్దరినీ సమాజం క్షమించదు

ఆ డబ్బు ఏమైందో తెలియదని చాలా మంది నాయకుల వద్ద రూ.వందల కోట్లు సీజ్ చేసి పట్టుకున్నారన్నారు. పట్టుబడిన డబ్బులను కేసీఆర్, కేటీఆర్‌కు ప్రభాకర్‌రావు, రాధాకిషన్‌రావు పంపారని సంజయ్? ఆరోపించారు. రూ.20 కోట్లు దొరికితే కేసీఆర్, కేటీఆర్ ఫోన్ చేశాక రూ.2 కోట్లు అవుతాయన్నారు. రూ.వేల కోట్లు అక్రమాలు జరిగితే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకోదా? అని ప్రశ్నించారు. ఈడీకి లేఖ రాస్తే విచారణ జరుపుతుందని సిట్ అధికారులు నిజయితీ పరులు, వారిపై మాకు అనుమానం లేదని బండి సంజయ్? వివరించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపైనే మా అనుమానం అంతాఅని అన్నారు. ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఆధారాలున్నా ఎంతకాలం గడుపుతారని ప్రశ్నించారు. కమిషన్లు వేసి కాలయాపన చేస్తారని, నివేదికలు ఇచ్చినా చర్యలు లేవు అని బండి సంజయ్? ఆక్షేపించారు. ఏడాది గడిచినా ఒక్క నాయకుడిని అరెస్టు చేయలేదు అని దుయ్యబట్టారు.

సుంకాలు పెంచినా.. భారత్ లొంగిపోవటం కల్లే!

ఇటీవల భారత్-అమెరికా సంబంధాలు రష్యా చమురు కొనుగోళ్ల చుట్టూ తీవ్రమైన వివాదంతో కొత్త మలుపు తిరిగాయి. ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో రష్యాపై పాశ్చాత్య దేశాలు ఆర్థిక ఆంక్షలు విధించినప్పటికీ, భారత్ తన ఇంధన అవసరాల కోసం రష్యా నుంచి చమురు దిగుమతులను కొనసాగిస్తోంది. యుద్ధానికి ముందు రష్యా నుంచి భారత్ దిగుమతి కేవలం 0.2 శాతం ఉండగా, ప్రస్తుతం అది 35 - 40 శాతానికి పెరిగింది. తక్కువ ధరలో చమురు అందించడం దీనికి కారణం.

గుట్టలుగా అస్థిపంజరాలు.. ఇది ధర్మస్థలమేనా?

అయితే, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ కొనుగోళ్లను తీవ్రంగా విమర్శించారు. 2025 ఆగస్టు 1 నుంచి భారత ఉత్పత్తులపై 25 శాతం సుంకం విధిస్తామని, రష్యా చమురు కొనుగోళ్లు ఆపకపోతే మరిన్ని ఆంక్షలు అమలు చేస్తామని హెచ్చరించారు. దానికి తగ్గట్టుగా, అమెరికా భారత్‌పై మరో 25 శాతం సుంకం పెంచి, మొత్తం 50 శాతం సుంకం విధించిన అమెరికా భారత్‌పై గట్టి సవాల్ విసిరింది. అయితే ఈ సవాల్‌కు భారత్ లొంగిపోతుందా! లేక ఎదురొడ్డి ప్రతి చర్యకు పూనుకుంటుందా? అనేది నేటి ప్రశ్నగా మిగిలింది.

సమస్యల వలయంలో గురుకులాలు..

భారత్ స్పందన..

భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ ఒత్తిడిని అన్యాయమైన, అసమంజసమైన దాడిగా విమర్శించింది. చమురు కొనుగోళ్లు రాజకీయ ఆమోదం కోసం కాక, ఆర్థిక అవసరాలు, ప్రపంచ మార్కెట్ పరిస్థితుల ఆధారంగా జరుగుతున్నాయని స్పష్టం చేసింది. అమెరికా, ఐరోపా సమాఖ్య (ఈయూ) రష్యాతో వాణిజ్య సంబంధాలను కొనసాగిస్తూనే భారత్‌పై ఒత్తిడి తీసుకొచ్చే ద్వంద్వ ప్రమాణాలను భారత్ ఖండించింది. ఉదాహరణకు, 2024లో ఈయూ, రష్యా నుంచి

16.5 మిలియన్ టన్నుల గ్యాస్ దిగుమతి చేసుకుంది. అమెరికా యురేనియం, పల్లాడియం వంటి వస్తువులను రష్యా నుంచి కొనుగోలు చేస్తోంది. ఈ వాస్తవాలను ఎత్తి చూపుతూ, భారత్ అమెరికా విమర్శలను తిప్పి కొట్టింది.

ఆన్‌లైన్ ప్రక్రియను సులభతరం చేయండి!

రైతుల ప్రయోజనాలపై రాజీపడం!

భారతీయ రైతుల ప్రయోజనాలను విషయంలో రాజీపడబోమని ప్రధాని నరేంద్ర మోదీ తేల్చి చెప్పడం గమనార్హం 'రైతుల సంక్షేమమే మాకు అత్యంత ప్రాధాన్యం. రైతులు, మ త్స్యకారులు, పాడి రైతుల ప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో ఎన్నటికీ రాజీపడబోం. అలా చేయడం వల్ల మేం భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మాకు తెలుసు.. రైతుల ప్రయోజనాలను కాపాడటం కోసం వ్యక్తిగతంగా ఎం త చెల్లించేందుకైనా నేను సిద్ధమే. భారత్ సిద్ధమే' అని చెబు తూ ట్రంప్ హెచ్చరికను మోదీ పరోక్షంగా తోసిపుచ్చారు..

చితికిపోతున్నచేనేతన్న బతుకులు

ఆర్థిక, రాజకీయ విధానం

భారత్ స్పందన దాని సంప్రదాయేతర విదేశాంగ విధా నాన్ని ప్రతిబింబిస్తుంది. రష్యాతో దీర్ఘకాలిక రక్షణ, శక్తి సం బంధాలను ఒకవైపు కొనసాగిస్తూనే, మరోవైపు అమెరికాతో సహకారాన్ని బలోపేతం చేయడం భారత్ వ్యూహం. దేశీయ ఉత్పత్తులను పెంచుకోవడం ద్వారా ఆర్థిక స్వావలంబనను సాధించే లక్ష్యంతో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మేక్ ఇన్ ఇండియా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అమెరికా సుంకాలు, ఆంక్షలు భారత్‌ను ఈ దిశలో మరింత దృఢంగా నడవడానికి పురిగొల్పాయి.

అమెరికా ఒత్తిడి, ఉద్దేశాలు..

ట్రంప్ ఒత్తిడి వెనుక రెండు ఉద్దేశాలు స్పష్టంగా కనిపిస్తా యి. ఒకటి, రష్యా ఆర్థిక ఆదాయాన్ని తగ్గించడం. రెండవది, అమెరికాతో వాణిజ్య ఒప్పందంలో తమకు అనుకూల షరతులను రుద్దడం. అమెరికా- భారత్ వాణిజ్య లోటు 45 బిలియన్ డాలర్లుగా ఉంది. దీనిని తగ్గించాలని ట్రంప్ భావిస్తున్నారు. అయితే, చైనా, టర్కీ వంటి ఇతర రష్యా చమురు కొనుగోలుదారులపై సమాన ఒత్తిడి లేకపోవడం విమర్శలకు దారి తీసింది. ఈ వివక్ష సరైనది కాదు. అమెరికా విధానం దాని వైరుధ్యాలను బహిర్గతం చేస్తుంది. రష్యా నుండి భారత్ చేస్తున్న తక్కువ ధరల చమురు కొనుగోళ్లు ప్రపంచ చమురు ధరల స్థిరీకరణకు

అంగరంగ వైభవంగా సామూహిక కుంకుమార్చన

శ్రావణమాస ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు

అక్షర విజేత,గణపురం: గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అదేవిధంగా ఆలయంలో అంగరంగ వైభవంగా మహిళలు సీతమ్మ అమ్మవారికి సామూహిక కుంకుమార్చన పూజా కార్యక్రమం నిర్వహించడం పూజ అనంతరం మహిళలు అందరూ కలిసి సీతమ్మ అమ్మవారికి వాయనం ఇచ్చుకుంటా వడి నింపే కార్యక్రమాన్ని జరుపుకున్నారు.మహిళలందరూ కలిసి వాయినాలు ఇచ్చిపిచ్చుకోవటం జరిగింది. మహిళలు మాట్లాడుతూ మా ఇంట సిరిసంపదలు, సౌభాగ్యాన్ని పొందటం కొరకు శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక కుంకుమార్చనను ప్రతి సంవత్సరం ఇదే విధంగా జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపురం ఆర్యవైశ్య సంఘం మహిళలు ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ ఆలయ కమిటీ సభ్యులు తదితర భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో

సామూహిక వరలక్ష్మి వ్రతం

అక్షర విజేత ,గణపురం : గణపురంమండలం ధర్మారావుపేట గ్రామం లోని శివాలయంలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం శ్రీ ఉమా మహేశ్వర సేవసమితి ఆధ్వర్యంలోసామూహికంగా గ్రామంలోని మహిళలు వరలక్ష్మీవ్రతంపూజా కార్యక్రమాన్ని వైభవంగనిర్వహించారనిసేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు. శ్రావణమాసం శుక్ల పక్షం పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మి వ్రతం చేయడం మొదటి నుండి అనవయితీగా సంప్రదాయమని ఈ వరలక్ష్మి వ్రతం చేస్తే అష్టలక్ష్మిని పూజించిన ఫలితం వస్తుందని వరలక్ష్మి వ్రతం చేస్తే మంచి భర్త, మంచి సంతానం, అష్టైశ్వర్యలతో, మంచి పేరు ప్రఖ్యాతలు కలిగి సుఖ,సంతోషాలు తో కోరుకున్న వరాలు సిద్దిస్తాయని ఆలయ అర్చకులు లంక కిషన్ శర్మ పూజ విధానంలొ భాగంగా భక్తులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు ,పెళ్లికాని యువతిలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి అభివృదే లక్ష్యం.

మంత్రి శ్రీహరి సాకారంతో ముందుకు వెళ్తాం.

వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎండి రహీమతుల్లా.

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి : వనపర్తి జిల్లా ఆత్మకూర్ వ్యవసాయం మార్కెట్ అభివృద్ధి ధ్యేయంగా రైతుల శ్రేయస్సు లక్ష్యంగా మంత్రి శ్రీహరి సహాయ సహకారంతో ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా తెలియజేశారు వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి శ్రీనివాసులు ఏర్పాటు చేసిన మొదటి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయం మార్కెట్ చైర్మన్ ఎండి రహమతుల్లా మాట్లాడుతూ వ్యవసాయం మార్కెట్ యార్డ్ అభివృద్ధి ధ్యేయంగా మంత్రి శ్రీహరి సహాయ సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు జనరల్ బాడీ సమావేశంలో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించి పలు తీర్మానాలు చేశారు నూతన మార్కెట్ యార్డ్ భవనం పలు విషయాలపై తీర్మానాలు చేశారు ఈ సందర్భంగా మంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు వారి సహకారంతో మార్కెట్ యార్డ్ పూర్తి స్థాయిలో అభివృద్ధి పరుస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు వెంకటయ్య. ఎం నరేష్. మన్నెమ్మ. ఎన్ సత్యన్నా ఎస్ శ్యాం కుమార్ రవికాంత్ అరవింద్ రెడ్డి విష్ణు రాజు తదితరులు పాల్గొన్నారు

శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా వరలక్ష్మి వ్రతం, రక్షాబంధన్

అక్షర విజేత గజ్వేల్: శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని వరలక్ష్మి వ్రతాన్ని రక్షాబంధన్ ను జగదేవపూర్ మండలం కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవం లో ఆడపడుచులు ఎక్కువగా కొలిచే అమ్మవారిని స్మరించుకుంటూ సౌభాగ్యాన్ని సుఖశాంతులను కలగజేయాలని అమ్మవారికి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. విద్యార్థులు తమ ఇంటి వద్ద నుండి స్వయంగా రాఖీలను తయారు చేసుకుని తీసుకువచ్చి విద్యార్థులకు విద్యార్థినిలు రాఖీలు కట్టి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు చిన్నారులు ఉపాధ్యాయుని యాజమాన్యం బృందం పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.నరసింహ రెడ్డి మాట్లాడుతూ కలియుగంలో అమ్మవారిని ఇష్టంగా కొలిచే గౌరీమాతను అందరి ఆయురారోగ్యాలు అందరికీ ప్రసాదించాలని విన్నవించారు. అమ్మ కరుణతో విద్యార్థులు అందరు బాగుండాలని కోరుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ లలిత,ఉపాధ్యాయులు మంచేందర్ రెడ్డి, రాజేష్,మధు,రమేష్,భరత్, అరుణ,స్వాతి,సంధ్య, రెహనా,రేణుక సరిత,స్వర్ణలత,రజిత,నాగలక్ష్మి, జోత్స్న,కళ్యాణి,ప్రెసిల్ల,భవాని, లావణ్య, సంతోషి, కవిత,ఉమా,పద్మ,రేఖ,ఆకాంక్ష, శ్వేత,మమత,తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట ఏ.ఓ ప్రశాంత్, ఎన్నికల విభాగం సిబ్బంది సాత్విక్, విజయేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

అక్షర విజేత ఎర్రుపాలెం : మధిర నియోజకవర్గంలోని వంగవీడు వద్ద జవహర్ లిఫ్ట్ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేయుచున్న అపర భగీరథుడు రైతు పక్షపాతి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహచర మంత్రులకు ఘన స్వాగతం పలికేందుకు నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక కాంగ్రెస్ మండల కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మధిర నియోజకవర్గం ఆంధ్ర ప్రదేశ్ సరిహద్దు ప్రాంతంగా గా ఉన్నందున నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తయి ఆరు దశాబ్దాలు అయిన నియోజకవర్గంలోని మధిర ఎర్రుపాలెం మండల రైతన్నలకి సాగర్ జలాలు అందని ద్రాక్షగా మిగిలింది అన్నారు.రాష్ట్ర విభజన అనంతరం 10 సంవత్సరాలు పాటు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి ఈ ప్రాంతంలోని సాగర్ ఆయకట్టు రైతన్నలకు సాగర్ జలాలు పంట పొలాలకు సకాలంలో అందించాలన్న సోయి కూడా లేకుండా పోయిందని ఎద్దేవ చేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఉప ముఖ్యమంత్రిగా భట్టి విక్రమార్క బాధ్యతలు చేపట్టి మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్న ధీరోత్తముడని కొనియాడా. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎందరో రాజకీయ నాయకులు చేయలేని అభివృద్ధి పనులను చేసి నిరూపించిన దీశాలని పేర్కొన్నారు. అనంతరం మదిరమార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మాట్లాడుతూ రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను అన్ని విధాల ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తున్న నిత్య కృషివలుడని కీర్తించారు.రైతన్నలకు శాశ్వత పరిష్కార మార్గం కావాలనే దృఢ సంకల్పంతో ఆయన మదిలో నుంచి పుట్టిన కార్యరూపమే జవహర్ పథకం. మన అందరి కలలు సాకారం చేసేందుకు సాగర్ జలాలు ఎర్రుపాలెం, మధిర మండల పంట భూములను సస్యశ్యామలం చెయ్యాలని లక్ష్యంతో మూడో జోడి నుండి రెండో జోన్ రూపకల్పన చేసి 630. 3 కోట్ల రూపాయలు మంజూరు చేయించి భారీ వ్యయంతో మధిర మండలం వంగవీడు గ్రామం వద్ద చెక్ డ్యాం మరియు మూడు పంపు హౌస్ ల ఎత్తిపోతల పథకానికి ఈనెల 10వ తారీఖున శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టి విచ్చేయుచున్న తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి,జిల్లా ఇన్చార్జి మంత్రులు వాకాటి శ్రీహరి, ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహచర మంత్రులు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనటంసంతోషదాయకమన్నారు. మండల ప్రజలు కార్యకర్తలు ఉదయం 12 గంటలకల్లా మీనవోలు సెంటర్కు జన సమీకరణతో రావాలని ఈ ప్రధాన ర్యాలీకి ఉపముఖ్యమంత్రి సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క సారధ్యంలో కొనసాగుతుందనీ ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత పనులను పక్కనపెట్టి భేష జాలకు పోకుండా పార్టీలకతీతంగా అందర్నీ సమీకరించి జరగబోయే కార్యక్రమా పై దృష్టి సారించాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాసరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చావా రామకృష్ణ, మాజీ భద్రాచలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి ,అనుమోలువెంకట కృష్ణారావు,బొగ్గుల గోవర్ధన్ రెడ్డి,మీడియా సెల్ చైర్మన్ మల్లె లక్ష్మణరావు, పంబి సాంబశివరావు,సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పిచ్చిరెడ్డి, బాబురావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ కంచర్ల వెంకట నరసయ్య,షేక్ ఇస్మాయిల్, బాణావత్ శ్రీను,షేక్ ఇస్మాయిల్,క్లస్టర్ ఇంచార్జిలు శీలంవెంకటరామిరెడ్డి, నందిగామ సందీప్,మండల నాయకులు అప్పారావు, దేవరకొండ రాజీవ్ గాంధీ,షేక్ జానీ పాషా, గుర్రాల పుల్లారెడ్డి, నంద్రుజనార్ధన్,బుర్ర వెంకటనారాయణ, దేవరకొండ శ్రీను,ఎర్రమల భాస్కర్ రెడ్డి, కర్నాటి సుధాకర్ రెడ్డి, దేవరకొండ రవి, రావూరి నాగబాబు,దేవరకొండ వెంకటేశ్వర్లు,దేవరకొండ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

రసాయనిక ఎరువుల వాడకం తక్కువగా వినియోగించుకోవాలి

మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్

అక్షరవిజేత, టేక్మాల్ : పంట పొలాలలో రసాయనిక ఎరువుల వాడకం తక్కువగా వాడుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్ అన్నారు.టేక్మాల్ మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్ వరి,పత్తి క్షేత్రాలను పరిశీలించి వరి పంటల సాగులో అధికంగా యూరియా వాడితే అనార్థమేనని సాధ్యమైనంత వరకు రసాయనిక ఎరువులను తక్కువగా వినియోగించుకోవాలి. ముఖ్యంగా వరిసాగులో వృథా ఖర్చులను తగ్గించుకుంటే అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు.నత్రజని అవసరం వరి పైరు ఏపుగా పెరిగేందుకు, అధిక పిలకలతో దుబ్బు చేయడానికి వెన్నులు బాగా రావడానికి నత్రజని చాలా అవసరము నత్రజని ఎరువు (యూరియా)ను పిలకలు పెట్టే దశలో చిరుపొట్ట దశలో రకాన్ని బట్టి ఎకరాకు ఒకసారికి 35 నుంచి 45 కిలోలు వేసుకోవాలి.అయితే కొందరు రైతులు పిలకల దశలో (నాటిన 2 నుంచి 3 వారాల మధ్య) సిఫార్సు చేసిన మోతాదు కంటే అధికంగా (ఎకరాకు 2 బస్తాల వరకు) వేస్తున్నారు. ఈ దశలో అధికంగా యూరియా వాడకం వల్ల పైరుకు లాభం కంటే నష్టమే ఎక్కువ జరుగుతుంది. పైరు విపరీతంగా పెరిగిపోవడం, ముదురు ఆకుపచ్చరంగుకు మారి చీడలకు అధికంగా గురవుతుందన్నారు. పైరుకు వాడిన యూరియాలో మొక్కలు కేవలం 30 నుంచి 35 శాతమే వినియోగించుకుంటాయి. మిగతా అంతా వృథాగా పోతుందన్నారు.దీని ద్వారా చీడల నివారణకు అధిక ఖర్చును రైతు భరించాల్సి వస్తుంది గుళికల మందు కలిపి వాడొద్దు చాలా మంది రైతులు మొదటగా దుక్కిలో వేసే యూరియాతోపాటు 4 నుంచి 5 కిలోల గుళికల మందును కలిపి వాడుతుంటారు. గుళికల పురుగు మందు విడిగా వేయడానికి ఖర్చవుతుందని ఇలా చేస్తుంటారు. పురుగుల నివారణకు మందు రకాన్ని బట్టి ఎకరాకు 7 నుంచి 10 కిలోల గుళికలు వేయాల్సి ఉంటుంది. యూరియాలో 4 నుంచి 5 కిలోల గుళికలు కలిపి వేస్తే పురుగులు చావకపోగా ఆ మందును తట్టుకునే శక్తిని సంపాదించుకుంటుంది . తర్వాత ఈ పురుగులపై ఇతర మందులు వాడినా నివారించడం కష్టమవుతుంది.పత్తి లో అయితే పెను బంక,పచ్చ దోమ, తెల్ల దోమ వంటి పురుగుల ఉధృతి ఎక్కువగ ఉంటే సరైన యాజమాన్య పద్ధతులు పాటించాలి అని తెలియ జేశారు.ఇందులో వ్యవసాయ విస్తరణ అధికారి ఇంద్రయ్య,రైతులు పాల్గొన్నారు..

రుద్ర సముద్రం గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలి

అక్షర విజేత నారాయణ పేట జిల్లా/ఊట్కూర్ : అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కొక్కు శంకర్ ప్రధాన కార్యదర్శి కొండన్ భరత్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా, మక్తల్ మండలం, రుద్రసముద్రం గ్రామంలో నిన్న రాత్రి కరెంట్ లేని సమయంలో గుర్తు తెలియని దుండగులు మనభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం జరిగింది. దళిత వ్యతిరేక శక్తుల దాడిలో అంబేద్కర్ చూపుడు వేలును విరగొట్టడం,మొహం,తల మీద చెప్పులతో కొట్టి రాక్షస ఆనందాన్ని పొందిన దుండగులు. ఇదే రుద్ర సముద్రం గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఈ విధంగా ధ్వంసం చేయడం ఇది రెండవసారి ఈ విధంగా అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు మొదటిసారి ధ్వంసం చేసినప్పుడు ఆ గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం, నాయకులు మక్తల్ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చినప్పటికీ కూడా అధికారులు అక్కడ ఎలాంటి రక్షణ చర్యలను చేపట్టక పోవడం, కనీసం రక్షణగా సీసీ కెమెరాలన కూడా ఏర్పాటు చేయకపోవడం వల్లనే మరోసారి యదేచ్ఛగా భారతరత్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేశారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు తక్షణమే డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి,అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని ధ్వంసం అయిన అంబేద్కర్ విగ్రహం యొక్క చూపుడు వేలును సరి చేయాలని లేని పక్షంలో జిల్లా మొత్తం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడానికి అయిన వెనుకాడబోమని హెచ్చరిస్తున్నం..ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కోక్కు నర్సింహ, మాజీ అధ్యక్షుడు హనుమంతు, సామాజిక కార్యకర్త నారాయణ శ్రీనివాస్ పాల్గొన్నారు...

గురునానక్ విద్యాసంస్థలలో హై-ఇంటెన్సిటీ రూఫ్ టాప్ స్లిదరింగ్ ప్రత్యేక శిక్షణ

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :- గురునానక్ విద్యాసంస్థలో ఎస్.సి.జి-ఎన్ఎస్జీ (నేషనల్ సెక్యూరిటీ గార్డ్), భారత రక్షణ బలగాల ద్వారా ఐఏఎఫ్ (భారత వాయుసేన) మద్దతుతో ప్రతిష్టాత్మక రూఫ్ టాప్ స్లిదరింగ్ ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. హైదరాబాద్ ప్రాంతీయ కేంద్రానికి చెందిన నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్.ఎస్.జి) యొక్క 28 స్పెషల్ కాంపోజిట్ గ్రూప్, హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా ఇబ్రాహీంపట్నం సమీపంలోని గురునానక్ విద్యాసంస్థలో భారత వాయు సేన (ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఐఏఎఫ్) హెలికాప్టర్ల సహాయంతో హై-ఇంటెన్సిటీ రూఫ్ టాప్ స్లిదరింగ్ అనే ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో ఉగ్రవాద వ్యతిరేక చర్యలు, పట్టణ యుద్ధ పరిస్థితుల్లో అత్యవసరంగా అవసరమయ్యే వేగవంతమైన ప్రవేశం, బయటికి తరలింపు (ఇన్సరషన్ అండ్ ఎక్స్ట్రాక్షన్) చర్యలను వేగంగా తీసుకోవడం, అపాయంలో ఉన్న ప్రజలను ఉగ్రదాడులనుండి కాపాడడం తద్వారా ఉగ్రమూకలను మట్టుపెట్టడం, కమాండోలు (జవాన్లు) సమయానుగుణంగా సమన్వయం చేసుకుంటూ ఖచ్చితమైన కార్యాచరణలను సాధన చేయడం ఈ శిక్షణ యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో గురునానక్ విద్యాసంస్థలు సమకూర్చిన మౌలిక సదుపాయాలకు ఎన్.ఎస్.జి అధికారులు యాజమాన్యాన్ని అభినందించి ధన్యవాదాలు తెలియచేసారు. గురునానక్ విద్య సంస్థల వైస్ ఛైర్మన్, గురునానక్ యూనివర్సిటీ ఛాన్సలర్ సర్దార్ గగన్దీప్ సింగ్ కోహ్లీ, మేనేజింగ్ డైరెక్టర్, వైస్ ఛాన్సలర్ డా.హెచ్.ఎస్.సైనీలు మాట్లాడుతూ భారత వాయు సేన, ఇండియన్ ఆర్మీ, పార మిలిటరీ కి సంబందించిన కమాండోలు పాల్గొన్న ఇలాంటి జాతీయ స్థాయి ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి ఆతిథ్యం ఇవ్వడం చాలా గౌరవంగా ఉందని, దేశం యొక్క రక్షణ బలగాల సన్నద్ధతకు చిన్నగా అయినా తమవంతు సహకారం అందించ కలిగినందుకు గర్వంగా ఉందని అందుకు సహకరించిన రక్షణ బలగాల అధికారుకు అభినందించి ధన్యవాదాలు తెలియచేసారు.

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేని అసమర్ధ ప్రభుత్వం

బి ఆర్ ఎస్ పార్టీ ధరూర్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి : రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని బి ఆర్ ఎస్ పార్టీ ధరూర్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి అన్నారు.శుక్రవారం జిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ మెతుకు ఆనంద్ ఆదేశాల మేరకు మండలంలోని నాగ సమందర్ గ్రామంలో పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకుల కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి ,పార్టీ సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, 20 నెలల కాంగ్రెస్ పరిపాలనలో ఆరు గారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని,గత ప్రభుత్వంలో ఇచ్చే రైతుబంధు రెండుసార్లు ఎగ్గొట్టడం జరిగిందని, ఎకరాకు 7500 చొప్పున సంవత్సరానికి పదిహేను వేలు ఇస్తామని మోసం చేసి ఇటీవల ఎలక్షన్ ఉన్నందున ఎకరాకు 6000 చొప్పున మాత్రమే ఇవ్వడం జరిగిందని అన్నారు.మహిళలకు ఇవ్వాల్సిన 2500 హామీ , విద్యార్థులకు ఇవ్వాల్సిన స్కూటీలు,విద్యా భరోసా కార్డు,తులం బంగారంతో పాటు లక్ష రూపాయలు నగదు,విద్యుత్ వ్యవస్థ కరెంటు సక్రమంగా ఇవ్వకపోవడం,మిషన్ భగీరథ నీళ్లు కూడా సక్రమంగా సరఫరా లేక పోవడం,గ్రామాలలో పరిపాలన భ్రష్టు పట్టించి చెత్త తీయకపోవడం హరితహారం చేపట్టకపోవడం గ్రామీణ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడం,సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాల పేరుతో మోసం చేయడం అనేక కార్యక్రమాల ద్వారా ప్రజలను మోసగించిన కాంగ్రెస్ పార్టీకి త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని అన్నారు .రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో పార్టీ నాయకులు అందరూ ఐక్యమత్యంతో ఉండి ఎవరికి అవకాశం వచ్చినా పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాములు, మాజీ వైస్ చైర్మన్ అంజయ్య,మాజీ కోఆప్షన్ ఆఫీస్,ఎస్టీ సెల్ అధ్యక్షులు దేవేందర్ నాయక్,మాజీ సర్పంచ్ చెంద్రయ్య, గ్రామ కమిటీ గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి.పి డి ఎస్ యు

డింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయాలి.

అక్షర విజేత ఖమ్మం:– ఈరోజు పి డి ఎస్ యుముఖ్యుల కార్యకర్తల సమావేశం ఖమ్మం నగరంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో జరిగింది.. ఈ సందర్భంగా పిడిఎస్యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో అధికారాలకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 19 నెలలు కావస్తున్న ఇంతవరకు విద్యారంగ సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా ఉన్న పరిస్థితి కనపడతా ఉంది పేద విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్ స్కాలర్షిప్లు విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు ప్రైవేటు మరియు గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్ కడితేనే మీకు సర్టిఫికెట్లు ఇస్తామని ప్రైవేటు డిగ్రీ కళాశాలల యజమాన్యం విద్యార్థులను విద్యార్థి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు వీటివల్ల విద్యార్థులు చదువులకు దూరం అయ్యే పరిస్థితి కనపడతా ఉంది ఖమ్మం జిల్లా వ్యాప్తంగా హాస్టల్స్ మరియు గురుకులాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు సన్న బియ్యం అని చెప్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం కంట్రోల్ బియ్యాన్ని పాలిష్ చేసి పెడుతున్నారు కూరగాయలు కుళ్ళిపోయిన కూరగాయలతో భోజనం పెడుతూ అన్నంలో పురుగులు వస్తున్న వాటినే విద్యార్థులకు పెడుతున్నారు వీటిని తిని విద్యార్థులు కడుపునొప్పులు విరేచనాలు హాస్పటల్ పాలు అవుతున్నారు వీటి మీద జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ ఏమి స్పందించకుండా అంటున్నారు కల్లూరు ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు అన్నం తిని 30 మంది ఫుడ్ పాయిజన్ అయింది వీటి మీద ఎలాంటి చర్యలు తీసుకోకుండా విషయాలను బయటకు చెప్పకుండా అధికారులు నిర్లక్ష్యంగా ఉన్న పరిస్థితి కనపడుతుంది ఖమ్మం నగరంలోని వెలుగుమట్ల పరిధిలో ఉన్న హైస్కూల్లో మధ్యాహ్నం భోజనం పురుగులు అన్నం తిన్న పరిస్థితి ఆ స్కూల్లో విద్యార్థులు ఉన్నారు అక్కడున్న ఉపాధ్యాయులు ఏమి పట్టించుకోకుండా పక్కదారి పట్టించిన పరిస్థితి ఉంది ఇప్పటికైనా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న హాస్టల్స్ మరియు గురుకులాలు డీడీలు మరియు ఆర్సివోలు పరిరక్షణలో చేయాలి కానీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ డీడీలు ఆర్ సి ఓ లు సందర్శించకుండా వారు ఆఫీసులకే పరిమితమైన పరిస్థితి ఉంది ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న హాస్టల్స్ విద్యార్థులకు సంఖ్యకు అనుకూలంగా గదులను ఏర్పాటు చేయాలి కేజీవి పీ స్కూల్లో మరియు కళాశాలలో పనిచేస్తున్న సమయపాలన పాటించనిప్రిన్సిపల్స్ పైచర్యలు తీసుకోవాలి వారన్నారు ఎస్ఆర్ఎన్ బిజి ఎన్ ఆర్ డిగ్రీ కళాశాలకు మరియు పీజీ కళాశాలకు బాయ్స్ అండ్ గర్ల్స్ జనరల్ హాస్టల్ ను ఏర్పాటు చేయాలి విద్యార్థులకు ఉచితంగా బస్సు పాసులు ఇవ్వాలి ప్రతి గ్రామానికి సమయపాలన బస్సు సౌకర్యం కల్పించాలి ప్రైవేటు కార్పొరేటు విద్యాసంస్థలను రద్దు చేయాలి ప్రభుత్వ విద్యారంగ సమస్యను పరిష్కరించాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్ విడుదల చేయకపోతే పిడిఎస్యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హెచ్చరిస్తున్నాం... ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు గాంధీ అజయ్ నాగార్జున శ్రీకాంత్ శ్రావణ్ పాల్గొన్నారు

పంద్రాగస్టు వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. పంద్రాగస్టు సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని, వర్షాలు కురుస్తున్నందున వాటర్ ప్రూఫ్ టెంట్లు వేయించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని,108 అంబులెన్స్ ను వేడుక వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణాభివృద్ధి, ఫారెస్ట్, పశు సంవర్ధక, విద్య, వైద్యం, స్త్రీ శిశు సంక్షేమం, పౌర సరఫరాల, పంచాయతీరాజ్, ఆర్టీసీ తదితర శాఖల పనితీరును చాటేలా శకటాల ప్రదర్శనతో పాటు స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలతో ప్రగతిని ప్రతిబింబించేలా శకటాలు, స్టాల్స్ ఉండాలన్నారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పంద్రాగస్టు వేడుకకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది విధిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడ కూడా జాతీయ పతాకం గౌరవానికి భంగం వాటిల్లకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రశంసా పత్రాల బహూకరణ కోసం శాఖల వారీగా ఉత్తమ ఉద్యోగుల పేర్లతో కూడిన ప్రతిపాదనలను నిర్ణీత గడువు లోపు పంపించాలని ఆదేశించారు. సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, జెడ్పి సీఈఓ సాయాగౌడ్, నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

జిల్లా ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి

ఖమ్మం జిల్లా ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్.

అక్షర విజేత ఖమ్మం:– ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సుడా క్రింద జిల్లా ఆసుపత్రిలో 13 అభివృద్ధి పనులు 25 కోట్ల రూపాయలతో చేపట్టామని అన్నారు. 23 కోట్ల 75 లక్షలతో చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. తక్కువ ఖర్చుతో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉపయోగపడే యంత్రాల కొనుగోలు, ఇతర సౌకర్యాల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని, అవసరమైన నిధులను తప్పనిసరిగా మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం ఆసుపత్రి నందు పేషెంట్లకు ఉపయోగపడే విధంగా టాయిలెట్స్ మరమ్మత్తు పనులను వేగంగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లా ఆసుపత్రిలోని వివిధ విభాగాల్లో అందుబాటులో ఉన్న యంత్రాలు, వాటి ప్రస్తుత స్థితి గతులపై రిపోర్ట్ తయారు చేయాలని, మరమ్మత్తుకు గురైన యంత్రాలను బాగు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రికి అవసరమైన ఇన్ ఫ్రా సౌకర్యాలపై ప్రభుత్వానికి నివేదిక అందించాలని అన్నారు. ప్రజలలో ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం కలిగించేందుకు ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం చాలా కీలకమని, మన ఆసుపత్రికి కార్పొరేట్ లుక్ తీసుకుని రావాలని అన్నారు. ఆసుపత్రి అంతర్గతంగా సిసి రోడ్ల నిర్మాణం చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని, డి.ఎం.ఎఫ్.టి. లేదా ఇతర నిధుల నుంచి మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎం. నరేందర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, వివిధ విభాగాల అధిపతులు, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వరరావు, వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రైతు బజార్ లను వినియోగించుకోవాలి

కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి

నగరంలోని రైతు బజార్ లను సందర్శించిన కలెక్టర్

బస్తీ దవాఖాన, అమృత్ పథకం పనుల పరిశీలన

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : రైతులకు మెరుగైన మార్కెట్ సదుపాయాలు, వినియోగదారులకు నేరుగా తక్కువ ధరలకే కూరగాయలు, పండ్లను అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు బజార్ లను వర్తకులు, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. నిజామాబాద్ నగరంలోని పులాంగ్, వీక్లీ మార్కెట్, సుభాష్ నగర్, శివాజీ నగర్ ప్రాంతాలలోని రైతు బజార్ లను కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. వీటితో పాటు హమాల్వాడిలోని వీధి వ్యాపారుల వర్తక సముదాయం, పాత గంజులో కొనసాగుతున్న మార్కెట్ లను, ఖలీల్ వాడిలో నిర్మితం అవుతున్న సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్ సముదాయ భవనాన్ని పరిశీలించారు. చాలా చోట్ల రైతు బజార్లను కూరగాయల విక్రేతలు వినియోగించడం లేదని గమనించిన కలెక్టర్, అందుకు గల కారణాలను ఆరా తీశారు. వినియోగదారులు రైతు బజార్ల లోపలికి రావడం లేదని, రోడ్లకు ఆనుకుని ఇరువైపుల గల దుకాణాల నుండే కూరగాయలు కొంటున్నారని, దీనివల్ల తాము కూడా రోడ్ల పక్కన అమ్మకాలు జరపాల్సి వస్తోందని పలువురు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అయితే, రోడ్ల పక్కన విక్రయాలు జరపడం వల్ల ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతుందని, పెద్ద మొత్తంలో నిధులు వెచ్చిస్తూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు బజార్లను వినియోగించుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. కూరగాయలు, పండ్ల విక్రేతలు అందరూ రోడ్ల పక్కన కాకుండా రైతు బజార్ లలో అమ్మకాలు జరిపేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిర్ణీత ధరలకు అమ్మకాలు, నాణ్యత, శుభ్రత వంటివి పాటిస్తూ, అందరూ రైతు బజార్లలోనే విక్రయాలు జరిపితే, వినియోగదారులు ఇక్కడికే వచ్చి కొనుగోలు చేస్తారని అన్నారు. ట్రాఫిక్ సమస్యలు, పార్కింగ్ వసతులు తదితర అంశాల గురించి కలెక్టర్ అధికారులతో చర్చించి, సూచనలు చేశారు. మధ్యవర్తుల జోక్యం లేకుండా నేరుగా వినియోగదారులకు తాజా కూరగాయలు అందేందుకు రైతు బజార్లు వేదికగా నిలవాలని సూచించారు. రైతు బజార్ల అభివృద్ధికి, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్, మార్కెటింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. పాత గంజు ప్రాంతంలో ఆక్రమణలను గుర్తించి, వాటిని తొలగించేందుకు డీ–మార్కింగ్ చేయాలని సూచించారు. అన్ని రైతు బజార్లు ఉపయోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కాగా,

అమృత్ పథకం కింద తాగునీటి సరఫరాను మెరుగుపర్చేందుకు నగరంలోని నాందేవ్ వాడ, గౌతంనగర్ లలో కొనసాగుతున్న మంచినీటి ట్యాంకుల నిర్మాణ పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. పనులు మందకొడిగా సాగడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులను వేగంగా చేపట్టాలని కాంట్రాక్ట్ కంపెనీ ప్రతినిధులకు సూచించారు. అంతకుముందు నాగారం 300 క్వార్టర్స్ లోని బస్తీ దవాఖానను కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని మెడికల్ ఆఫీసర్ కు సూచించారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు ఉన్నారు.

చలో హైదరాబాద్ -పెన్షనర్ల మహాధర్నా జయప్రదం చేయండి

అక్షర విజేత ఖమ్మం:– రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల సాధనకై సోమవారం హైదరాబాద్ ,ఇందిరాపార్కులో జరిగే మహాధర్నాలో పెన్షనర్లు పాల్గొని జయప్రదం చేయాలని పెన్షనర్ల జేఏసీ నాయకులు కోరారు. పెన్షనర్ల జేఏసి సమావేశం శుక్రవారం కృషిభవన్ లో ఎస్టిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఉద్యోగవిరమణ చేసిన పెన్షనర్ల బకాయిలు తక్షణం చెల్లించాలని, నగదు రహిత హెల్త్ స్కీమ్ సత్వరం అమలుచేయాలని,పెండింగ్ డి. ఆర్. మంజూరు చేసి ఏకమొత్తంలో చెల్లించాలని, పి. ఆర్. సి. తక్షణం ప్రకటించి అమలుచేయాలని పెన్షనర్ల జేఏసిడిమాండ్ చేస్తున్నది.అదేవిధంగా పెన్షనర్ల కోసం ప్రత్యేక డైరక్టరేట్ ఏర్పాటు చేయాలని, ప్రత్యేకోపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇచ్చి పెన్షనుకు గుర్తించాలని, ఆర్టీసీ లో పెన్షనర్లకు 50%ప్రయాణ రాయితీ ఇవ్వాలని పెన్షనర్ల జేఏసి కోరుతున్నట్లు నాయకులు పరిశపుల్లయ్య,ఎస్ రంగారావు,జెల్లా వెంకటేశ్వర్లు, రాయల రవికుమార్, అనుములసోమయ్య, లక్ష్మీనారాయణ తెలిపారు. సమావేశంలో తిరపతయ్య, సుధాకర్ రావు, కృష్ణయ్య, ఉప్పలయ్య, కోట్యా తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

మాజీ ఎంపీటీసీ చైతన్య శంకర్ రెడ్డి

అక్షర విజేత గజ్వేల్: సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో గ్రామానికి చెందిన సూర్వి పద్మమ్మ అనారోగ్యంతో శుక్రవారం రోజు ఉదయం మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు మాజీ ఎంపీటీసీ సాయిరెడ్డి చైతన్య శంకర్ రెడ్డి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి 5000రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.వారితో పాటు యావగారి సంజీవరెడ్డి, సూర్వి బాల్నరసు సుర్వి ప్రవీణ్ , ప్రవీణ్ ,సూర్వి బాలకృష్ణ,ఉన్నారు.

గణేశ నవదుర్గ మండలి అధ్యక్షులు కటుకం గణేష్ ను సత్కరించిన జర్నలిస్ట్ మిత్రులు

అక్షరవిజేత, కోరుట్ల ప్రతినిధి: కోరుట్ల గణేశ నవదుర్గ మండలి నూతన అధ్యక్షుడిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సీనియర్ పాత్రికేయులు కటుకం గణేష్ ను శుక్రవారం కోరుట్ల పట్టణంలోని త్రిశక్తి మాత దేవాలయంలో జర్నలిస్ట్ మిత్రులు ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కటుకం గణేష్ మున్ముందు మరెన్నో ఉన్నత స్థాయి పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు మిట్టపెల్లి రమణ (తెలంగాణ కెరటం), నంద్యాడపు శ్రీనివాస్ (వుదయం), సైదు గంగాధర్ (అక్షరవిజేత) తదితరులు పాల్గొన్నారు.

బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పండుగ సాయన్న 165 వ జయంతి వేడుకలులి

అక్షర విజేత నారాయణ పేట జిల్లా/ఊట్కూరు : ఈ జయంతిని పురస్కరించుకుని ఊట్కూర్ మండల అధ్యక్షుడు కొక్కు గౌతం మాట్లాడుతూ.. పండుగ సాయన్న మహబూబ్ నగర్ జిల్లా నవాబ్ పేట మండలం మురుగోని పల్లి గ్రామంలో తాయమ్మ అనంతయ్య పుణ్య దంపతులకు జన్మించాడు. ఆయన ముదిరాజ్ కులానికి చెందిన వ్యక్తి అయిన కూడా ఆ రోజుల్లోనే బహుజన వాదాన్ని భుజాన వేసుకొని బహుజన రాజ్యాన్ని స్థాపించాలన్న ఉద్యమకారుడు ఈయనకు తెలంగాణ రాబిన్ హుడ్ అనే బిరుదు ఉందని అన్నారులి ఈ కార్యక్రమంలో తరుణ్,శంకర్, ఆర్యన్,నరేష్,అనసూయ, శివమ్మ,నర్సమ్మ మరియు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణకార సంఘ అధ్యక్షులుగా ఇందూరి ప్రసాద్

అక్షరవిజేత, కోరుట్ల ప్రతినిధి : కోరుట్ల పట్టణంలోని స్వర్ణకార సంఘం ఎన్నికల తుది ఫలితాలు ప్రకటించిన ఎలక్షన్స్ అధికారులు బాజోజి శ్రీనివాస్,తునికి సుధీర్,తునికి వేణు, మండలోజు రామచంద్రం, మండలోజు నరేందర్, మరియు స్వర్ణకార సంఘ రాష్ట్ర నాయకులు పబ్బోజి లక్ష్మీనారాయణ మండలాజు రవీందర్, అధ్యక్షులుగా ఇందూరి ప్రసాద్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా శ్రీరాముల ప్రశాంత్ ఎంపిక కావడం జరిగినది ఎన్నుకోబడిన అధ్యక్షుడు ఇందూరు ప్రసాద్ మాట్లాడుతూ సంఘం పట్ల నిబద్ధతతో సమాన్యాయంగా స్వర్ణకార కుల బంధువులకు ఎలాంటి ఆపదలు ఉన్నా అన్ని వేళల్లో మీ వెన్నంటి ఉంటానని చెప్పడం జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీరాముల ప్రశాంత్ మాట్లాడుతూ సంఘం పట్ల నియమ నిబంధనలకు అనుకూలంగా కట్టుబడి ఉంటానని. మమ్మల్ని అత్యధిక మెజారిటీతో గెలిపించిన స్వర్ణకార సంఘ కుల బాంధవులు అందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఇట్టి ఎన్నికలకు మాకు అన్నివేళలా అన్ని విధాలుగా సహకరించిన రాష్ట్ర నాయకులు, పబ్బోజి లక్ష్మీనారాయణ మండలోజు, రవీందర్ తునికి భాస్కర్, బెజ్జారపు శ్రీనివాస్, ఇందూరి సత్యం, శ్రీరాముల శ్రీనివాస్, గిన్నెల శ్రీకాంత్, బెజ్జారపు రాజు, వేగ్యారపు వేంకటాద్రి, వేగ్యారపు శ్రీరాములు ఇల్లెందుల శ్రీనివాస్, శ్రీపాద నర్సయ్య, బెజ్జారపు రంజిత్, మూడవ పెల్లి శ్రీనివాస్, మండలోజు సురేష్ మరియు స్వర్ణకార సంఘ సభ్యులు పాల్గొన్నారు

జాతీయ రహదారిపై గల కల్వర్టు మరమ్మత్తుల పరిశీలన

అక్షర విజేత:రఘునాథపల్లి : హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిలో గల రఘునాథపల్లి మండల కేంద్రంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా కలిగిన కల్వర్టు మూసి పోవడంతో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో గురువారం రాత్రి అకాల వర్షంతో జాతీయ రహదారి పై భారీగా నీరు చేరడంతో వెంటనే అప్రమత్తమైన పోలీసు సిబ్బంది రాత్రి ఏలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవడం జరిగింది. శుక్రవారం జనగామ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏడవెల్లి శ్రీనివాస్ రెడ్డి జెసిబి సహాయంతో కల్వర్టు మరమ్మత్తులు వేగవంతం చేశారు.సీఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... రానున్న మూడు రోజుల్లో అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున జాతీయ రహదారిపై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ముందస్తు చర్యగా కల్వర్టు పనులను చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ మారుజోడు రాంబాబు మాట్లాడుతూ.. జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ఈ కల్వర్టుకు ప్రధానంగా గ్రామం నుండి వచ్చే నీరు అధికం కావడంతో అందులో వచ్చే ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల ప్రతి సంవత్సరం ఈ కల్వర్టు వద్ద నీరు నిలిచి జాతీయ రహదారికి అంతరాయం కలిగిస్తుందని వారు అన్నారు. రానున్న రోజుల్లో అధిక వర్షాలు నవోదయ అవకాశం ఉన్నందున పూర్తిస్థాయిలో కల్వర్టును యుద్ధ పాతిపదికన పనులు చేపట్టారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘునాథపల్లి సబ్ ఇన్స్పెక్టర్ దూదిమెట్ల నరేష్ యాదవ్, స్థానిక కార్యదర్శి బాలు, కారోబార్ అజ్మత్,మాజీ వార్డ్ నెంబర్ కడారి చిన్న నాగేష్,శతారాశి నరేష్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేవాలయంలో శ్రావణ శుక్రవారం శుభ

భక్తులతో కిటకిరాలైన ఆలయాలులి

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ 15వ వార్షికోత్సవంలి

అక్షర విజేత:రఘునాథపల్లి : శ్రావణ శుక్రవారం వరలక్ష్మి పండుగ సందర్భంగా మండలంలోని వివిధ ఆలయాలలో శ్రావణ శోభ సంతరించుకుంది భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి మండల కేంద్రంలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి 15వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ లాగిశెట్టి బాలమణి బిక్షపతి దంపతులు వరలక్ష్మి దేవి ప్రత్యేక పూజలు, అర్చనలు, హెూమం నిర్వహించారు. మూడు రోజులపాటు ఆలయంలో ప్రత్యేక పూజలు ఏర్పాటు చేయడంతో పాటు భక్తులకు ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని లెగిశెట్టి బిక్షపతి తెలిపారు. నేడు రాఖీ పౌర్ణమి సందర్భంగా సాంప్రదాయ దుస్తులలో ఆలయానికి రావాలని భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహాదేవ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ళ ఉపేందర్ రేణుక దంపతులు, లగిశెట్టి లింగయ్య దంపతులు, గందె వీరయ్య, గందె రవి, పోకల పోషనాథం, మహాదేవ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు పిండిప్రోలు శ్రీనివాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

షీ టీమ్స్, సైబర్ నేరాల పై అవగాహన

ఎస్సై గోపికృష్ణ

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి : ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు పెన్ పహాడ్ ఎస్సై గోపికృష్ణ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో షీ టీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపైన, పోలీసు కళాబృందంతో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినదిలి హెడ్ కానిస్టేబుల్ ఆంగోతి యాదిగిరి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కే నరసింహ ఐపిఎస్ అధ్వర్యంలో షీ టీమ్స్, డ్రగ్స్,సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా ఎటిఎం కార్డ్ వివరాలు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వండి. విద్యార్థినిలు అందరూ క్రమశిక్షణ కలిగి, తల్లిదండ్రులను గురువులను గౌరవించి, ఉన్నత విద్యను అభ్యసించి మీ యొక్క లక్ష్యాలను చేరుకోవాలని తెలిపినారు. ఆకతాయిలు ఎవరైనా అల్లరి పెట్టినట్లయితే వేధించినట్లయితే షీ టీం కి సమాచారం ఇవ్వండి.మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీ లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారుయువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. పుట్టిన అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థినిలకు అవగాహనలి కల్పించారు ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్, కానిస్టేబుల్ వంశీ హెూంగార్డు వెంకటరెడ్డి ,కళాబృందం ఇంచార్జి యల్లయ్య,సభ్యులు గోపయ్య, చారి, గురులింగం, నాగార్జున,కృష్ణ, విద్యార్థినిలు మరియు బోధన సిబ్బంది పాల్గొన్నారు.

“పల్లెబాటుపొలం బాట”

విద్యుత్ శాఖ ముదిగొండ

అక్షర విజేత ముదిగొండ:- ముదిగొండ మండల పరిధిలోని విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చిరుమర్రి, గోకినపల్లి గ్రామాలలో “పల్లెబాట” కార్యక్రమాన్ని మరియు గోకినపల్లి గ్రామంలో వ్యవసాయ రైతులతో “ విద్యుత్ శాఖ పొలంబాట” కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడిఇ బి.రామకృష్ణా రావు ఏఇ ముదిగొండ యం.శ్రీనివాస్ ఏఇ/పమ్మి వి.నారాయణ మరియు స్థానిక విద్యుత్ వినియోదారులు, రైతులు మరియు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు రైతుల తోటి మాట్లాడం జరిగింది. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ పరికరాలతో పనిచేసేటప్పుడు విద్యుత్ లైన్ లోని వస్తువులతో పనిచేసేటప్పుడు ప్రమాదాలు బారిన పడకుండా జాగ్రత్త వహించాలని కోరడం జరిగింది అదేవిధంగా గృహ వినియోగలు తమ యొక్క బట్టలను ఆరవేసేటప్పుడు విద్యుత్తు తీగలను/ ఇనుప తీగలను వాడకూడదని ఇన్సులేటెడ్ వైర్లను గాని నైలాను తాళ్ళను గాని వాడుకొని ప్రమాదంలో పడకుండా కాపాడుకోవాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. గృహ వినియోగదారులకు నైలాన్ వైరులు అందజేసి వాటి ఉపయోగఉపయోగాలను తెలపడం జరిగింది. అదేవిధంగా వ్యవసాయ రైతులు కూడా కెపాసిటీర్లు వాడాలని సొంతంగా ట్రాన్సపారమర్స్ మరమ్మతులు చేయడం కానీ చేయవద్దని కోరారు. ముదిగొండ మండలంలోని వివిధ గ్రామాల్లో ఇండ్ల మీద నుంచి వెళ్లే వైర్లను తీసి పక్కకు వేసే పనులు మరియు గ్రామాల్లో కొత్తగా గృహ వినియోగదారులకు ఎల్టీ ఎక్సటెన్షన్ చేసేటటువంటి పనులు జరుగుతూ ఉన్నాయి అదేవిధంగా స్తంభాల మధ్య దూరం ఎక్కువగా వుండి ప్రమాదకరంగా ఉన్న చోట మిడిల్ పోల్స్ వేయడం మరియు పాడైపోయిన స్తంభాలను మార్చడం వంటి పనులు జరుగుతున్నాయని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

యువత అన్ని రంగాల్లో రాణించాలి

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి : ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత అన్ని రంగాల్లోనూ రాణించాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లు అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రం గండూరి బ్రదర్స్ సమీపంలో సుప్రీమ్ కిడ్స్, మెన్స్ వేర్ బట్టల షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతరం నిరుత్సాహపడకుండా అన్ని రంగాల్లోనూ ప్రగతిని, ప్రతిభను చాటి ముందుకు సాగాలని తెలిపారు. ఓటమికి భయపడి వెనుకడుగు వేయవద్దని ధైర్యంతో మందడుగు వేయాలన్నారు. తమ ప్రతి అడుగు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. అనంతరం షాపు నిర్వాహకులు అతిధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కెమికల్ దొడ్డు మైసమ్మ తల్లి దేవాలయ కమిటీ చైర్మన్ తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, నాగుల వాసు, జావిద్ బెగ్, పందిరి మల్లేష్, బొజ్జ సంజయ్, నిర్వాహకులు మురుగన్ నంద రమ్య, మణికంఠ, సెల్వి, కృష్ణ, రాంబాబు, భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న

ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పులవేణారెడ్డి

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి : అన్ని దానాల కన్నా అన్నదానం చేయడం ఎంతో ఉత్తమమైనదని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లు అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రం వ్యవసాయ మార్కెట్ శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయంలో శుక్రవారం 14వ వార్షికోత్సవం, వరలక్ష్మి వ్రతం సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వరలక్ష్మి వ్రతాన్ని పురష్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది అని, అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు.ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయ కమిటీ అధ్యక్షులు ఉప్పుల సత్యనారాయణ, కార్యదర్శి మిర్యాల కొండలరావు, కోశాధికారి బాబురావు, వైస్ ప్రెసిడెంట్ టీవీ సాగర్, చల్ల సత్యనారాయణ, కందిమల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఐరీష్ స్కూల్ లో ఘనంగా బోనాల వేడుకలు

కరస్పాండెంట్ మన్నె మురళీధర్‌జి

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి : జిల్లా కేంద్రంలోని విద్యానగర్ గల ఐరీష్ ఒలంపియాడ్ స్కూల్లో శుక్రవారం బోనాల పండుగ సంబరాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలు ప్రతిబింబించే విధంగా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బాలురు పోతురాజుల వేషాలతో సందడి చేయగా, బాలికలు బోనాలు ఎత్తుకుని ఊరేగించారు. శ్రావణ మాసంలో జరుపుకునే ముఖ్యమైన పండుగ బోనాల పండుగ అని అన్నారు. విద్యార్థులకు అనాదిగా వస్తున్న మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు ఇళ్లలో తయారు చేసిన నైవేద్యాన్ని తలపై పెట్టుకుని ఊరేగింపు నిర్వహించారు.విద్యార్థుల సంప్రదాయ వస్త్రధారణ,డప్పు చప్పుళ్లు, పోతరాజు వేషధారణ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఐరీష్ ఒలంపియాడ్ స్కూల్ కరస్పాండెంట్ మన్నె మురళీధర్, ప్రిన్సిపాల్ నంద్యాల సృజనా రెడ్డి, జి, భవానీ, పలుసు జ్యోతి, జె, రాధిక, ఎండీ అస్మా, మౌనిక, ఉదయశ్రీ, వర్షిని, అటెండర్ సట్టు శ్రీను,విద్యార్థులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

కడియం కృషితో నిండిన చెరువులు

గోదావరి నీటికి పూజలు నిర్వహించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు

అక్షర విజేత:రఘునాధపల్లి : మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్గన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక చురువతో నియోజకవర్గంలోని అన్ని చెరువులకు మీరు అందించేందుకు కృషి చేస్తున్నారని అలాగే రఘునాధపల్లి మండలంలోని అన్ని చెరువులను జరిగిందని జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం మండలంలోని మండల గూడెం గ్రామంలో గల మల్లిక చెరువు మత్తడి పోస్తుండడంతో గోదావరి నీళ్లకు మేరుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పదంలో నడుస్తుందని స్టేషన్గన్పూర్ నియోజకవర్గం అభివృద్ధిలో ముందంజలో ఉందని. కడియం చొరవతో 800 కోట్ల తో నియోజకవర్గ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు నామాల బుచ్చయ్య, తోటకూరి రమేష్, దేగల రాజశేఖర్,ఉతేపు సత్యనారాయణ, కుమార్ రఘుపతి, చెంద్రయ్య, ముప్పిడి లక్ష్మణ్, శంకరి రాజు, పిట్టల వెంకటేష్, ఎండి మస్తాన్, ప్రశాంత్,గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో : కంటోన్మెంట్ నియోజకవర్గంలో 62 మంది లబ్ధిదారులకు మంజూరు అయిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే శ్రీగణేష్ శుక్రవారం పికెట్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో అధికారులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, పేద కుటుంబాలు ఆడపిల్లల పెళ్లిళ్లు చేసి అప్పుల పాలు కావద్దు అనే ఉద్దేశంతో ప్రభుత్వం కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకం ద్వారా 1,16,000 /- రూపాయలను అందిస్తుందని, 62 కుటుంబాలకు చెక్కుల పంపిణీ చేయడం ఆనందంగా ఉందని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని అధికారులతో నిరంతరం పర్యవేక్షించి చెక్కుల పంపిణీ ఆలస్యం కాకుండా చూస్తున్నారని, అధికారులు కూడా నిబద్ధతతో పనిచేస్తున్నారని తెలిపారు.

అక్క కోసం 10అడుగుల రాఖీ చిత్రించి అంకితం

ఇచ్చిన తమ్ముడు రామకోటి రామరాజు

రాఖీ కట్టిన చేతితోనే ఎన్నో అద్భుతాలు సృష్టించానన్నారు

అక్షర విజేత గజ్వేల్ : అన్న చెల్లెలు అక్క తమ్ముడు జరుపుకునే మహోత్తరమైన పండుగ రాఖీ పండుగ. తొడబుట్టిన తోడు ఎన్ని ఆమెడలు పోయినా దొరకదు. అలాంటి రాఖీ పౌర్ణమి సందర్భంగా తన అక్క జ్ఞాపకాలతో రాఖీ కట్టిన తన అక్కకోసం భారీ రాఖీ చిత్రాన్ని అవాలను ఉపయోగించి 2రోజులు శ్రమించి 10 అడుగుల భారీ అద్భుత రాఖీ చిత్రాన్ని చిత్రించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి తన అక్క సంధ్యరానికి అంకితం ఇచ్చారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మా అక్క జ్ఞాపకాలు నాలో పదిలంగా దాచుకొని నాలో ఉన్న కళకు పదును పెట్టి మా అక్క రాఖీ కట్టిన చేతితో ఈ అద్భుత రాఖీ చిత్రాన్ని రూపొందించి మా అక్కకు అంకితం ఇచ్చానని తెలిపారు. తను లేకపోనా తన జ్ఞాపకాలు మనసులో పదిలంగా దాచుకున్నన్నారు. రాఖీ కట్టిన చేతితోనే ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో అద్భుతాలు సృష్టించనన్నారు. కళా రంగంలోను ఆధ్యాత్మిక రంగంలోను సామాజిక రంగంలో రానించనన్నారు. అమ్మ తర్వాత మరో అమ్మ అక్క ప్రతి రూపమే. గత సారీ 15 వేల నానాలతో ఒకసారి కుందేన్స్ తో ఒకసారి చిన్న పది పైసలతో ఒకసారి చిత్రించానన్నారు.

కంటోన్మెంట్ బోర్డు సిఈఓతో ఎమ్మెల్యే భేటీ

అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో : కంటోన్మెంట్ నియోజకవర్గంలో పేద ప్రజల వైద్య అవసరాలను తీర్చేందుకు మంజూరు చేసిన 4 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాల ఎంపిక, కొత్తగా అంగన్వాడీ సెంటర్స్ స్థాపన మరియు నియోజకవర్గంలోని పలు సమస్యలపై శుక్రవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కంటోన్మెంట్ బోర్డు సిఈఓతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్, ప్రజల ఆరోగ్య సౌకర్యాలను మరింత బలోపేతం చేయడానికి యు పి హెచ్ సిలు త్వరితగతిన ప్రారంభం కావాలని, అలాగే అంగన్వాడీ సెంటర్స్ ఏర్పాటుతో బాలల పోషకాహారం మరియు ప్రాథమిక విద్యా సదుపాయాలు మెరుగుపడతాయని తెలిపారు. అలాగే, ప్రాంతీయ మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుధ్య సమస్యల పరిష్కారం, రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతంపై కూడా సిఈఓతో చర్చించారు.

న్యూ జనరేషన్ స్కూల్‌లో రాఖీ పండుగ వేడుకలు

ప్రిన్సిపల్ సీతారామ చారి

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి : జిల్లా కేంద్రంలోని న్యూ జనరేషన్ స్కూల్‌లో రాఖీ పండుగను ఉత్సాహంగా, ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్న - చెల్లి మధ్య ప్రేమ, గౌరవం, పరిరక్షణ వంటి విలువలను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు తమ సహ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులకు రాఖీలు కట్టి, ఐక్యత, అనుబంధాన్ని పెంపొందించారు. రాఖీ తయారీ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, రాఖీ పండుగ ప్రాముఖ్యతపై కథ చెప్పే కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూ జనరేషన్ స్కూల్ ప్రిన్సిపల్ సీతారామ చారి మాట్లాడుతూ, “రాఖీ పండుగ విశిష్టతను తెలియజేస్తూ, ఇలాంటి వేడుకలు విద్యార్థులకు మన సంప్రదాయాలను అర్థం చేసుకోవటంతో పాటు పరస్పర గౌరవం, అనురాగాన్ని పెంపొందిస్తాయి” అన్నారు. మిఠాయిలు పంచుకోవడం, శుభాకాంక్షలు చెప్పుకోవడంతో కార్యక్రమం ముగిసింది. పాఠశాల ఆవరణ అంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది పాల్గొన్నారు

బీహార్ లో ఓట్ల తొలగింపు ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ సీపీఎం పార్టీ నిరసన

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :- బీహార్ లో ఓట్ల తొలగింపు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తూ సీపీఎం పార్టీ ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో బస్ స్టాండ్ ముందు సాగర్ హైవేలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.సామెల్ మాట్లాడుతూ బీహార్ లో ఓట్ల తొలగింపు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తున్నాము. బీహార్ ఓడిపోతామనే భయంతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ముస్లిం, క్రిస్టియన్లను పాక్, బంగ్లాదేశీయులుగా పేర్కొంటూ ఓట్లను తొలగించిందని విమర్శించారు. 60 లక్షల ఓట్లు తొలగిస్తే తాము పోటీ చేసి ఏం లాభమని, పోటీ చేయడం లేదని, ఎలక్షన్లను బైకాట్ చేస్తున్నట్టు తేజస్వి యాదవ్ ప్రకటించారని తెలిపారు. అన్ని రాష్ట్రాల్లో ఓటర్ల ప్రక్షాళన కార్యక్రమం చేపట్టారని, దీన్ని సీపీఐ (ఎం) పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. ఇండియా, బ్రిటిష్ వ్యాపార ఒప్పందం, జీరో టారిఫ్ మన దేశ ఉత్పత్తిదారులను తీవ్రంగా నష్టపరుస్తుందని అన్నారు. అక్కడ సబ్సిడీపై వస్తువులను తయారు చేసి తక్కువ ధరకు భారత్లో “విక్రయిస్తారని, స్థానికంగా తయారు చేసిన వస్తువులకు గిట్టుబాటు ధర లభించదని, ఉత్పత్తిదారులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అణిచివేత ధోరణిని అవలంబిస్తుందన్నారు. బీజేపీ ప్రభుత్వ విధానాలను ఇప్పుడిప్పుడే ప్రజలు అర్థం చేసుకుంటున్నారని, దానికి వ్యతిరేకంగా పోరాడేందుకు సిద్ధం అవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యదర్శి చింత పట్ల ఎల్లేశ, మున్సిపల్ కమిటీ సభ్యులు నూతన గంటి పురుషోత్తం, సిపిఎం నాయకులు పి.ఎన్.ఎం జిల్లా కార్యదర్శి గణేశ, వాగ్గేయ కారుడు బండి సత్తన్న, జానీ ఎస్.ఎఫ్.ఐ నాయకులు ఎం.శ్రీకాంత్, సిపిఎం నాయకులు, నర్సింహా, దుర్గయ్య, ముగ్గ రాములు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి పంచామృత అభిషేకం

ప్రత్యేక అలంకరణలో అమ్మవారి దర్శనం

భక్తులకు అన్నప్రసాద వితరణ

అక్షర విజేత గజ్వేల్ : సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి శుక్రవారం రోజు ఆలయ కమిటీ సభ్యులు పంచామృత అభిషేకం నిర్వహించారు.అనంతరం శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదం,అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.శుక్రవారం విశేషమైన రోజు వరలక్ష్మీ వ్రతం కావడంతో అధిక సంఖ్యలో మహిళలు అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ పాములపర్తి గ్రామంలోని మహిమగల శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ప్రాంగణంలో ప్రతి పౌర్ణమి రోజు అమ్మవారికి అభిషేకం నిర్వహించి,అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,అన్నప్రసాదానికి దాతలు ఎవరైనా ఉంటే ఆలయ కమిటీని సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మ్యాకల కనకయ్య ముదిరాజ్,పిట్ల మహేష్,చెక్కల మల్లేశం,పెద్ద బోయిని కనకయ్య,జుట్టు సుధాకర్,మ్యాకల శ్రీనివాస్,చెక్కల నర్సింలు,చెక్కల చంద్రం,సాయిలు,చిన్నబోయిని లక్ష్మణ్,చిన్నబోయిని రాజు,దుర్గేష్,స్వామి,దుర్గాప్రసాద్ గౌడ్ ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరిక

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:- కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ బృందం చట్టవిరుద్ధ గేమింగ్ కార్యకలాపాలపై దృష్టి సారించింది ఈ నేపథ్యంలో టాస్క్ ఫోర్స్ పోలిసులు ఆసిఫాబాద్ మండలం సాలేగూడ గ్రామంలో తనిఖీలు నిర్వహించి పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకున్నారు వారు

1. వసక పాండురంగ్ తండ్రి సంబయ్య
2. కావుడే తిరుపతి తండ్రి రమేష్
3. గుర్నూలే పుంజి తండ్రి చంద్రు

వారి నుండి రూ.800 నగదు మరియు 52 పేకాట కార్డులను స్వాధీనం చేసుకున్నారు పట్టుబడిన వ్యక్తులు మరియు స్వాధీనం చేసుకున్న వస్తువులను ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ లో అప్పగించారు పోలీస్ స్టేషన్లో వీరిపై కేసు నమోదు చేయడం జరిగింది ఈ టాస్క్ లో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ ఎస్ఐ రాజు టాస్క్ ఫోర్స్ సిబ్బంది సంజీవ్ దేవేందర్ మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు పేకాట ఆడడం లేదా ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ హెచ్చరించారు

అష్టలక్ష్మి దేవాలయంలో శ్రావణమాస వేడుకలు...

శ్రావణమాస వేడుకల్లో భాగంగా వరలక్ష్మీ వ్రతాలు..

అక్షరవిజేత, కోరుట్ల ప్రతినిధి: కోరుట్ల పట్టణ ఆదర్శ్ నగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రావణమాస వేడుకల్లో భాగంగా అమ్మవారికి వరలక్ష్మి వ్రతాలు ప్రత్యేక కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి శ్రీ పెరుంబుదూరి శ్రీనివాసా చార్య లు మాట్లాడుతూ శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రతంగా జరుపుకోవడం ఒక హిందూ ఆచారం వరలక్ష్మీ దేవత విష్ణు మూర్తి భార్య హిందూ మతం ప్రకారం ఈ పండగ విశిష్టమైనది వరాలు యిచ్చే దేవతగా వరలక్ష్మీ దేవిని కొలుస్తారు ఈ పూజలు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల్లో అధికంగా స్త్రీలు కొలుస్తారు ఈ పండగను ముఖ్యంగా వివాహమైన మహిళలు నిర్వహిస్తారు ఈ రోజున దేవతను పూజిస్తే అష్టలక్ష్మీ పూజలకు సమానం అనే నమ్మకంతో కుటుంబ సభ్యులు కూడా పాలుపంచుకుంటారు ముఖ్యంగా మంచి భర్త కుమారులు కలగాలని కూడా అమ్మాయిలు పూజిస్తారు ఈ దేవతను పూజిస్తే అష్టైశ్వర్యాలు అయిన సంపద భూమి శిక్షణ ప్రేమ కీర్తి శాంతి సంతోషం శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం మిగిలిన లక్ష్మీ పూజల కంటే వరలక్ష్మీ పూజ శ్రేష్టమని శాస్త్ర వచనం శ్రీహరికి ఇష్టమైన పైగా విష్ణువు జన్మ నక్షత్రమైన శ్రవణం పేరిట వచ్చే శ్రావణమాసంలో ఈ వ్రతం చేస్తే విశేష ఫలితాలు లభిస్తాయంటారు సర్వ మంగళ సంప్రాప్తి కోసం సకలాభీష్టాల కోసం నిత్య సుమంగళిగా తాము వర్థిల్లాలని పుణ్యస్త్రీలు ఈ వ్రతం చేస్తారు అనంతరం ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్, మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రావణ మాస వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్ సుభద్ర దంపతుల తో పాటు ఎలిశెట్టి భూమారెడ్డి ముత్యాల గంగాధర్ చౌటుకురి అంజయ్య పురుషోత్తం కోటగిరి మహేష్ ఇల్లెందుల వెంకట్రాములు వెంకటేశ్వరరావు చిలుక గంగాధర్ భూమయ్య చందు శ్రీనివాస్ శేఖర్ మనోహర్ సతీష్ అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి శ్రీ పెరుంబుదూరి శ్రీనివాసా చార్య భక్తులు మహిళలు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

నూతన నేతలతో కురుమ సంఘం శక్తివంతం

నారాయణఖేడ్ కురుమ సంఘం అధ్యక్షులుగా నర్సింలు కురుమ, యువజన అధ్యక్షుడిగా వెంకట్ కురుమ ఏకగ్రీవం

అక్షర విజేత, కంగ్టి : ఉమ్మడి మెదక్ జిల్లా కురుమ సంఘం ఆధ్వర్యంలో, నేడు నారాయణఖేడ్‌లో అంగరంగ వైభవంగా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు పుష్ప నగేష్ కురుమ గారి సమక్షంలో, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేటర్ శ్రీమతి పుష్పక్క కురుమ గారు, జిల్లా కార్యనిర్వాహకుడు మల్లయ్య గారు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. సమావేశంలో నారాయణఖేడ్ తాలూకా అంతటా ఉన్న అన్నీ మండలాల అధ్యక్షులతో సంప్రదింపులు జరిపి, ఏకగ్రీవంగా లొండే నర్సింలు కురుమ గారిని నారాయణఖేడ్ కురుమ సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అదే విధంగా, యువతను మరింత చైతన్యపరచడమే లక్ష్యంగా వెంకట్ కురుమ గారిని నారాయణఖేడ్ కురుమ యువజన సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుష్ప నగేష్ కురుమ గారు, "కురుమ సమాజం విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో మరింత ముందుకెళ్లాలి. కురుమలను జనాభా నిష్పత్తికి అనుగుణంగా అన్ని రంగాలలో ప్రాతినిధ్యం కల్పించడమే లక్ష్యంగా మనం పనిచేయాలి. కొత్త నాయకత్వం ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు అహర్నిశలు కృషి చేయాలి" అన్నారు. పుష్పక్క కురుమ గారు మాట్లాడుతూ, "కురుమ సంఘం క్రమశిక్షణతో ముందుకెళ్లే సామర్థ్యం కలిగిన సమాజం. యువతను దిశానిర్దేశం చేయాలంటే సమన్వయం అవసరం. అందుకు యువజన సంఘం కీలకం. వెంకట్ నాయకత్వంలో యువత ఉత్తమ మార్గంలో నడవాలి" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మజీ తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ కురుమ, నారాయణఖేడ్ మండల అధ్యక్షులు నవనాథ్ కురుమ, యువత మండల అధ్యక్షులు జైపాల్ కురుమ, మనూర్ మండల అధ్యక్షులు మల్లేష్ కురుమ, నారాయణఖేడ్ మున్సిపల్ అధ్యక్షులు కాశి కురుమ తదితరలు పాల్గొన్నారు.కురుమ సంఘం యొక్క సమష్టి అభివృద్ధికి, సమాజ బలోపేతానికి, యువత శక్తి సద్వినియోగానికి ఈ నాయకత్వం తోడ్పడుతుందని కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. కొత్త నాయకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, సంఘంలో ఒక నూతన శక్తిని నూరిపోసిన సంఘటనగా భావిస్తున్నారు.

ఎల్1 లో ఉండాల్సిన ఇల్లు 3 కి పోవడం అధికారుల నిర్లక్ష్యం

రాపోలు నవీన్ కుమార్

అర్హులైన వికలాంగులకు గృహ జ్యోతి అందేలా చూడాలి

ఎల్1 లో ఉండాల్సిన ఇల్లు ఎల్ 3 కి పోవడం అధికారుల నిర్లక్ష్యం

అద్దె ఇంట్లో ఉంటున్న వికలాంగునికి గృహజ్యోతి పథకం వర్తించాలి

అక్షర విజేత గరిడేపల్లి : గరిడేపల్లి మండలం కేంద్రం నందు గుండాల మిట్ట వికలాంగుడైన నరసింహ రావు కి ఇందిరమ్మ గృహ జ్యోతి పథకం లో ఇల్లు రాకపోవడం పై హుజుర్నగర్ నియోజకవర్గ బిఆర్ యస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ నరసింహ రావు కలిసి మాట్లాడుతూ ఎల్ 1 లో ఉండాలిసిన వ్యక్తి నీ ఎల్ 3 లో నమోదు చేసి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయకపోవడం చాలా బాధాకరం అని కేవలం అధికారుల నిర్లక్ష్యం వల్లనే 100% తనకు ఇలా జరిగింది అని 100% వికలాంగుడైన ఇతనికి ఇల్లు రాకపోవడం అనేది చాలా అదేవిధంగా గరిడేపల్లి లోని ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు జరుగుతున్నా అని దీని మీద జిల్లా కలెక్టర్ సమీక్ష చేసి ఇల్లు మంజూరు చెయ్యాలి అని ఆరు గ్యారెంటీలు అని మాయమాటలు చెప్పి గద్దెని ఎక్కిన రేవంత్ రెడ్డి వికలాంగులకు ఆరు వేల రూపాయలు ఇస్తాను అని మోసం చేసి ఇప్పుడు ఇల్లులో కూడా మోసం చేయడం ఎంత వరకు సమంజసం అని వెనువెంటనే అతనికి ఇల్లు మంజూరు చేయాలి లేకపోతే వికలాంగుల పక్షాన బిఆర్ యస్ పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తుంది అని మాట్లాడారు ఈ కార్యక్రమం లో నియోజకవర్గ యువజన విభాగం నాయకులు పెరుమాళ్ళ సతీష్ కుమార్ మండల బిఆర్ యస్ అధికార ప్రతినిధి రాం సైదులు, షేక్ ఇంతియాజ్ పిట్టా నర్సయ్య సారెడ్డి సుబ్బారెడ్డి, షేక్ నాగుల్ మీరా పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అధికారికి ఆర్థిక సాయం

80 వేల రూపాయల నగదు అందజేసిన టీఎన్జీవోస్ నాయకులు.

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న వసతి గృహ అధికారికి టీఎన్జీవోస్ ఆర్థిక సహాయం అందజేశారు. కామారెడ్డి జిల్లా జుక్కల్ ఎస్సీ వసతిగృహ అధికారిగా విధులు నిర్వహిస్తున్న. రాజేందర్ ఈ నెల 6 తేదీన జరిగిన ప్రమాదంలో, తలకు బలమైన గాయాలు తగిలాయి. దీంతో అతనిని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాజేందర్ ను ఉమ్మడి జిల్లాల వసతి గృహ అధికారులతో కలిసి ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ శుక్రవారం పరామర్శించారు. టీఎన్జీవోస్ అధ్యక్షులు సుమన్ తో పాటు టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ చికిత్స పొందుతున్న రాజేందర్ అనే ఉద్యోగిని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు 80,వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. రాజేందర్ త్వరగా కోలుకోవాలని టీఎన్జీవోస్ నాయకులు ఆకాంక్షించారు. ఆసుపత్రిలో రాజేందర్ ను పరామర్శించిన వారిలో వసతి గృహ అధికారుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మచందర్, టీఎన్జీవో జిల్లా జాయింట్ సెక్రెటరీ జాఫర్ హుస్సేన్, టీఎన్జీవో సిటీ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, టీఎన్జీవో ముఖ్య సలహాదారులు వనమాల సుధాకర్, వసతి గృహ అధికారుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు సురేష్, కార్యవర్గ సభ్యులు నవీన్ తదితరులు ఉన్నారు.

ముదిగొండ ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నికు

అధ్యక్ష,కార్యదర్శులుగా సామల కోటేశ్వరరావు,పట్ల అశోక్

అక్షర విజేత ముదిగొండ:- మండల కేంద్రంలోని శుక్రవారం మచ్చా వీరయ్య భవనంలో జిల్లా కార్యవర్గ ఆధ్వర్యంలో ఫోటో%ట%వీడియో మండల అ సో సి యే ం ష న్ ఎ న్ని క లం నిర్వహించడం జరిగింది.ఎన్నికల ప్రక్రియలు రెండు ప్యానల్ లో భాగంగా పోటీలో,1.ఒక ప్యానల్ నుంచి బొడ్డు వీరబాబు(ఆటో గుర్తు)2.రెండో ప్యానల్ నుంచి సామల కోటేశ్వరరావు ప్యానల్(బ్యాట్ గుర్తు) పోటీపడటం జరిగింది.40 ఓట్లు పోలవ్వగా బ్యాట్ గుర్తు అభ్యర్థకి 26 ఓట్లు,ఆటో గుర్తు అభ్యర్థికి.14ఓట్లు రావడం జరిగింది.12 ఓట్ల మెజారిటీతో సామల కోటేశ్వరరావు ప్యానల్(బ్యాట్ గుర్తు) విజయం సాధించారు. అధ్యక్షులు సామల కోటేశ్వరరావు మాట్లాడుతూ దీనికి సహకరించిన ముదిగొండ మండల ఫోటోగ్రాఫర్ సభ్యులందరికీ, ఫోటోగ్రాఫర్ మిత్రులందరికీ ధన్యవాదాలు,అసోసియేషన్ అభివృద్ధి పట్లా, ఫోటో %ట%వీడియో గ్రాఫర్ల సమస్యలపై బాధ్యతతో దృష్టి సారిస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మారగాని వెంకట్,జిల్లా కోశాధికారి తిరుపతి రావు,ఖమ్మం టౌన్ అధ్యక్షులు రఘు,జిల్లా ఉపాధ్యక్షులు రాంబాబు,దామోదర్ పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి తాను నాటిన మొక్కను సంరక్షించాలి

ఆదిత్య హైస్కూల్లో నిర్వహించిన 'వన మహోత్సవంలో పాల్గొన్న రాజేంద్రనగర్ స్థానిక శాసన సభ్యుడు ప్రకాష్ గౌడ్

అక్షర విజేత రాజేంద్రనగర్ : ప్రతి విద్యార్థి తాను నాటిన మొక్కకు ప్రతి రోజు క్రమ పద్దతిలో నీరు పోసి పెంచాలని రాజేంద్రనగర్ స్థానిక శాసన సభ్యుడు ప్రకాష్ గౌడ్ కోరారు. నేడు మీరు నాటే చిన్న మొక్కనే రేపటికి మహా వృక్షమై సమాజానికి ఫలాలను,ప్రాణ వాయువును అందిస్తుందన్న సత్యాన్ని విద్యార్థులంతా గ్రహించాలని అన్నారు. శుక్రవారం కాటేదాన్ వెంకటేశ్వర కాలనీలో గల ఆదిత్య హైస్కూల్లో నిర్వహించిన 'వన మహోత్సవం'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వాతావరణ సమతుల్యతను కాపాడేది పచ్చదనమే అన్నారు.అడవులు వృద్ధి చెందింతే ప్రకృతి రమణీయత ఉట్టిపడుతుందని, బస్తీలు,కాలనీలో చెట్లు పెరిగితే వాయు కాలుష్యాల భారీ నుంచి మనిషిని రక్షింస్తుందన్నారు. విద్యార్థులు ప్రతిరోజు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రికి బోజనం ఏలా చేస్తారో నాటిన మొక్కకు కూడా రెండు పూటల నీటి అందించాలని అన్నారు. మీరు నీళ్లు సేవిస్తారు కాదా..? మరి మొక్కకు మీ వంతుగా ప్రతి రోజు నీళ్లు పోస్తారా..? అని ఆయన విద్యార్థులను అడిగారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాఠశాల చైర్మన్ ఉస్కెమూరి నిరంజన్, కరస్పాండెంట్ సంకూరి జయప్రకాష్, డైరెక్టర్లు అనితా రామకృష్ణ,వి.శిరీష, ప్రిన్సిపల్ ఎనగాండ్ల కృష్ణారెడ్డి తదితరులతో కలసి స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాంతాల పెద్దలు ఎద్దుల మాదవరెడ్డి, సుధాకర్ గౌడ్,కళ్లెం అంజయ్య,ఎస్. స్వామి గౌడ్, అంజనీగౌడ్, మైలార్దేవ్పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్.ధనంజయ్, బిఆర్ఎస్ నాయకుడు కొంపల్లి జగదీష్, స్థానికులు గోపాల్,రాము,గోపి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటుకు కృషి

ఇందూర్ ఫుట్ బాల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : జిల్లా కేంద్రంలో క్రీడాకారుల కోసం మినీ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానని అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. ఇందూర్ ఫుట్ బాల్ అకాడమీ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ గ్రౌండ్ లో నిర్వహించిన ఫుట్ బాల్ టోర్నమెంట్ ను అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ గుప్త శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఇందూర్ జిల్లా జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులకు పేరుగాంచిందన్నారు. క్రీడలను ప్రోత్సాహించడం వల్ల విద్యార్థులు మానసికంగా, శారీరకంగా దృడంగా ఉంటారన్నారు. జిల్లా కేంద్రంలో క్రీడాకారులకు సరైన సౌకర్యాలతో కూడిన మినీ స్టేడియం కావాలని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు.త్వరలో స్టేడియం నిర్మాణం జరిగేలా కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల పట్ల ప్రత్యేక దృష్టి సారించి క్రీడాకారులకు మౌలిక సౌకర్యాలతో పాటు కోచ్ లను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇందూర్ బిడ్డలు జాతీయ, అంతర్జాతీయ, ఓలంపిక్స్ స్థాయిలో రాణించి ఇందూర్ జిల్లాకు మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అందుకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 35 వ డివిజన్ కార్పొరేటర్ ఎర్రం సుదీర్,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మినారాయణ, బీజేపీ నాయకులు, మరవర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెద్ద శంకరంపేట్ శిశు మందిర్ లో వైభవంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు

అక్షర విజేత, పెద్ద శంకరంపేట్ : పెద్ద శంకరంపేట శ్రావణమాసం వరలక్ష్మి వ్రతం పురస్కరించుకొని పెద్ద శంకరం పేట లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో శుక్రవారం మహిళలు అధిక సంఖ్యలో సామూహిక వరలక్ష్మి వ్రతాలను వైభవంగా నిర్వహించారు.. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో అమ్మవారికి సామూహికంగా మహిళలు వరలక్ష్మీ వ్రతాలు చేశారు. పూజారి కృష్ణ శర్మ పంతులు వరలక్ష్మి వ్రతం యొక్క విశిష్టతను వివరించడంతోపాటు .. మహిళలతో సామూహికంగా వరలక్ష్మి వ్రతాల పూజలను చేయించారు. శిశు మందిర్ పాఠశాలకు కంప్యూటర్ అందజేత .. పెద్ద శంకరంపేటలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలకు పాఠశాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దాదిగారి గంగాధర్ క్రాంతి లాల్ లు 25 వేల రూపాయలు విలువచేసే కంప్యూటర్ ను అందజేశారు.. ఈ కార్యక్రమంలో శిశు మందిర్ పాఠశాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దాదిగారి గంగాధర్. క్రాంతి లాల్. ప్రబంధ కార్మిక సభ్యులు పూర్వ విద్యార్థులు బోట్ల ప్రకాశం. శ్రావణ్ కుమార్. గాండ్ల సంగమేశ్వర్.. రవి వర్మ శైలేష్. సీతారామారావు.. సతీష్ గౌడ్ సర్వేశ్వర్.. కృష్ణమూర్తి. ప్రధాన ఆచార్యులు వీరప్ప.. ఆచార్య బృందం లక్ష్మీనారాయణ జైహింద్ రెడ్డి శ్రీనివాస్ మాతాజీలు అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు..

సాయి విద్యాలయం హైస్కూల్లో రాఖీ పండుగ సంబరాలు

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:- కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం కేంద్రంలో గల సాయి విద్యాలయం హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం లో విద్యార్థులతో ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు రాఖీ పౌర్ణమి పండుగను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థులు విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని స్నేహభావాన్ని అక్క చెల్లెలు అనుబంధాన్ని పండుగ విశిష్టత వ్యక్తపరచుకున్నారు అనంతరం రక్షాబంధన్ పండుగ గురించి పాఠశాల ఉపాధ్యాయుడు గణపతి రాజేష్ విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించాడు రాఖీ పండుగ ఎందుకు జరుపుకుంటారు అని వివరంగా చెప్పారు అనంతరం పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దీకొండ విజయకుమారీ ప్రధానోపాధ్యాయులు సంజీవ్ కుమార్ ఉపాధ్యాయులు మౌనిక రాజేశం మంజు నవ్య లిల్లి పుట్టి లతోపాటు విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు

రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

అక్షర విజేత ఖమ్మం:- రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు రాష్ట్రంలోని ప్రతి ఒక్క అక్కా, చెల్లెలికి హృదయపూర్వక రాఖీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ రాఖీ పండుగ అనేది అన్నా-చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అని, కుటుంబ విలువలను గుర్తుచేసే పండుగ అని పేర్కొన్నారు. ఇవాళ ఉన్న సామాజిక పరిస్థితుల్లో పురుషులంతా మహిళల పట్ల మరింత గౌరవ భావనతో మెలగాలని సూచించారు. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, వారికి సమాన అవకాశాలు కల్పించాలన్నారు. మహిళలకు రాజకీయ, వ్యాపార వాణిజ్య అవకాశాల్లో స్థానం కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు (కేసీఆర్) తన పరిపాలనలో మహిళలకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి రాష్ట్ర స్థాయిలో మహిళల సంక్షేమం కోసం అనేక విప్లవాత్మక కార్యక్రమాలను ప్రారంభించారన్నారు. మహిళల ఆరోగ్య, ఆర్థిక, సామాజిక భద్రత కోసం అనేక పథకాలను అమలు చేశారని, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ వంటి పథకాలతో పేద కుటుంబాల యువతుల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం అందించారన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించి మహిళల కష్టాన్ని తగ్గించారని, అమ్మఒడి, కేసిఆర్ కిట్, ఆరోగ్యలక్ష్మి వంటి పథకాలతో గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని కాపాడారన్నారు. బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహించి మహిళల సాంస్కృతిక విలువలను ప్రోత్సహించటంతో పాటు, మహిళల రక్షణకు షీ టీమ్స్, మహిళా భద్రత విభాగాలను ఏర్పాటు చేశారన్నారు. ఇదే సమయంలో, ఆసరా పెన్షన్ పథకం ద్వారా వితంతువులు, వృద్ధులు, దివ్యాంగులు, బీడి కార్మికులుగా పని చేసే మహిళలకు నెల నెలా పెన్షన్లు అందించారని పేర్కొన్నారు. ఇలా కేసీఆర్ నేతృత్వంలో నాడు అమలైన ఈ కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయిని ఈ సందర్భంగా గుర్తు చేసారు.రిల

శివార్ వెంకటాపూర్ అంగన్వాడి కేంద్రంలో రక్షాబంధన్ వేడుకలు

అక్షర విజేత గజ్వేల్: సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం శివార్ వెంకటాపూర్ అంగన్వాడి కేంద్రంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.రక్షాబంధన్ వేడుకల్లో మండల ఎంపీ ఓ సత్యనారాయణ గ్రామ పంచాయతీ కార్యదర్శి నవ్య పాల్గొన్నారు.గ్రామ అంగన్వాడీ టీచర్ రాసాల లక్ష్మి రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ ఫ్రెండ్లీ రాఖీ నే వాడుదాం అని పర్యావరణాన్ని రక్షించుద్దాం అని గర్భిణీ స్త్రీలకు తల్లులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ నవనీత,పారిశుద్ధ కార్మికులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ అబార్షన్ కేసులో ఆర్.ఎం.పి నిందితుడు అరెస్టు

డీస్పీ ప్రసన్న కుమార్

ఇన్స్పెక్టర్ ఏ. వెంకటయ్య

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి : అల్ట్రా సౌండ్ స్కానింగ్, మరియు ఒక సెల్ ఫోన్ సీజ్. జిల్లా డీస్పీ కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలు వెల్లడించిన సూర్యపేట డీస్పీ ప్రసన్న కుమార్, పట్టణ ఇన్స్పెక్టర్ ఏ. వెంకటయ్య మోతే మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన బయ్య అనూష అనే మహిళకు సక్టికల్ లోని ఆర్.ఎం.పి బాత్క యాదగిరి తన దగ్గర ఉన్న అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషిన్ ద్వారా స్కానింగ్ చేసి, ఆమె గర్భంలో ఉన్నది ఆడపిల్ల అని చెప్పడంతో, ఆ మహిళా భర్త నగేష్ ఆర్.ఎం.పి జానయ్య మరియు వారి భందువు సందీప్ కలిసి ఆమెను సూర్యపేట లో ని ఒమేగా హాస్పిటల్ కు తీసుకెళ్లగ అక్కడ ఆమెకు అర్హత లేని వ్యక్తులతో అబార్షన్ చేయించగా, ఆ మహిలకు అధిక రక్తస్రావం కావడంతో ఆమెను, ఖమ్మం లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ కు తరలిస్తుండగా మృతి చెందిన విషయం పై డి ఎం హెచ్ ఓ ఫిర్యాదు మేరకు సూర్యాపేట టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది ఈ కేసులో మరి కొందమంది నేరస్తులు పరారీలో ఉన్నట్లు తెలిపారు ఎవరైనా ఇలాంటి సంఘటనలకు పాల్పడినచో వారిపై చట్టరీత్య కఠిన చర్యలు . తీసుకోబడతాయన్నారుజి

శ్రీ సాయి మేధలో రాఖీ పండగ వేడుకలు..!

కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి

అక్షర విజేత, తాండూరు : తాండూరు పట్టణంలోని శివాజీచౌక్ శ్రీ సాయి మేధ విద్యాలయంలో రాఖి పండగా ను ఆనందంగా ఉత్సాహంగా, జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో అన్నా - చెల్లి ప్రేమ మధ్య గౌరవం పరిరక్షణ వంటి విలువలను విద్యార్థులు తెలియజేశారు.విద్యార్థులు తమ సహ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులకు రాఖీలు కట్టి. ఐక్యత అనురాగాన్ని పెంపొందిస్తాయి" అన్నారు మిఠాయిలు తినిపించుకోవడం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ "రాఖీ పండగా భారతీయ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతిరూపంగా భావించే రాఖీ పండగాను విశిష్టతను తెలియజేస్తూ, ఇలాంటి వేడుకలు విద్యార్థులకు మన సాంప్రదాయాలను అర్థం చేసుకోవడంతో పాటు పరస్పర గౌరవం అనురాగాన్ని పెంపొందిస్తాయి"అన్నారు విద్యార్థులకు మిఠాయిలు తినిపించుకోవడం శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి శ్రీ సాయి మేధ విద్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాలను చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు కల్పన, మంజుల రెడ్డి, ప్రిన్సిపల్ సజిత, వైస్ ప్రిన్సిపల్ నవీన్ కుమార్, ఉపాధ్యాయులకు విద్యార్థులు రాఖీ పండుగా శుభాకాంక్షలు తెలిపారు

అన్నయ్య నీకు నేను రక్ష ..నాకు నువ్వు రక్ష...

ముందస్తు రక్షాబంధన్ వేడుకలు.!!

అక్షర విజేత ,శివంపేట : శివంపేట మండలంలోని వివిధ పాఠశాలలో శుక్రవారం ముందస్తు రక్షబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు విద్యార్థులకు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని స్నేహభావాన్ని, అక్క చెల్లెల అనుబంధాన్ని పండుగ విశిష్టతను వ్యక్తపరచుకున్నారు. రక్షాబంధన్ అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్లు అనుబంధానికి ప్రతీక రాఖీ అంటే కేవలం దారం మాత్రమే కాదు తోబుట్టువుల మధ్య పవిత్ర బంధానికి చిహ్నం. ఈ పండుగను పురస్కరించుకొని తమ సోదరులు సంతోషంగా ఆయురారోగ్యాలతో ఉండాలని ఎక్కడ ఉన్నా తోబుట్టువులు అక్కడికి చేరుకొని రాఖీలు కట్టడం సాంప్రదాయంగా వస్తుంది అని గుర్తు చేసుకున్నారు.

ఘనంగా ఎంపీ సురేష్ షెట్కార్ జన్మదిన వేడుకలు

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

అక్షర విజేత బిచ్కుంద : కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్ జన్మదిన వేడుకలు మాజీ జెడ్పిటిసి కమల్ కిషోర్ బట్టాడ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కమల్ కిషోర్ ఇంటివద్ద కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో చేరుకొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బైక్ ర్యాలీగా ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అవార్ సురేష్, మైనార్టీ సీనియర్ నాయకులు పాషా సెట్, విమల్ కిషోర్, మున్నూరు కాపు అధ్యక్షులు పుల్లెన్ విట్టల్, హాజీ బాల్రాజ్, దర్పల్ చంద్రశేఖర్, పోతుల అశోక్, నారం లింగురాం, పోతుల అనిల్, పుల్లెన్ వెంకటేష్, దర్పల్ బాల్రాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకొని యువ న్యాయవాది ఆత్మహత్య

తన వ్యవసాయ క్షేత్రంలో ఉరివేసుకొని ఆత్మహత్య.

ఆస్తి తగాదల వల్లనే ఆత్మహత్య కు పాల్పడని తెలిపిన మృతుడి భార్య.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :- న్యాయవాది ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటనఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని చర్లపటేల్ గూడకు చెందిన నరేందర్ గౌడ్ (34) అనే న్యాయవాది ఇబ్రహీంపట్నం కోర్టులో విధులు నిర్వార్తిస్తాడు. కాగా గురువారం రాత్రి 11 గంటల సమయంలో జెబి వెంచర్ సమీపంలో తన వ్యవసాయ క్షేత్రంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడాడు. కాగా కుటుంబ ఆస్తి తగాదల వల్లనే ఆత్మహత్య కు పాల్పడని మృతుడి భార్య ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసింది. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకొని ఘటన స్థలానికి చేరుకొని బాడీని పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలించారు. మృతుడు భార్య కూడా న్యాయవాదిగా ఇబ్రహీంపట్నం కోర్టులోనే విధులు నిర్వర్తిస్తుంది. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. ఈ ఘటనతో చర్లపటేల్ గూడ గ్రామంలో విషాదచాయాలు అల్లుకున్నాయి.

ఘనంగా నిర్వహించిన బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత జన్మదిన వేడుకలు

అక్షర విజేత యాదాద్రి : యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో శుక్రవారం రోజున ఆలేరు అభివృద్ధి ప్రదాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ సభ్యులు బీర్ల ఐలన్న వారి సతీమణి బీర్ల అనిత పుట్టినరోజు వేడుకలు ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండా పాండురంగం గౌడ్, జిల్లా నాయకులు భూమాండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మోటకొండూరు మండలంలోని గ్రామశాఖ అధ్యక్షులు జూకంటి మధు జిల్లా నాయకులు, మండల నాయకులు, మహిళా నాయకురాళ్ళు, యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, అభిమానులు అందరూ పాల్గొన్నారు

జలకలను సంతరించుకుంటున్న సింగూర్ ప్రాజెక్ట్



అందోల్,అక్షర విజేత:- సంగారెడ్డి జిల్లాలోనే అతిపెద్ద ప్రాజెక్టు అయినా అందోలు నియోజకవర్గం సింగూరు ప్రాజెక్టు, ప్రస్తుతం నిండుకుండలా నీటితో కళకళలాడుతుంది, సింగూరు ప్రాజెక్టుపై రైతులు పెట్టుకున్న ఆశలకు జీవం పోసినట్లు, ప్రాజెక్టుకు మళ్ళీ జలకళ సంతరించుకుంది, గత నాలుగు రోజుల నుండి కురిసిన భారీ వర్షాలకు, ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది, ప్రస్తుతం ఇన్ ఫ్లో 2484 క్యూసెక్కుల నీరు కాగా, ఔట్ ఫ్లో 633 క్యూసెక్కులుగా కొనసాగుతుంది, ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 29.917 కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 20.626 టీఎంసీల వరకు నీటి నిలువ ఉంది.

బ్యాంకులకు వరుస సెలవులు ఉన్నందున సైబర్ మోసగాళ్ళ నుండి అప్రమత్తంగా ఉండాలి

ఆశకలిగించే బ్లూ లింక్స్, ఏపీకి ఫైల్స్ అనుసరించవద్దు.

అపరిచితులు ఫోన్ చేసి డబ్బులు అడిగినా,

బహుమతులు అన్నా స్పందించవద్దు.

కె.నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి : బ్యాంక్ లకు వరుసగా పండగ సెలవులు ఉన్న సందర్భంగా సైబర్ మోసగాల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ తెలిపారు. పండగల బహుమతులు అంటూ స్పెషల్ ఆఫర్స్ అంటూ ఏమైనా బ్లూ లింక్స్ వచ్చిన, మెసేజ్ లు వచ్చిన అలాంటి వాటిని అనుసరించవద్దు, అపరిచితులు డబ్బులు అడిగి స్పందించవద్దు అని ఎస్పి కోరారు. ఎవరైనా సైబర్ మోసగాళ్ల వల్ల ఆర్థిక నష్టానికి గురైతే వెంటనే 1930 కి పిర్యాదు చేయాలి అని అన్నారు. సైబర్ నేరగాళ్ల బారిన పడి మోసపోయారా? మీ డబ్బును పోగొట్టుకున్నారా? అయితే వెంటనే డయల్ 1930కు కాల్ చేయాలని సైబరక్రైమ్.గవర్నమెంట్.ఇన్ వెబ్సైట్లో ఫిర్యాదును నమోదు చేస్తే మీ డబ్బును తిరిగి పొందే ఆస్కారం ఉంటుందన్నారు

పోలీసు సూచనలు :

1. ఏ బ్యాంక్ ఉద్యోగి ఖాతాదారునికి ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలు అడగరు అని గుర్తుంచుకోండి.
2. తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు వస్తాయి అని అపరిచితులు చెప్పితే నమ్మవద్దు, సైబర్ మోసగాళ్ళు అని గమనించాలి.
3. మెస్సేజ్ లు, బ్లూ లింక్ లు అనుసరించి డబ్బు పెట్టుబడులు పెట్టవద్దు.
4. బహుమతులు వచ్చాయి, తక్కువ వడ్డీకి లోన్ అందుబాటులో, తక్కువ రేటుకు వస్తువులు వాహనాలు ఉన్నాయి, మంచి ఉద్యోగాలు ఉన్నాయి అని చెప్పి ప్రాసెసింగ్, రిజిస్ట్రేషన్ కు ఫీజు కట్టాలి అని చెప్పితే నమ్మి డబ్బులు చెల్లించవద్దు.
5. లోన్ యాప్లకు దూరంగా ఉండాలి.
6. కస్టమర్ కేర్ నంబర్లను గూగుల్లో వెతకవద్దు. ఆయా సంస్థల అధికారిక వెబ్సైట్ నుంచి మాత్రమే కస్టమర్ కేర్ నంబర్లను పొందాలి.
7. అపరిచిత నంబర్ల నుంచి ఫేస్ బుక్, వాట్సాప్ ద్వారా వచ్చే వీడియో కాల్స్ ను స్పందించవద్దు.
8. లాటరీ ఆఫర్లంటూ వచ్చే మెసేజ్ ను నమ్మవద్దు.
9. అన్ వెరిఫైడ్ యాప్స్, వెబ్ సైట్స్ అందించే ప్రకటనలు నమ్మవద్దు. వారిచ్చే మోసపూరిత ఆఫర్లకు స్పందించి మోసపోవద్దు.
10. పోల్స్ లాంటి వాటిల్లో ఆర్మీ సోల్జర్లం, ఆఫీసర్లం అంటూ ఎవరైన సంప్రదిస్తే నమ్మి మోసపోవద్దు.
11. ఈజీ రిటర్న్స్, కమిషన్ బేస్డ్ సైట్లలో పెట్టుబడి పెట్టవద్దు.
12. పాస్వర్డ్, ఓటీపీ వివరాలను ఎట్టిపరిస్థితుల్లో ఎవరికీ షేర్ చేయవద్దు.
13. బ్యాంక్ లో వ్యక్తిగత వివరాలు నమోదు చేస్తాం అంటే

ఎవ్వరికీ ఆధార్, బ్యాంక్ ఖాతా, ఎటిఎం, ఓటీపీ లాంటివి చెప్పవద్దు.

కుర్చీ ధ్యాసే తప్పా, ప్రజల బాధలు పట్టవా..!

కాంగ్రెస్ మాయమాటలతో గారడి చేస్తుంది.

ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి.

స్థానిక సంస్థల ఎన్నికల్లో మాదే విజయం.

మీడియా సమావేశంలో భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల కో ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి.

అక్షర విజేత ఖమ్మం:- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మాయమాటలతో ముంచి, పాలనను గాలికొదిలేసిందని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జాతీయ నాయకులు, కర్ణాటక-తమిళనాడు రాష్ట్రాల కో-ఇన్ఛార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ, ప్రపంచంలోని అగ్ర ఆర్థిక శక్తుల్లో నాలుగో స్థానానికి చేరిందని చెప్పారు. ఇది రాజకీయ నాయకత్వ సమర్థతకు నిదర్శనమన్నారు. "మోదీ ప్రజల మధ్యకు వచ్చి సేవకుడిగా ఉంటారు, కానీ మన రాష్ట్ర నాయకులకు అధికారమే పరమావధి. వాళ్లకు 'కుర్చీ ఫస్ట్, ప్రజలు నెక్స్ట్, దేశం లాస్ట్.' మాకు మాత్రం 'దేశమే మొదటి ఆదేశం'," అని అన్నారు.

ప్రజల సమస్యల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం:

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సుధాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల రుణమాఫీ: ఇప్పటికీ రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదని ఆయన అన్నారు. విద్యార్థుల హాస్టళ్లు: విద్యార్థుల హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం లేకపోవడం వల్ల పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. నిరుద్యోగులు: నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తుంటే, ప్రభుత్వం మాత్రం తమ ఊహల్లో విహరిస్తోందని విమర్శించారు. అంటువ్యాధులు: రైతుల ఎరువుల కొరత, పారిశుద్ధ్య లోపాల వల్ల డెంగ్యూ లాంటి విషజ్వరాలు వ్యాపిస్తున్నాయని, ఖమ్మంలో వారం రోజుల్లోనే నాలుగు మరణాలు సంభవించాయని తెలిపారు. ఇది పాలకుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని అన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు, నిధుల వినియోగం:

ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రభుత్వం మోసం చేసిందని, కేంద్రం నిధులిస్తున్నా రాష్ట్రం అవినీతికి పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. "ఇల్లు అనేది కేవలం కల కాదు, ప్రజల హక్కు. దాన్ని ఆలస్యం చేయడం పుణ్యం కాదు," అని అన్నారు.

ప్రజల అసంతృప్తి, భవిష్యత్ ఎన్నికలు:

కాంగ్రెస్ ప్రభుత్వం మసిపూసి మారేడుకాయలు చేసి ప్రజలను మోసం చేస్తోందని, ప్రజల దుస్థితిపై పాలకులు కనీస అనుభూతి లేకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీకి అధికారం కట్టబెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు, పార్టీ కార్యాలయానికి వచ్చిన పొంగులేటి సుధాకర్ రెడ్డిని జిల్లా అధ్యక్షులు సత్కరించారు. అనంతరం మహిళా

నాయకులు ఆయనకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గేటెల విద్యాసాగర్, గోంగూర వెంకటేశ్వరరావు, దొంగల సత్యనారాయణ, నున్న రవికుమార్, అల్లిక అంజయ్య, సన్నీ ఉదయ్ ప్రతాప్, మండడపు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కొమురం భీం భవిష్యత్తుకు వెలుగు వేసిన గొండ వీరుడు

అక్షర విజేత వాజేడు : కొమురం భీం ఈ పేరు మనకు పాఠ్యపుస్తకాలలో కేవలం ఒక గిరిజన నాయకుడిగా మాత్రమే పరిచయం అయింది. కానీ అతని జీవితం, అతని పోరాటం, అతని త్యాగం ఇవన్నీ నేటి భారతదేశపు గిరిజన హక్కుల చరిత్రలో శాశ్వత గుర్తుగా నిలిచాయి. నిజానికి ఆయన కథ ఇప్పటికీ చాలామందికి తెలియదు. ఈ వ్యాసం ద్వారా పాఠ్యపుస్తకాల వెలుపల ఉన్న అసలైన చరిత్రను మీరు తెలుసుకోబోతున్నారు. ఆదిలాబాద్ ప్రాంత పరిచయం గిరిజనుల ఆదికాల జీవనాధార భూమి ఆదిలాబాద్ జిల్లా దక్షిణ భారతదేశంలోని ఒక గొప్ప గిరిజన కేంద్రంగా పేరుగాంచింది.ఇది దక్కన్ పీఠభూమిలో భాగం, గోదావరి నది ఉపనదులు దీన్ని చుట్టుముడుతున్నాయి.అరణ్యాలు, పర్వతాలు, కరాళ ప్రకృతి, వర్షాధార వ్యవసాయం ప్రధాన జీవనాధారంగా ఉంది.గోండులు, కొయ, మంజి, లంబాడి, మాదిగ, చంచు వంటి తెగలు ఇక్కడ వసతిని ఏర్పరచుకున్నాయి. ఈ ప్రాంత ప్రజలు "పటేల్ పట్వారీ దొర" వ్యవస్థలో శోషితులయ్యారు. కొమురం భీం జననం, పూర్వీకుల జీవితం కొమురం భీమ్ గిరిజన గోండు తెగకు చెందిన కొమురం చిన్నూమ్, సోంబాయి దంపతులకు 1901 సంవత్సరంలో ఆదిలాబాద్ జిల్లా, ఆసిఫాబాద్ తాలూకాలోని సంకేపల్లి గ్రామంలో జన్మించాడు.అతని కుటుంబం గోండ తెగకు చెందినది. ఆదివాసీలు అప్పుడు సైనిక, విద్యా, భూస్వామ్య హక్కుల నుండి పూర్తిగా తొలగించబడ్డారు.కొమురం భీం చిన్ననాటి నుంచే నాయికత్వ లక్షణాలు ప్రదర్శించారు.విద్యార్హతలు లేని గిరిజనుల్లోనూ తాను నాయకుడిగా ఎదిగారు.ఆయన గొండు తెగకు చెందినవాడు %-% వనజాతి జీవనశైలి, పంచాయతీ పాలన, భౌతిక సంపద మీద హక్కు అనే భావనలతో పెరిగాడు.చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన భీం కుటుంబ భరించడానికి చిన్న వయసులోనే వ్యవసాయ పనుల్లో పాల్గొన్నాడు.చదువు లేకపోయినా అక్షరజ్ఞానం లేకపోయినా సామాజిక అవగాహన, ప్రజా హక్కులపై అంతర్గత బలమైన స్పష్టత ఏర్పడింది. నిజాం పాలనలో ఆదిలాబాద్ బానిసత్వ జీవితం నిజాం పాలనలో ఆదిలాబాద్ "మల్లార్ సర్కార్"లో భాగంగా ఉండేది.నిజాం అధికారుల ఆధీనంలో ఉన్న పట్వారీలు గిరిజన భూములపై అక్రమ పట్టు సాధించేవారు.జమీందార్లు రైతులను, ముఖ్యంగా గిరిజనులను బానిసలుగా ఉంచి, కూలీగా వాడుకునేవారు.పొలం పండించిన పంట కూడా రైతుకు దక్కని పరిస్థితి.మొక్కలు నాటినా, నీళ్లు పారించినా హక్కు మాత్రం అధికారులదే.మహిళలపై వేధింపులు, ఆక్రమణలు ఈ ప్రాంతంలోని జనజీవితాన్ని బలహీనపరిచేవి. భీం పరారీ నాక్పూర్ ప్రయాణం జ్ఞానోదయం తన తండ్రిని కొట్టిన అధికారిని ఎదిరించిన భీం పోలీసుల నుండి పారిపోయాడు.నాక్పూర్లో ఓ ముద్రణశాలలో పనిచేశాడు అక్కడే భగత్ సింగ్, అంబేద్కర్, గాంధీ, విప్లవకారుల గురించి చదివాడు.ఇంతవరకూ ఊహించని ప్రపంచాన్ని చూశాడు "ప్రజలకు హక్కులు ఉండాలి" అనే భావన బలపడింది.అంబేద్కర్ బోధనలు, గాంధీ అహింసా సిద్ధాంతం, భగత్ సింగ్ క్రాంతికారి మార్గం ఇవన్నీ భీం మనస్సులో కలిసిపోయాయి.తాను చదువు లేని వాడైనా ప్రజలకు చైతన్యం ఇవ్వాలన్న తపన కలిగింది. వాపస్ ఆదిలాబాద్ కు గిరిజనులలో చైతన్యం పుట్టించిన నాయకుడు తిరిగి గిరిజన గ్రామాలకు వచ్చిన భీం, "పెద్దమనుషుల భయం మానండి మీరు మీ భూములపై హక్కు ఉన్నవారు" అని బోధించాడు."జల జంగల్ జమీన్" అనే నినాదాన్ని ప్రచారం చేశాడు.గిరిజన భూములు, నీటి వనరులు, అరణ్యాలపై వారికి సంపూర్ణ హక్కు ఉండాలి అని నినదించాడు.గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేశాడు ప్రజలు తామే పాలకులమని చైతన్యం కలిగించాడు.ఈ నినాదం నేటికీ దేశవ్యాప్తంగా ట్రైబల్ రైట్స్ ఉద్యమాల్లో వినిపిస్తోంది. సాయుధ పోరాటం ఆదిలాబాద్ అడవుల్లో రక్తరంజితం భీం తనను అనుసరించే గిరిజన యువకులతో కలసి తుపాకులు, బాణాలు తయారు చేయించాడు.1938-40 మధ్యకాలంలో నిజాం సేనలపై అనేక దాడులు జరిగాయి.ఆదిలాబాద్, కైరీగూడెం, జారుగు గ్రామాల పరిధిలో భీం బలమైన విప్లవ ముఠాను నిర్మించాడు.నిజాం పాలనకు వ్యతిరేకంగా స్వయంపాలన వ్యవస్థలు, స్వయం రక్షణ వలయాలు ఏర్పాటయ్యాయి.ఇది నిజాం అధికారులకు భయకల్పనగా మారింది.భీంను అణిచివేయడానికి ప్రత్యేక దళాలను పంపించారు. 1940లో జారుగు గ్రామంలో చివరి పోరాటం భీం స్థావరాన్ని జారుగు గ్రామంలో గుర్తించిన నిజాం సైన్యం తీవ్రంగా దాడి చేసింది.చర్చించుకుందామని పిలిచి, పిరికిపందుల్లా కాల్చి చంపారు.భీం ప్రాణాలను బలిదానం చేశాడు %-కానీ అతని ఆత్మ పోరాట స్ఫూర్తిగా మారింది.ఈ సంఘటన గిరిజనుల మధ్య ఉద్యమం చెలరేగేలా చేసింది.నిజాంను ఎదుర్కొనడానికి ఆదిలాబాద్ చుట్టుపక్కల గిరిజనులు సమిష్టిగా ఉద్యమించారంటే, అది భీం ప్రభావం వల్లే. భీం మరణం తర్వాత ఆదిలాబాద్ లో మారిన రాజకీయ సామాజిక చైతన్యం భీం బలిదానానికి స్పందనగా ప్రజల్లో ఆవేశం %-% చైతన్యం పెరిగింది.బ్రిటిష్ , నిజాం లు కలిసి గిరిజన ఉద్యమాలను అణిచివేయాలని ప్రయత్నించగా ప్రజలు మరింత బలంగా ఎదిగారు.రాజ్యాంగంలో "షెడ్యుల్ ట్రైబ్స్" అనే గుర్తింపు కోసం భీం పోరాటం స్ఫూర్తిగా మారింది.ఆదిలాబాద్ ప్రాంతంలోని గిరిజన యువత రాజకీయంగా చైతన్యాన్ని పొందారు.భారతదేశానికి కలిసివచ్చే ఆదివాసీ సంక్షేమ చట్టాలకూ భీం ఉద్యమం మూలం అయింది.భీం భారతదేశానికి చేసిన మేలు ట్రైబల్ ల్యాండ్ రైట్స్ ప్రేరణ:భీం పోరాటం తర్వాతే 1980 లలో ఫారెట్స్ రైట్స్ యాక్ట్ వంటి చట్టాల ఆవిర్భావానికి మూలప్రేరకుడిగా నిలిచాడు."జల-జంగల్-జమీన్" సిద్ధాంతం:నేడు అరణ్య హక్కుల ఉద్యమాల్లో, కేంద్ర ప్రభుత్వం విధానాలు లో ఇది ఒక ప్రామాణిక నినాదంగా మారింది.గిరిజనులకు రాజ్యాంగ హక్కుల పునాది:ఆర్టికల్ 244 (ఐదవ షెడ్యూల్), ఆర్టికల్ 275 (ఎస్.టి ప్రాంతాలకు ఆర్థిక గ్రాంట్లు) వంటి హక్కుల కోసం బలమైన నెపథ్యం ఏర్పాటైనది. స్వయం పాలన భావనను మొట్టమొదటగా ప్రజల్లో చాటిన నాయకుడు:"ప్రజల పాలన ప్రజల చేతిలో ఉండాలి" అనే భావన అంబేద్కర్ రాజ్యాంగ దృక్పథానికి మద్దతు ఇచ్చింది.తెలంగాణ రాష్ట్ర గిరిజన చైతన్యానికి ఆద్యుడు:తర్వాతి తెలంగాణ ఉద్యమాలకూ భీం స్ఫూర్తి లభించింది. భీం పట్ల తక్కువ గుర్తింపు ఏం కోల్పోయింది భారతదేశం? ఇప్పటికీ భీంకు భారతరత్న ఇవ్వలేదు.చరిత్ర పాఠ్యపుస్తకాల్లో అతని పేరు రెండు మూడు లైన్లకే పరిమితం.ఆదిలాబాద్ జిల్లా పేరు 2016లో "కొమురం భీం జిల్లా"గా మార్చినప్పటికీ, దేశస్థాయిలో గుర్తింపు అందలేదు.ప్రజల స్మృతిలో మాత్రం భీం జీవించి ఉన్నాడు. ముగింపు భీం ఆత్మ సాక్షిగా ప్రజా చైతన్యానికి వెలుగు భీం విద్యలేని వాడయ్యినా, మార్గదర్శకుడయ్యాడు. ఆయుధం పట్టినా ప్రజల హక్కు కోసమే పట్టాడు.అతని పోరాటం అడవిలో మొదలై దేశవ్యాప్తంగా ప్రజల మనసుల్లోకి వ్యాపించింది.అడవి, నీరు, భూమి గిరిజనులవని చెప్పిన అతని ధైర్యం మన దేశంలోని ప్రతీ గిరిజనుని ఆశాభారంగా చేస్తోంది. కొమురం భీం చరిత్ర మన చరిత్ర. మన పోరాట చరిత్ర. "జల - జంగల్ - జమీన్ మాకు కావాలి. ఇవి మేమే పరిరక్షిస్తాం. అవి మాలో పుడతాయి మాలో మిగిలిపోతాయి" కొమురం భీం

వార్తా రచయిత:
జనగాం ప్రసాద్ రావు (పూసూరు)
ఫోన్ : 76720 82695

లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ (సి ఎం ర్ ఫ్) చెక్కుల పంపిణీ

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి : మాజీ మంత్రివర్యులు సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి నాయకత్వంలో 9 లక్షల ముప్పై మూడు వేల ఐదు వందల రూపాయల 23 చెక్కులు పంపిణీ తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రివర్యులు కెప్టెన్.ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి సహకారంతో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని(చెక్కులు) పంపిణి చేసిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ మాజీ కౌన్సిలర్ కక్కిరేని శ్రీనివాస్ పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ యూత్ కాంగ్రెస్ లీడర్ అభినయ్ పద్మనియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు. ప్రజలకు అన్ని విధాలుగా తోడుగా నిలుస్తూ, సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న రాంరెడ్డి దామోదర్ రెడ్డి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు.

సామాజిక మాధ్యమాల్లో ఇతరుల మనోభావాలను

దెబ్బతీసేలా అనుచిత పోస్టులు చేసేవారిపై కఠిన చర్యలు...

జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐ.పి.ఎస్

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:- కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు దుష్ప్రచారం మరియు ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐ.పి.ఎస్ హెచ్చరించారుజిల్లా ఎస్పీ శుక్రవారం రోజు ఒక ప్రకటన ద్వారా తెలిపిన వివరాలు రాబోయే గణేష్ ఉత్సవాలు మిలాద్ ఉన్ నబి పండగల సందర్భంగా జిల్లా ప్రజలు కులమతాలకు అతీతంగా తమ పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని కోరారుసామాజిక మాధ్యమాలు అయిన ఫేస్బుక్ బుక్ ట్విట్టర్ ఇంస్టాగ్రామ్ వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు ఫోటోలు పోస్టులు చేసిన వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయి అని తెలిపారు సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తూ ఉండాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది కావున ఈ తరహా నేరాలకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు పోలీసులు నిరంతరం 24/7 పరిశీలిస్తుంటారని తెలిపారు లేని వార్తలను ఉన్నట్లు సృష్టించి ఇతర పత్రికల పేర్లను వాడుతూ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా మార్ఫింగ్ చేసిన ఫోటోలు వీడియోలు క్రియేట్ షేర్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని ఎస్పీ సూచించారు ప్రజలు అత్యవసర సమయంలో పోలీస్ కంట్రోల్ రూమ్ 8712670551 కి లేదా డయల్ 100 కి సమాచారం అందించాలని తెలిపారు

చందుర్తిలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు..

అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : చందుర్తి మండల కేంద్రంలోని పలు పాఠశాలలో శుక్రవారం ముందస్తుగా రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని నవత ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు శుక్రవారం పాఠశాల కరస్పాండెంట్ నాగరాజు ఆధ్వర్యంలో స్థానిక సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ రమేష్, పోలీస్ సిబ్బందికి రాఖీలను కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు ఒకరికొకరు రాఖీలను కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వాగ్దేవి పాఠశాల జోగాపూర్ లో.. చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలోని వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం ముందస్తు రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు రాఖీలను కట్టుకొని రాఖీ పండుగ శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సద్గుణ చారి మాట్లాడుతూ అన్న చెల్లెలకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలను పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. చిన్ననాటి నుండే విద్యార్థులకు పండగల పట్ల అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పాఠశాలలో రాఖీ పండుగ వేడుకలను నిర్వహించామని అన్నారు. మహోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాల లింగంపేటలో.. మండలంలోని లింగంపేట గ్రామంలో గల మహోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ ఏనుగుల కృష్ణ ఆధ్వర్యంలో ముందస్తు రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థుల చేత రాఖీలను కట్టించి వారికి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల పట్ల విద్యార్థులు విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీకగా రక్షాబంధన్ జరుపుకుంటారని అన్నారు. విద్యార్థులకు రాఖీ పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.

ప్రతి వాహన దారుడు రోడ్డు భద్రత నియమాలను పాటించాలి..

చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు...

మండలంలోని ఆటో డ్రైవర్లకు అవగాహన...

డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుపడితే కఠిన చర్యలు...

అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై జే. రమేష్ ఆధ్వర్యంలో మండలంలోని ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి వాహన దారుడు విధిగా తమ వెంట వాహన ధ్రువ పత్రాలను తీసుకువెళ్లాలని అన్నారు. ఆటోలో ప్రయాణించే ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని, పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కించవద్దని అన్నారు. అనంతరం ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా తమ వాహనాలకు ఇన్సూరెన్స్, ఫిట్నెస్ మరియు లైసెన్స్ లను కలిగి ఉండాలని అన్నారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వాహనదారుడు ఆర్థికంగా నష్టపోకుండా ఇన్సూరెన్స్ ఉపయోగపడుతుందని అన్నారు. పాఠశాలలకు నడిపే వాహనాలలో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించవద్దని అన్నారు. మద్యం సేవించి ఎవరైనా డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే అలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వాహనదారులు సరైన ధ్రువ పత్రాలతో పాటు ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలని అన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు ఆటో డ్రైవర్లు దూరంగా ఉండాలని, అనుమానాస్పదంగా ఎవరు కనిపించిన పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని అన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితులలో స్థానిక పోలీస్ స్టేషన్ లో లేదా డయల్ 100 ని సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఆనంద్, పోలీస్ సిబ్బంది, మండల ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

వావ్.. చక్కెర లేకుండా బ్లాక్ కాఫీ తాగితే ఇన్ని లాభాలా..?

నెలరోజుల్లో మ్యాజిక్ చూస్తారు..

వెయిట్ లాస్ జర్నీలో ఉన్నవారికి ఇది బెస్ట్ ఆప్షన్ అంటున్నారు నిపుణులు. కాఫీలో లభించే యాంటీఆక్సిడెంట్లు, బయోయాక్టివ్ సమ్మేళనాలు శరీరంలో మంటను తగ్గిస్తాయి. కణాలను దెబ్బతినకుండా కాపాడతాయి. ఈ అంశాలు గుండె జబ్బులు, కొన్ని రకాల క్యాన్సర్, మధుమేహం వంటి వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి. రోజుకు 1 నుండి 2 కప్పుల కాఫీ తాగడం ఆరోగ్యానికి మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. బ్లాక్ కాఫీ వల్ల బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. కెఫిన్ కాకుండా, బ్లాక్ కాఫీలో ఆరోగ్యానికి మేలు చేసే అనేక అంశాలు ఉన్నాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, బ్లాక్ కాఫీ తాగడం వల్ల కాలేయ కొవ్వు తగ్గుతుంది. కాలేయ పనితీరు పెరుగుతుంది. ఒక అధ్యయనం ప్రకారం ప్రతిరోజూ బ్లాక్ కాఫీ తాగడం వల్ల ప్రజల ఆయుష్షు పెరుగుతుందని తేలింది. మీరు దీర్ఘకాలం, ఆరోగ్యంగా జీవించాలనుకుంటే బ్లాక్ కాఫీ తీసుకోవడం ప్రారంభించవచ్చు అంటున్నారు నిపుణులు. బ్లాక్ కాఫీ మీ ఆయుష్షను పెంచుతుందని ఇటీవలి అధ్యయనం వెల్లడించింది. చక్కెర, పాలు లేకుండా బ్లాక్ కాఫీ తాగడం వల్ల మరణ ప్రమాదాన్ని తగ్గించవచ్చని జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనంలో వెల్లడించారు. ప్రతిరోజూ 1 నుండి 2 కప్పుల కెఫిన్ కలిగిన కాఫీ తాగేవారికి అన్ని కారణాల వల్ల, గుండె జబ్బుల వల్ల మరణించే ప్రమాదం తక్కువగా ఉంటుంది. దీని అర్థం బ్లాక్ కాఫీ మీ హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో, మీ ఆయుష్షను పెంచడంలో సహాయపడుతుంది. బ్లాక్‌కాఫీలో న్యూరోట్రాన్స్మీటర్ ప్రేరేపించే గుణాలు ఉంటాయి. కాఫీ నాడీ వ్యవస్థను కూడా ఉత్తేజితం చేస్తుంది. ఇది ఎడ్రినాలైన్ విడుదల చేస్తుంది. దీంతో మీరు ఫిజికల్‌గా యాక్టివ్‌గా ఉంటారు. బ్లాక్ కాఫీలో క్యాలరీ కూడా తక్కువగా ఉంటాయి. ఇది మెటబాలిజం రేటును కూడా పెంచుతుంది. వెయిట్ లాస్ జర్నీలో ఉన్నవారికి ఇది బెస్ట్ ఆప్షన్ అంటున్నారు నిపుణులు. కాఫీలో లభించే యాంటీఆక్సిడెంట్లు, బయోయాక్టివ్ సమ్మేళనాలు శరీరంలో మంటను తగ్గిస్తాయి. కణాలను దెబ్బతినకుండా కాపాడతాయి. ఈ అంశాలు గుండె జబ్బులు, కొన్ని రకాల క్యాన్సర్, మధుమేహం వంటి వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి. రోజుకు 1 నుండి 2 కప్పుల కాఫీ తాగడం ఆరోగ్యానికి మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

సింగూర్ ప్రాజెక్టుకు మరమ్మతులు వెంటనే చేపట్టాలి

నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

డ్యామ్ సెఫ్టీ అధికారుల చెప్పిన పట్టించుకోరా

ప్రమాదానికి బాధ్యత ఎవరు వహిస్తారు

సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

సింగూర్ ప్రాజెక్టు ను పరిశీలన చేసిన సిపిఎం బృందం

అందోల్, అక్షర విజేత :- సింగూర్ ప్రాజెక్టుకు మరమ్మతులు వెంటనే చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. నేడు సిపిఎం ఆధ్వర్యంలో సింగూర్ ప్రాజెక్టు పరిశీలన చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టు పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. 1974 నిర్మించిన సింగూర్ ప్రాజెక్టు ఉమ్మడి మెదక్, నిజాం బద్, జిల్లా తో పాటు హైదరాబాద్ కు త్రాగు నీరు అందిస్తున్నారు. త్రాగు సాగు నీరు ఇస్తున్న సింగూర్ ప్రాజెక్టుకు మరమ్మతులు వెంటనే చేపట్టాలని లేకుంటే, ప్రాజెక్టుకు ముంపు వాటిల్లే అవకాశం ఉన్నదని అన్నారు. ప్రస్తుతం నీటి మట్టం పెరిగితే గండి పడే అవకాశం ఉన్నదని నిపుణులు చెపుతున్నారు. తక్షణమే ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ చర్యలు తిసుకొని మరమ్మతులు చెపటాలని అన్నారు. లేకుంటే ప్రాజెక్టు క్రింద ఆస్తి ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉన్నదని అన్నారు. ప్రభుత్వం నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి. సాయిలు, యం నర్సింలు, అందోల్ ఏరియా కార్యదర్శి విద్యా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల ఆవాస ప్రాంతాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

మంత్రి తో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తాం

దయాకర్ రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్

అక్షర విజేత ఖమ్మం రూరల్:- ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశానికి అతిథిగా హాజరై దయాకర్ రెడ్డి ప్రసంగిస్తూ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ నివాసం ఉంటున్న ఏరియాలలో ఉన్న సమస్యలను పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంత్రి దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు ఉద్యోగుల ఆవాస ప్రాంతాలలో ఉన్న సమస్యలు సిసి రోడ్లు డ్రైనేజీ విద్యుత్ పారిశుధ్యం మంచినీటి సమస్య రైతు బజార్ లైబ్రరీ స్టేడియం పార్కులు సెంట్రల్ లైటింగ్ ముక్క పురుగుల సమస్య, బస్టాండ్ ఏర్పాటు కమ్యూనిటీ హాల్ తదితర సమస్యలను పరిష్కరించుటకు మంత్రి ద్వారా కృషి చేస్తానని తెలిపారు స్థానిక మారుతీ నగర్ లో విజయ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు ప్రసంగించారు ఈ సమావేశంలో ఊడుగు వెంకటేశ్వర్లు గౌరవ అధ్యక్షులు ఎర్రమల శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి,,అసోసియేటెడ్ అధ్యక్షులు శోభన్, కిషన్ నాయక్, శంకర్ , ధారావత్ రాములు, ప్రచార కార్యదర్శి పేరుమాలపల్లి శ్రీనివాసులు , రామ్ నాయక్- గౌరవ సలహాదారులు, ఉపాధ్యక్షులు- కార్యదర్శులు మల్లయ్య సాయిబాబా, దేవయ్య మల్లికార్జున్, ఎల్లయ్య మద్ది పుల్లయ్య , శ్రీనివాస్, రాజు, వెంగళరావు, శ్రీదేవి, ప్రసాద్ రావు, తదితరులు పాల్గొన్నారు.

శ్రావణ మాస వరలక్ష్మి పూజ

బుయ్యని శ్రీనివాస్ రెడ్డి

దంపతులు

అక్షర విజేత, తాండూరు : శ్రావణ శుక్రవారం వరలక్ష్మి పండగ సందర్భంగా తాండూరు కాంగ్రెస్ నాయకులు, ఆర్బీఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి నివాసంలో శ్రావణ మాసశోభ సంచరించుకుంది వరలక్ష్మి వ్రత పూజలు నిర్వహించారు. బుయ్యని సరళా రెడ్డి, బుయ్యని శ్రీనివాస్ రెడ్డి దంపతులు లక్ష్మీదేవికి వేదపండితు సుమన్ పంతులు మంత్రోచ్చరణల మద్య పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సరళా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి దంపతులు మాట్లాడుతూ వరలక్ష్మీ మాత ఆశీస్సులతో అందరికి మంచే జరగాలని ఆకాంక్షించారు. మరోవైపు ఈ పూజలలో భావిగి భద్రేశ్వర దేవాలయ రెనవేషన్ కమిటి చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్, కాంగ్రెస్ యువ నాయకులు వికాస్ జోషి, విష్ణు, కోట్ల రాజు, సంజీవరావు, తదితరులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

మల్లంపల్లి బ్రిడ్జి కూలిపోవడం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం

బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న



అక్షర విజేత ములుగు ప్రతినిధి : "కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, పనులలో నాణ్యతా లోపం, భద్రతా ప్రమాణాలు పాటించక పోవడమే మల్లంపల్లి దగ్గరలోని కెనాల్ పై పాత బ్రిడ్జి కూలిపోవడానికి ప్రధాన కారణం" అని బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న తీవ్రంగా విమర్శించారు. 163 జాతీయ రహదారిపై మల్లంపల్లి సమీపంలోని కెనాల్‌పై ఉన్న పాత బ్రిడ్జి గురువారం సాయంత్రం వేళలో కూలిపోయింది. పక్కనే నూతన బ్రిడ్జి నిర్మాణ పనుల కోసం జరిగిన లోతైన తవ్వకాల కారణంగా పాత బ్రిడ్జి బలహీనపడి కూలినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. బ్రిడ్జి కూలిపోవడంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రత్యామ్నాయ మార్గాల కోసం కిలోమీటర్ల మేర అదనంగా ప్రయాణించాల్సి వస్తోంది. ఈ ఘటనపై సంబంధిత శాఖలు తక్షణమే దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని భూక్య జంపన్న డిమాండ్ చేశారు.

వారికి మళ్లీ ఎందుకీ ఆశలు?

వారికి తెలంగాణపై కేసీఆర్ ప్రభుత్వం ఉన్నంతకాలం ఆశలు కలుగలేదు. ఆశల మాట అట్లుంచండి, ఇటు కన్నెత్తి చూసే సాహసం కూడా చేయలేదు. ఆ విధమైన సాహసాలు, ఆశలు ఇక్కడ రేవంత్‌రెడ్డి నాయకత్వాన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదలయ్యాయి. ఆయన పాలనను ఏడాది పాటు చూసిన వెనుక రెండవ సంవత్సరం నడుస్తుండగా.

ఇక్కడ రెండవ సంవత్సరం వచ్చేసరికి అటు ఏపీలో చంద్రబాబు తిరిగి అధికారానికి వచ్చి కుదురుకోవటం మొదలైంది. ఆ విధంగా అక్కడి శక్తులకు, ఇక్కడి శక్తులకు కలిసి, రేవంత్ రెడ్డి కాలం తమకు తగిన అదనుగా తోస్తున్నది. దానితో ఇరువురు కలిసి,

తెలంగాణను పరోక్షంగా తమ అదుపులోకి తీసుకునేందుకు వ్యూహరచన చేసి అమలు జరుపుతున్నారు. తెలంగాణలోని చంద్రబాబు అనుకూల మీడియా ఇందులో తన పాత్ర తాను పోషిస్తున్నది. ఇక్కడ ఒక విషయం గుర్తించాలి. ఈ తరహా ఆశలు, వ్యూహాలు చంద్రబాబు వర్గాన్ని కేంద్రంగా చేసుకొని వారి చుట్టూ తిరుగుతున్నవే.

అక్కడి సామాన్య ప్రజలలో ఇటువంటి ఆలోచనలు కనిపించటం లేదు. అట్లాగే, కోస్తాంధ్ర ప్రాంతాన్ని మినహాయిస్తే రాయలసీమ, ఉత్తరాంధ్రలతో పాటు, గోదావరి సీమలోనూ దీనితో మమేకత ఏమీ లేదు. అనగా,

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటును ఏ వర్గాలైతే శతవిధాలా వ్యతిరేకించి విఫలమయ్యాయో, తిరిగి వారికే ఈ ఆశలన్న మాట. ఒకసారి ఉద్యమకాలానికి వెళ్లి చూద్దాం. అప్పుడు ఇదే వర్గం తెలంగాణ ఏర్పాటును మనసా వాచా కర్మణా వ్యతిరేకించింది. అందుకు కారణం వారి ప్రయోజనాలని తెలిసిందే గనుక తిరిగి చెప్పుకోనక్కరలేదు. అయితే, వారి తరహా ప్రయోజనాలేవీ లేని ఉత్తరాంధ్ర, గోదావరి, రాయలసీమ వాసులు చివరికి కోస్తాంధ్రకు చెందిన బడుగు బలహీన వర్గాలవారు కూడా ఆ వ్యతిరేకతలో భాగం కాలేదు.

అక్కడ సృష్టి అయిన సమైక్యాంధ్ర ఉద్యమం కేవలం దోపిడీదారులైన ధనిక వర్గాల వారిదని వారికి అవగాహన కలిగింది. కనుకనే ఆ ఉద్యమంలో వారు భాగస్వాములు కాలేదు. అయినా, పాలకులకు, ధనికులకు రకరకాల బలాలు ఉంటాయి గనుక వాటిని ఉపయోగించి కృత్రిమ ఉద్యమపు గాలి బుడగ ఒకటి సృష్టించి, కొద్దికాలం కృత్రిమంగా నడిపారు. ఆ బుడగలోని గాలి త్వరలోనే దిగిపోతూ చివరికి పేలిపోయింది. ఇదంతా నా పర్యటనలలో కండ్లారా చూసిన విషయం. అంతేకాదు. తెలంగాణ ఏర్పడితే తమ పరిస్థితి ఏమిటని ఆంధ్ర ప్రాంతంలోని వారికి, అంతకన్న ఎక్కువగా అప్పటికే హైదరాబాద్‌తో పాటు తెలంగాణ జిల్లాలలో నివసిస్తున్న వారికి కొద్ది సంశయాలు ఏమైనా ఉంటే, అవి కేసీఆర్ పాలన మొదలైన స్వల్పకాలంలోనే సమసిపోయాయి.

ఆ సమాచారాలు ఆంధ్ర జిల్లాలకు రోజువారీగా చేరుతుండేవి. దీనంతటిలోని ఒక విశేషం, ఇక్కడి ఆంధ్రులకు, అక్కడి ఆంధ్రులకు కూడా కేసీఆర్ పాలన పట్ల ఆశ్చర్యంతో కూడిన సదభిప్రాయం కలగటం. తమకు కూడా అటువంటి పాలకుడుంటే బాగుండును కదా అనే మాట సర్వ సాధారణంగా మారింది. అప్పటికి కేసీఆర్ మొదటిసారి ప్రభుత్వాన్ని నడుపుతుండగా, ఆంధ్రలో నడుపుతున్న నాయకుడు ఉద్దండునిగా ప్రచారం పొందిన అనుభవజ్ఞుడు.

ఈ విధమైన తేడాల వల్లనే ఆంధ్ర ప్రజలు రెండవ ఎన్నికలో చంద్రబాబును చిత్తుగా ఓడించి తెలంగాణలో కేసీఆర్ పార్టీకి మూకుమ్మడిగా ఓటు వేశారు. మొన్న మూడవసారి సైతం, చంద్రబాబు పార్టీ ఎన్ని కుయుక్తులు పన్నినా హైదరాబాద్ ఆంధ్రులంతా కేసీఆర్‌ను బలపరిచారు. ఈ విధమైన ఉద్యమకాలం నేపథ్యాన్ని, వరుసగా మూడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యాన్ని సమీక్షిస్తే అర్థమయ్యేదేమిటి? మొదట 1956లో తెలంగాణను ఆక్రమించిన వారు, తర్వాత నుంచి ఒప్పందాలను ఉల్లంఘించినవారు, ఉద్యమాలను అణచివేసినవారు,

2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడేవరకు ఈ ప్రాంతాన్ని అంతర్గత వలసగా మార్చుకొని దోపిడీ చేసినవారు, రాష్ట్రం రాకుండా శతవిధాల ప్రయత్నించినవారు, ఏర్పడిన తర్వాత సైతం విభజన సమస్యలను మిగిల్చి ఇబ్బందులు పెడుతున్నవారు, తమ పూర్వకాలపు అనుచరుడు రేవంత్‌రెడ్డి అసమర్థతను, విధేయతను ఉపయోగించుకుంటూ తెలంగాణను తమ పరోక్ష జాగీరుగా మార్చుకొనజూస్తున్న వారు అందరిదీ ఒకే జాతి, అదే వారసత్వం. మెర్కంటైల్ ఇంపీరియలిజం, భౌగోళిక వలసవాదం, సామ్రాజ్యవాదం, నయా వలసవాదం, ఆర్థిక-సాంకేతిక శాస్త్ర వలసవాదం, తర్వాత ట్రంప్ కాలపు టారిఫ్ వలసవాదం వలె, ఈ వర్గపు దోపిడీదారులు బహు రూపాలలో అవతరిస్తూ జాగీర్లు నడుపజూస్తుంటారు.

కానీ, ఈ వర్గాల వెంట సామాన్య ప్రజలుండరు. ప్రస్తుతం చంద్రబాబు సాగిస్తున్న నయా జాగీర్ చాణక్యంలోనూ తన వెంట ఇక్కడి సామాన్య ఆంధ్రులు గాని, అభివృద్ధినీ, ప్రశాంత జీవనాన్ని, తెలంగాణ ప్రజలతో ప్రేమపూర్వక సంబంధాల కొనసాగుదలను కోరుకునేవారు గానీ లేరు. ఆ విధంగా చంద్రబాబు ఒక ఒంటరి. ఇతరత్రా తన వర్గానికే చెందినప్పటికీ తన వలె ఆలోచించని వారు అనేకులు గనుక ఆ విధంగానూ ఒంటరి.

తనతో చేయి కలిపితే వచ్చేదీ పోయేదీ లేదు గనుక 'చేయి కలిపే చూద్దాము రామా హరీ' అనుకునే సినిమా నట నాయకుని భాగస్వామ్య ప్రయోజనం శూన్యం గనుక అట్లానూ ఒంటరి. తెలంగాణలో చంద్రబాబుతో పొత్తు నిప్పును ముట్టుకోవటమేనని బీజేపీకి తెలుసు గనుక ఆ విధంగానూ ఒంటరి. చివరికి తన వెంట నిజంగా నిలిచేది తన సామంత మీడియా మాత్రమే.

సామ్రాజ్యవాద చరిత్రలోనే కాదు, అంతర్గత వలసల చరిత్రలోనూ ఆసక్తికరమైన పరిస్థితి ఒకటి కనిపిస్తుంది. దోపిడీదారులు తమ ఓటమిని ఓడిన తర్వాత కూడా అంగీకరించరు. ఆ కొత్త స్థితిని స్వీకరించి అందుకు అనుగుణంగా వ్యవహరించరు. తమ దోపిడీ ప్రయత్నాలు సాగిస్తూనే ఉంటారు. అందుకు కొత్త కొత్త మార్గాలు అన్వేషిస్తుంటారు. తమ వల్ల కలిగిన, కలుగుతున్న, కలగగల హానిని సదరు ప్రజలు గ్రహించినట్లు, దానిని ఎంతమాత్రం ఆమోదించటం లేదన్నట్లు తెలిసి కూడా తమ ప్రయత్నాలు ఆపరు. చంద్రబాబు విషయమే చూద్దాం.

ఆయన ఉమ్మడి రాష్ట్రాన్ని పాలించినపుడు, తర్వాత విభజన సమయంలో ఏమేమి చేశారన్న చరిత్ర అందరికీ తెలిసిందే గనుక ఇక్కడ గుర్తుచేయనక్కరలేదు. కాని విభజన చట్టంలో ఉన్న ప్రకారం తెలంగాణకు రావలసిన వాటికి, తర్వాత తను ఐదేండ్ల పాటు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక సమస్యలు సృష్టించారు. వాటిలో అనేకం ఈ పదకొండేండ్లు గడిచిన తర్వాత కూడా మిగిలే ఉండటాన్ని బట్టి ఆయన స్వభావం ఏమిటో గ్రహించవచ్చు.

అదంతా చాలదన్నట్టు, ఏపీలో మళ్లీ అధికారానికి వచ్చినాక గత ఏడాదిగా కూడా తెలంగాణకు నష్టం కలిగించి తాము లాభపడేందుకు కొత్త విధాలుగా ప్రయత్నిస్తున్నారు. అందుకు సరికొత్త ఉదాహరణ బనకచర్ల.

తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం కొనసాగుతుండి ఉంటే బనకచర్ల ప్రతిపాదన చేసేందుకైనా చంద్రబాబు సాహసించేవారా? ఆ ప్రతిపాదన వల్ల తెలంగాణకు కలిగే నష్టం ఎంతటిదో ఆయనకు తెలియనిది కాదు. అయినప్పటికీ ఏ నష్టమూ లేదని నమ్మబలుకుతూ ఆ ప్రతిపాదనను ముందుకు తోసే ప్రయత్నం చేస్తున్నారంటే అందుకు మూడు కారణాలు కనిపిస్తున్నాయి. ఒకటి, పైన అనుకున్నట్టు తెలంగాణలో కేసీఆర్ అధికారంలో లేకపోవటం. రెండు, తన మద్దతుపై ఆధారపడిన కేంద్ర ప్రభుత్వం. మూడు, తనకు సహచరుడైన రేవంత్ రెడ్డి ఇక్కడ ముఖ్యమంత్రి కావటం. ఇవిగాక మరొక పరిస్థితి కూడా ఆయనకు కలిసివస్తున్నట్టు తోస్తున్నది.

అది, కాంగ్రెస్ జాతీయ నాయకత్వానికి ఇటువంటి విషయాలపై శ్రద్ధ లేకపోవటం. తమ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రంలో ఇటువంటి నష్టాలు జరిగితే ప్రజలలో అప్రతిష్ట పాలై తమ పార్టీకి కూడా నష్టం జరుగుతుంది. అటువంటప్పుడు తమ ముఖ్యమంత్రిని కట్టడిచేయాలి. కానీ, ఆ పనిచేయటం లేదు. తమకు కావలసిందల్లా ఇక్కడ అధికారంలో ఉండటం, తద్వారా పలురకాల లాభాలు పొందటం. రేవంత్ రెడ్డి మంత్రులకు, పార్టీ ముఖ్యులకు కూడా ఇదే పరమ లక్ష్యంగా మారినట్టు కనిపిస్తున్నది. ఇక్కడి పరిస్థితులను ఏఐసీసీ నాయకత్వానికి వివరించి జాగ్రత్తలు చెప్పవలసిన పార్టీ పరిశీలకురాలు ఒక అసమర్థ సజ్జనురాలి వలె రుజువు చేసుకుంటున్నారు.

ఇక్కడి మేధావులు అనబడే వారిలో పలువురు తమ తమ స్వీయ కారణాలతో మౌనదీక్షలు చేస్తున్నారు. చంద్రబాబును ఒక నెగెటివిస్ట్ సూక్ష్మబుద్ధిగా మనం అంగీకరించవలసి ఉంటుంది. పైన వివరించుకున్న పరిస్థితులను సాకల్యంగా సమీక్షించుకున్న ఆయన, తెలంగాణను తన వర్గపు నయాజాగీర్‌గా మార్చుకునేందుకు ఇదే సానుకూల సమయమన్న అంచనాకు వచ్చినట్టు స్పష్టమవుతున్నది. ఎప్పుడైనా ఇటువైపు ఉండే బలహీనతలు అటువైపు బలమవుతాయి.

కానీ, సరిగ్గా ఇక్కడనే చంద్రబాబు, ఆయన వర్గం, వారి మీడియా పెద్ద పొరపాటు చేసింది. కేసీఆర్ నాయకత్వాన బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం అధికారంలో లేకపోయినా ఏ మాత్రం చెక్కుచెదరని సజీవశక్తినీ, క్రియాశీలతనూ, అంతే ముఖ్యంగా తెలంగాణ ప్రజల చైతన్యాన్ని, పోరాట శక్తిని తప్పుగా అంచనా వేశారు.

ఉద్యమకాలంలో వేసిన తప్పుడు అంచనా వంటిదే ఇది కూడా. ఆ నాటి తప్పుడు అంచనా నుంచి చంద్రబాబు, ఆయన మీడియా ఎటువంటి పాఠాలు నేర్చుకోకపోవటం గమనించదగినది. బనకచర్ల అంశం ఉదాహరణకు పేర్కొంటున్నప్పటికీ అటువంటి అజెండాలు, రేవంత్ రెడ్డి మౌనం వహిస్తున్నవి, సహకరిస్తున్నవి ఇంకా ఉన్నాయి. ఆయన ఇంకా పాలించే మూడున్నరేండ్లలో మరిన్ని ముందుకు వస్తాయి. అందువల్ల తెలంగాణ ప్రజలు, యువకులు, ఇంకా మిగిలిన మేధావి వర్గాలు నిరంతరం అప్రమత్తంగా ఉండటం అవసరం. అలా ఉన్నప్పుడు వారిని ఏ శక్తీ ఎదుర్కొనజాలదు.

గొంతు నొప్పి, దగ్గు, గొంతులో గరగర సమస్యలకు..
సహజసిద్ధమైన ఇంటి చిట్కాలు..!

గొంతు నొప్పి అనేది మనకు పలు కారణాల వల్ల వస్తుంది. సీజన్లు మారినప్పుడు లేదా వైరస్ ఇన్ఫెక్షన్ల కారణంగా, కఫం అధికంగా పేరుకుపోవడం, పడని ఆహారాలను తినడం వంటి కారణాల వల్ల గొంతు నొప్పి వస్తుంది. దీంతోపాటు గొంతులో గరగరగా, మంటగా కూడా ఉంటుంది. కొందరికి దగ్గు కూడా వస్తుంది. అయితే ఇలాంటి గొంతు సమస్యలు ఉంటే చాలా మంది టానిక్‌లను తెచ్చుకుని తాగుతారు లేదా మెడిసిన్‌ను వేసుకుంటారు. కానీ మన ఇంట్లో ఉండే పదార్థాలతోనే సహజసిద్ధంగా గొంతు సమస్యలను తగ్గించుకోవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. గొంతు నొప్పి లేదా ఇతర గొంతు సమస్యలను తగ్గించేందుకు ఉప్పు నీరు బాగా పనిచేస్తుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కాస్త ఉప్పు వేసి కలిపి ఆ నీళ్లను గొంతులో పోసుకుని పుక్కిట పట్టాలి. ఇలా చేస్తుంటే సత్వరమే నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

తేనె..

గొంతు నొప్పిని తగ్గించడంలో తేనె కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. ఇందులో సహజసిద్ధమైన డిమల్సెంట్ గుణాలు ఉంటాయి. ఇవి గొంతు సమస్యలను తగ్గిస్తాయి. గొంతు నొప్పి నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. తేనెలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి గొంతు సమస్యలను తగ్గిస్తాయి. తేనెను 1 లేదా 2 టీస్పూన్ల మోతాదులో రోజుకు 3 సార్లు సేవిస్తుండాలి. లేదా ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక టీస్పూన్ తేనెను కలిపి రోజుకు 3 సార్లు తాగాలి. అల్లం టీలోనూ తేనె కలిపి తాగితే ఉపయోగం ఉంటుంది. గొంతు సమస్యల నుంచి సత్వరమే ఉపశమనం లభిస్తుంది. అయితే ఏడాది కన్నా తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు తేనెను ఇవ్వకూడదు.

హెర్బల్ టీలు..

గొంతు నొప్పి లేదా ఇతర గొంతు సమస్యలను తగ్గించేందుకు హెర్బల్ టీలు బాగా పనిచేస్తాయి. ఇవి గొంతులో ఉండే కఫాన్ని తొలగిస్తాయి. ఈ టీలలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఈ టీలను సేవించడం వల్ల నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఒక పాత్రలో నీటిని తీసుకుని అందులో కొన్ని అల్లం ముక్కలను వేసి మరిగించాలి. అనంతరం వచ్చే నీళ్లను వడకట్టి అందులో కాస్త తేనె, నిమ్మరసం కలిపి తాగాలి. ఈ కషాయాన్ని రోజుకు 2 సార్లు తాగాల్సి ఉంటుంది. దీంతో గొంతు సమస్యలు తగ్గుముఖం పడతాయి. గొంతు సమస్యలకు అతి మధురం కూడా చక్కగా పనిచేస్తుంది. చిన్న అతి మధురం వేరు ముక్కను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగుతున్నా కూడా గొంతులో నొప్పి, మంట తగ్గిపోతాయి. ముక్కు దిబ్బడ నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.

పుదీనా ఆకులు..

పుదీనా ఆకులను నీటిలో వేసి మరిగించాలి. అనంతరం వచ్చే నీటిని వడకట్టి తాగాలి. పుదీనా ఆకుల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు గొంతు నొప్పి, మంట, దగ్గు వంటి సమస్యలను తగ్గిస్తాయి. పాలలో పసుపు కలిపి తాగుతున్నా కూడా ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. ఈ మిశ్రమాన్ని రోజుకు 2 సార్లు తాగాల్సి ఉంటుంది. మెంతులను నీటిలో వేసి మరిగించి అనంతరం వచ్చే నీళ్లను వడకట్టి అందులో కాస్త తేనె కలిపి తాగుతుండాలి. రోజుకు దీన్ని 3 సార్ల వరకు తాగవచ్చు. గొంతు సమస్యలను తగ్గించడంలో యాపిల్ సైడర్ వెనిగర్ కూడా పనిచేస్తుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో 1 టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్‌ను కలిపి రోజుకు 2 సార్లు తాగుతుంటే ఫలితం ఉంటుంది. ఇలా ఈ సహజసిద్ధమైన చిట్కాలను ఉపయోగించి గొంతు నొప్పి, ఇతర గొంతు సమస్యలకు చెక్ పెట్టవచ్చు.

డయేరియాకు నెలవు.. వర్ష రుతువు

రుతువుల్లో మార్పులతో కొన్ని ఆరోగ్య సమస్యలు కూడా వస్తుంటాయి. వానకాలంలో కలుషితమైన నీళ్లు, ఆహారం కారణంగా డయేరియా, కలరా లాంటి వ్యాధులు వ్యాపిస్తుంటాయి. పరిశుభ్రత పాటిస్తుండటం, జీవన ప్రమాణాలు పెరగడంతో కలరా అంతగా ప్రబలడం లేదు. దీనికి భిన్నంగా డయేరియా మాత్రం ఏడాదంతా ప్రబలే అవకాశం ఉన్నా, వర్ష రుతువులో దీని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. వానకాలంలో పరిసరాల్లో నీళ్లు నిల్వడం వల్ల ఇన్ఫెక్షన్లు కలిగించే సూక్ష్మక్రిముల పెరుగుదలకు తగిన పరిస్థితులు ఏర్పడతాయి. ఈ సీజన్‌లో కలుషితమైన నీళ్లు, అపరిశుభ్రమైన ఆహారం కారణంగానే డయేరియా అధికంగా వస్తుంది. దీని బారినపడితే రోజుకు మూడు నాలుగుసార్లకంటే ఎక్కువగా మల విసర్జనకు వెళ్లడం, నీళ్ల విరేచనాలు వంటి సమస్యలు తలెత్తుతాయి. కొన్నిసార్లు డయేరియా రెండు వారాల వరకు పీడిస్తుంది. దీన్ని అక్యూట్ డయేరియా అంటారు. 15 రోజుల కంటే ఎక్కువగా ఉంటే దాన్ని క్రానిక్ (దీర్ఘకాలిక) డయేరియా అని పిలుస్తారు. దీన్ని శరీరంలో మరిన్ని లోలోపలి సమస్యలకు సంకేతంగా భావించాలి. డయేరియా ఇన్ఫెక్షస్, ఇన్‌ఫ్లమేటరీ అని రెండు రకాలు. వైరస్, ప్రొటోజోవా లాంటి సూక్ష్మజీవుల వల్ల ఇన్ఫెక్షస్ డయేరియా బ్యాక్టీరియా కలుగుతుంది. పొట్టలో ఇన్‌ఫ్లమేషన్ వల్ల, కొన్నిసార్లు ఇన్‌ఫ్లమేటరీ బోవెల్ డిసీజ్ లాంటి దీర్ఘకాలిక పేగు సంబంధ వ్యాధుల వల్ల ఇన్‌ఫ్లమేటరీ డయేరియా కలుగుతుంది.

ఎవరికి ముప్పు?

డయేరియా అన్ని వయసుల వారికి వస్తుంది. అయితే, పదేళ్లలోపు పిల్లలు, యాభై ఏళ్లు దాటిన పెద్దల్లో తీవ్రత, ఇబ్బందులు ఎక్కువగా ఉంటాయి. దీర్ఘకాలికంగా మధుమేహంతో బాధపడుతున్న వాళ్లు, హెచ్ఐవీ, గుండెజబ్బులు, స్టెరాయిడ్స్ లాంటి ఇమ్యునో సప్రెసివ్ మందులు వాడుతున్న వాళ్లు తీవ్రమైన డయేరియా బారినపడే ప్రమాదం ఉంది. ఇలాంటి వాళ్లలో ఓ మోస్తరు డయేరియా వచ్చినా డీహైడ్రేషన్, జబ్బు పడటం లాంటివి తొందరగా జరిగిపోతుంటాయి. వీరికి సత్వర వైద్య సహాయం అవసరం.

నివారణ ఇలా..

ఇల్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, తినే తిండి, తాగే నీళ్ల పట్ల జాగ్రత్తగా ఉండటం వానకాలంలో డయేరియా నివారణకు మేలైన మార్గాలు. ఇంకొన్ని చిట్కాలు కూడా అనుసరించాలి.

బయటి తిండికి, ముఖ్యంగా ఎక్కువ సమయం పాటు నిల్వ ఉంచిన ఆహారానికి దూరంగా ఉండాలి.

కాచిన నీళ్లు, ఫిల్టర్ చేసిన నీళ్లు మాత్రమే తాగాలి.

చల్లటి, నిల్వ ఆహారాల కంటే వేడిగా, తాజాగా ఉన్నవి ఎంచుకోవాలి.

పానీపూరీ లాంటి వీధితిండ్లు అసలే తినకూడదు.

వ్యక్తిగత శుభ్రత, వంటగది పరిశుభ్రత చాలా ముఖ్యం.

చికిత్స పద్ధతులు

డయేరియా చాలావరకు కొన్ని రోజుల్లోనే తగ్గిపోతుంది. చికిత్సలో శరీరాన్ని తగినంత హైడ్రేటెడ్‌గా ఉండేలా చూసుకోవడమే ప్రధాన అంశం. ఓఆర్ఎస్, బటర్‌మిల్క్, ఇతర ఫ్లూయిడ్లను తీసుకుంటే డీహైడ్రేషన్ సమస్య తగ్గుతుంది. త్వరగా కోలుకుంటారు. డయేరియా ఉన్నప్పుడు ఫైబర్, కొవ్వులు ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు తినకపోవడం మంచిది. మామూలు డయేరియాకు అయితే రక్త పరీక్ష, మల పరీక్షల అవసరం ఉండదు. కానీ తీవ్రమైన డయేరియా, ఇతర సమస్యలు ఉన్నప్పుడు ఈ పరీక్షలు అవసరం కావచ్చు.

డాక్టర్ దగ్గరికి ఎప్పుడు?

తీవ్రమైన కడుపునొప్పి

విపరీతమైన జ్వరం

మలం జిగురుగా ఉండటం, రక్తం పడటం

దీర్ఘకాలికంగా వాంతులు

డయేరియా లక్షణాలు 3-4 రోజులైనా తగ్గకుంటే వైద్యుణ్ని సంప్రదించాలి.

బీట్‌రూట్ ఉడికించినదా? పచ్చిదా?
ఎలా తింటే.. ఆరోగ్యానికి మంచిదంటే..

దుంప కూరల్లో బీట్‌రూట్ ఒకటి. దీనిని రక్తహీనతతో బాధపడేవారు బీట్‌రూట్ ని తినడం వల్ల ప్రయోజనం పొందుతారు. ఈ బీట్‌రూట్‌ను తినే ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. అయితే బీట్ రూట్ ని ఎలా తినాలో తెలుసా..! ఉడికించిన బీట్‌రూట్ లేదా పచ్చి బీట్‌రూట్ దేనిని తినడం వల్ల ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలున్నాయో తెలుసా? దీనిని తినే ముందు బీట్ రూట్ ఎలా తింటే ప్రయోజనాలు కలుగుతాయో తెలుసుకుందాం.. శరీరానికి అవసరమైన పోషకాలు ఇచ్చే కూరగాయలలో బీట్‌రూట్ ఒకటి. దీనిని కోసినప్పుడు ఎర్రగా ఉండి.. చూడటానికి ఆకర్షణీయంగా ఉంటుంది. అయితే దీనిని తినడానికి ఎవరు అంతగా ఇష్టపడరు. దీన్ని తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు చాలా ఉన్నాయి. ఫోలేట్, ఐరన్, పొటాషియం, విటమిన్ సి పుష్కలంగా ఉన్న దీనిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు లభిస్తాయి. అయితే ఆరోగ్యానికి బీట్‌రూట్ లేదా పచ్చి బీట్‌రూట్ ఏది మంచిదో తెలుసా..

ఉడికించిన బీట్‌రూట్ తింటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు

బీట్‌రూట్‌ను ఉడికించి తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. బీట్‌రూట్ ఉడికించినప్పుడు.. దాని ఫైబర్ మృదువుగా ఉంటుంది. అందువల్ల ఇది సులభంగా జీర్ణమవుతుంది. గుండె ఆరోగ్యం, ఆక్సిజన్, కండరాల పనితీరుకు మద్దతు ఇచ్చే పొటాషియం, ఐరెన్, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు లభించేందుకు బీట్ రూట్ ని ఉడికించడం మంచిది. ఉడికించిన బీట్‌రూట్ తినడం వల్ల శరీరానికి అవసరమైన నైట్రేట్లు లభిస్తాయి. ఇది రక్తపోటును తగ్గిస్తుంది. రక్త ప్రవాహాన్ని పెంచుతుంది.

పచ్చి బీట్‌రూట్ తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు

బీట్‌రూట్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణ ఆరోగ్యానికి చాలా అవసరం. దీనిలోని ఫోలేట్ కణాల పెరుగుదలకు, గుండె ఆరోగ్యానికి సహాయపడుతుంది. బీట్‌రూట్‌ను పచ్చిగా తినడం వల్ల దాని యాంటీఆక్సిడెంట్లు, బీటాలైన్‌ల కారణంగా వాపు తగ్గుతుంది.పచ్చి బీట్‌రూట్ చర్మ ఆరోగ్యానికి కూడా చాలా మంచిది.

ఉడికించిన బీట్‌రూట్, పచ్చి బీట్‌రూట్: ఆరోగ్యానికి ఏది మంచిది?

ఉడికించిన బీట్‌రూట్ లేదా పచ్చి బీట్‌రూట్ ఏది మంచిదనే సందేహం ఉంటే.. పచ్చి బీట్‌రూట్ శరీరానికి విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లతో సహా మరిన్ని పోషకాలను అందిస్తుంది. ఉడికించిన బీట్‌రూట్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఆరోగ్యానికి మంచిదని నిపుణులు అంటున్నారు.

కరీంనగర్ టూ తిరుమల.? తక్కువ ఖర్చుతో నయా టూర్ ప్యాకేజ్ మీ కోసమే..



మీరు కరీంనగర్ నుంచి తిరుమల శ్రీవారి దర్శనం కోసం ప్లాన్ చేస్తున్నారా.? కానీ ఖర్చు విషయంలో వెనకాడుతున్నారా.? అయితే దిగులు పడాల్సిన అవసరం లేదు. మీ కోసం ఇండియన్ రైల్వే కాటరింగ్ అండ్ టూరిజం కార్పోరేషన్ (%×=జుజ%) బడ్జెట్ టూర్ ప్యాకేజ్ ప్రకటించింది. మరి ఆ ప్యాకేజీ వివరాలు ఏంటి.? ఈరోజు మనం తెలుసుకుందాం.. ఐఆర్సిటిసి ప్రకటించిన ప్యాకేజీ పేరు కరీంనగర్ నుండి తిరుపతి. దీని %ూ౧=005ూ%. ఈ టూర్ ప్యాకేజీలో తిరుపతి, శ్రీ కాళహస్తి కవర్ అవుతాయి. అయితే ఈ టూర్ ప్రతి గురువారం మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఈ టూర్ రైలు ద్వారా కొనసాగుతుంది. ఈ యాత్ర మొత్తం 3 రాత్రులు, 4 రోజులు ఉంటుంది.

ఈ టూర్ ప్యాకేజీ తొలిరోజు సాయంత్రం 07:19 గంటలకు కరీంనగర్ రైల్వే స్టేషన్ నుంచి కరీంనగర్ తిరుపతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలులో కొనసాగుతుంది. 08:05 గంటలకు పెద్దపల్లి, 09:15 గంటలకు వరంగల్, 11:00 గంటలకు ఖమ్మంలో బోర్డింగ్ పాయింట్స్ ఉన్నాయి.

ఓవర్ నైట్ జర్నీ చేసిన తర్వాత రెండవ రోజు తిరుపతికి ఉదయం 07.50 గంటలకు చేరుకుంటారు. వెంటనే హొటల్‌లో చెక్ ఇన్ అవుతారు. ఫ్రెష్ అయిన తర్వాత, తిరుచానూరు పద్మావతి, శ్రీ కాళహస్తి ఆలయాలు దర్శించుకొని హొటల్‌కు తిరిగి వస్తారు. రాత్రికి తిరుపతిలో బస చేస్తారు.

మూడవ రోజు తెల్లవారుజామున 02:30 గంటలకు హొటల్ నుంచి బయలుదేరి ఉచిత క్యూ దర్శనం కోసం తిరుమలలో దిగుతారు. మధ్యాహ్నం దర్శనం పూర్తయిన తర్వాత హొటల్‌లో చెక్ అవుట్ చేసి సాయంత్రం తిరుపతి రైల్వే స్టేషన్‌కు చేరుకొని కరీంనగర్ తిరుపతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలులో రాత్రి 08:15 గంటలకు రిటర్న్ జర్నీ ఉంటుంది. తర్వాతి రోజు ఉదయం 03:26 గంటలకు ఖమ్మం, 04:41 గంటలకు వరంగల్, 05:55 గంటలకు పెద్దపల్లి, 08:40 గంటలకు కరీంనగర్ చేరుకుంటారు. దీంతో టూర్ పూర్తీ అవుతుంది.

ఈ టూర్ ప్యాకేజి స్లీపర్, థర్డ్ ఏసి అందుబాటులో ఉంటాయి. ధరల విషయానికి వస్తే స్టాండర్డ్ (స్లీపర్) సింగిల్ షేరింగ్ కోసం రూ. 12120, ట్విన్ షేరింగ్ అయితే రూ. 9030, ట్రిపుల్ షేరింగ్ రూ. 7250, 5-11 సంవత్సరాలు పిల్లలకు విత్ బెడ్ రూ. 4790, విత్ అవుట్ బెడ్ రూ. 3730గా ఉంది. అలాగే కంఫర్ట్ (థర్డ్ ఏసి)గాను సింగిల్ షేరింగ్ కోసం రూ. 14030, ట్విన్ షేరింగ్ అయితే రూ. 10940, ట్రిపుల్ షేరింగ్ రూ. 9160, 5-11 సంవత్సరాలు పిల్లలకు విత్ బెడ్ రూ. 6700, విత్ అవుట్ బెడ్ రూ. 5640గా నిర్ణయించారు.

పాము కాటు వేస్తే పొరపాటున కూడా ఇలా చేయవద్దు.. ప్రాణాలు పోవచ్చు సుమా..

వర్షాకాలంలో పాములు తమ పుట్టల నుంచి బయటకు వచ్చి.. ఆశ్రయం కోసం పిలవని అతిధులుగా ఇంటిలోకి కూడా చేరుకుంటాయి. ముఖ్యంగా గ్రామీణప్రాంతం వారు ఈ సీజన్ లో పాములతో సహవాసం చేయాల్సిందే. ఒకొక్కసారి పాములు కాటు వేస్తాయి. అయితే ఇలా విషపూరితమైన పాము కాటు వేసిన తర్వాత ప్రతి నిమిషం విలువైనదని గుర్తుంచుకోవాలి. వెంటనే ప్రాధమిక చికిత్స అందించడం వలన ప్రాణాలను కాపాడవచ్చు. వంటింటి చిట్కాలను పాటిస్తూ ఆస్పత్రికి తీసుకెళ్లడంలో ఆలస్యం చేయవద్దు లేదా సమయాన్ని వృధా చేయవద్దు. సరైన సమయంలో చికిత్స అందిస్తే ప్రాణాలు కాపాడవచ్చు. వర్షాకాలంలో ముఖ్యంగా పచ్చదనం ఎక్కువగా ఉండే గ్రామీణ, కొండ ప్రాంతాలలో పాము కాటు కేసులు పెరుగుతాయి. భారతదేశంలో పాము కాటు తీవ్రమైన ప్రజారోగ్య సమస్య. %ఔనూ% నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 4.5 నుంచి 5.4 మిలియన్ల మంది పాములు కాటుకు గురవుతున్నారు. వీటిలో 1.8 నుంచి 2.7 మిలియన్ల మంది మరణిస్తున్నారు. ఈ మరణాలు విషపూరితమైన పాముల కాటు ప్రభావం వల్ల సంభవిస్తున్నాయి. ప్రపంచంలోనే పాము కాటు వలన భారతదేశంలో అత్యధిక మరణాలు సంభవిస్తున్నాయి. భారతదేశంలో పాము కాటు కారణంగా ఏటా దాదాపు 1.2 మిలియన్ల మంది మరణిస్తున్నారు. అంటే ప్రతి సంవత్సరం దాదాపు 58,000 మరణాలు నమోదవుతున్నాయి. భారత్ సీరమ్స్ అండ్ వ్యాక్సిన్స్ లిమిటెడ్, మ్యాన్‌కైండ్ ఫార్మా లిమిటెడ్ ప్రకారం.. భారతదేశంలో 90 శాతం మందిని నాలుగు రకాల పాములే కాటు వేస్తున్నాయి. అంటే కట్లపాము, నాగుపాము, ఇండియన్ కోబ్రా, రస్సెల్స్ వైపర్ వంటి పాములు కాటు వేస్తున్నాయి. ఈ రోజు పాము కరిస్తే తక్షణం ఎలా చికిత్స అందించాలో తెలుసుకుందాం..

పాము కాటు వేస్తే ఏమి చేయాలంటే

పాము విషం శరీరంలోని అనేక భాగాలను దెబ్బతీస్తుంది. ఇది రక్తస్రావం, పక్షవాతం, మూత్రపిండాల వైఫల్యం, గుండెపోటు, కండరాల విచ్ఛిన్నం, మరణానికి కూడా కారణమవుతుంది. అటువంటి పరిస్థితిలో పాము కరచిన వెంటనే బాధితుడిని సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లడం చాలా ముఖ్యం. వెంటనే యాంటీ-వెనమ్ ఇవ్వాలి. శరీరంలోని విషం ప్రభావాన్ని తగ్గించి ప్రాణాలను కాపాడుతుంది. ఈ చికిత్స సురక్షితమైనది. పాము కాటు వేసినప్పుడు వంటింటి చిట్కాలను అనుసరిస్తూ బాధితుడికి ఆస్పత్రికి తీసుకుని వెళ్ళడం ఆలస్యం చేస్తే.. అతని పరిస్థితి దిగజారి ప్రాణాలు పోయే అవకాశం కూడా ఉంది.

పాము కాటుకు ప్రథమ చికిత్స

పాము కాటు వేసిన వెంటనే ఏమి చేయాలంటే.. ముందు భయపడవద్దు. ప్రశాంతంగా ఉండాలి. శరీర కదలికలను తగ్గించాలి. ఎందుకంటే శరీరం కదులుతూ ఉంటే విషం శారీరం అంతా వ్యాపిస్తుంది. బాధితుల శరీరం మీద ఉన్న నగలు లేదా బిగుతుగా ఉండే దుస్తులు ధరిస్తే.. వాటిని వెంటనే తీసివేయండి. పాము కాటు వేసిన భాగాన్ని కిందకు వేలదీయండి. రోగిని ఎడమ వైపుకు పడుకోబెట్టి.. కుడి కాలును వంచి.. తలను చేతితో ఆసరాగా ఉంచాలి. వెంటనే సమీపంలోని ఆసుపత్రికి వెళ్ళండి.

పాము కాటు తర్వాత పొరపాటున కూడా ఈ పనులు చేయవద్దు

కాటు వేసినప్పుడు కల్గిన గాయాన్ని కడగకండి. కరిచిన భాగంపై గట్టిగా కట్టు కట్టకండి. మంచు లేదా చల్లని వస్తువులను పూయకండి. గాయాన్ని కోయకండి లేదా విషం నోటితో పీల్చకండి. మద్యం లేదా కెఫిన్ ఉన్న వస్తువులను తినకండి. సొంతంగా మందులు తీసుకోకండి. ఎక్కువగా నడవడం లేదా పరిగెత్తడం మానుకోండి. పామును చంపడానికి లేదా పట్టుకోవడానికి ప్రయత్నించకండి. వంటింటి చిట్కాలపై ఆధారపడకండి.

ఏ విషయాలను గుర్తుంచుకోవాలంటే

గ్రామీణ ప్రాంతాల్లోనే ఎక్కువగా పాము కాటు కేసులు నమోదు అవుతాయి. దాదాపు 60-80% కేసులలో పాములు పాదాల మీద లేదా చీలమండలపై కాటు వేస్తాయి. పొలాల్లో పనిచేసేటప్పుడు ఎల్లప్పుడూ బూట్లు ధరించండి. ఇళ్లలో దీపాలు వెలిగించండి. పాములు రాకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచండి. వర్షాకాలంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోండి.

వీకెండ్ టూర్ ప్లాన్ చేస్తున్నారా..? హైదరాబాద్ నుండి వన్ డే ట్రిప్..

ఈ టూర్‌తో బోలెడంతా ఆరోగ్యం మీ సొంతం..!



అనంతగిరి హిల్స్.. హైదరాబాద్‌కు అతి చేరువలో ఉన్న అత్యంత అందమైన కొండ ప్రాంతాల్లో ఇది ఒకటి. ఈ ప్రదేశం దట్టమైన అడవులు, జలపాతాలు, కాఫీ తోటలు, పచ్చని లోయలతో నిండి ఉంటుంది. నగర జీవన హడావిడి నుండి దూరంగా, ప్రకృతి సౌందర్యంలో మునిగిపోవాలనుకునే వారికి అనువైన గమ్యస్థానం. హైదరాబాద్‌కు చాలా దగ్గర ఉంటుంది. కాబట్టి..రోడ్డు మార్గంలో వెళితే సుమారు 2-2.5 గంటల ప్రయాణంలో ఇక్కడికి చేరుకోవచ్చు. ఒక్క రోజులో ఈ ట్రిప్ ఎంజాయ్ చేసి రావొచ్చు. వికారాబాద్ జిల్లాలోని ఈ అనంతగిరి కొండలు దట్టమైన అడవులు, కొండలతో నిండి ఉంటుంది. ఇక్కడ ట్రెక్కింగ్ చేయడానికి చాలా అనుకూలమైన ప్రదేశాలు ఉన్నాయి. అనంత పద్మనాభ స్వామి ఆలయం నుండి కొండ శిఖరం వరకు ట్రెక్కింగ్ చేయడం ప్రతి ఒక్కరికీ మర్చిపోలేని అనుభూతినిస్తుంది. . ఈ ట్రెక్కింగ్ సమయంలో.. మీరు పురాతన గుహలు, చిన్న చిన్న జలపాతాలు, సుందరమైన దృశ్యాలు కనువిందు చేస్తాయి. అందమైన అనంతగిరి కొండల్లో ఆధ్యాత్మికతకు నిలయమైన పద్మనాభ ఆలయం కూడా ఉంటుంది. ఎటుచూసిన పచ్చటి ఔషధ మొక్కలు మంచి సువాసనను వెదజల్లుతుంటాయి. అందుకే సీజన్ ఏదైనా సరే.. వేలాది మంది పర్యాటకులు అనంతగిరి అందాలను చూసేందుకు ఇక్కడకు వస్తుంటారు. మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యాన్ని కూడా ప్రసాదిస్తున్నాయి.

అనంతగిరి హిల్స్‌లో చిన్న చిన్న జలపాతాలు, వ్యూ పాయింట్లు కూడా ఉన్నాయి. ఇక్కడి వచ్చే పర్యాటకులకు ఫోటోలు తీసుకునేందుకు అద్భుతమైన ప్రదేశాలు. ఇక సూర్యాస్తమయ దృశ్యాలు ఇక్కడ నుండి చూడటానికి అద్భుతంగా ఉంటాయి. అనంతగిరి కొండలపై మానవాళికి ఉపయోగపడే ఎన్నో రకాల ఔషధ గుణాలు కలిగిన మొక్కలు సహజ సిద్ధంగా పెరుగుతున్నాయి. వీటి సంరక్షణకు ఫారెస్టు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అనంతగిరికి వచ్చే దారిలో 1200 ఎకరాల విస్తీర్ణంలో ఔషధ వనాన్ని నిర్మించారు. సుమారు 30 రకాల ఔషధ మొక్కలను అక్కడ ప్రత్యేకించి నాటారు. ఇకపోతే, అనంతగిరి హిల్స్‌కు హైదరాబాద్ నుండి 163 రోడ్డు మార్గం ద్వారా సులభంగా చేరుకోవచ్చు. రోడ్డు ఇరుపక్కలా పచ్చని పొలాలు, చిన్న గ్రామాలు, కొండల మధ్య గుండా వెళుతుంది. మీరు సొంత వాహనంలో లేదా టాక్సీ ద్వారా కూడా ఇక్కడికి ప్రయాణించవచ్చు. బస్సు సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. కానీ సౌలభ్యం కోసం కారు లేదా బైక్ ఉత్తమం. అంతేకాదు.. వర్షాలు పడ్డాయి. పచ్చగా మారి మరింత అందంగా కనిపిస్తుంటుంది..అందుకే ఇప్పుడే అనంతగిరి హిల్స్ ట్రిప్‌కి ప్లాన్ చేసుకోండి.

అబ్బ.. కారంగా ఉంటాయని దూరం పెట్టేరు.. ప్రయోజనాలు తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు..

మనం తరచుగా చాలా వంటకాల్లో పచ్చి మిరపకాయలను కారపు రుచిని జోడించడానికి ఉపయోగిస్తాము.. కానీ కొంతమంది దానిని పచ్చిగా కూడా తీసుకుంటారు. కానీ కొంతమందికి మిరపకాయ రుచి చూడగానే నోరు మండడం ప్రారంభమవుతుంది. కానీ అలాంటి కారంగా ఉండే పదార్థం మన ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుందని తెలిస్తే మీరు కూడా ఆశ్చర్యపోతారు.. మనం తరచుగా చాలా వంటకాల్లో పచ్చి మిరపకాయలను కారపు రుచిని జోడించడానికి ఉపయోగిస్తాము.. కానీ కొంతమంది దానిని పచ్చిగా కూడా తీసుకుంటారు. కానీ కొంతమందికి మిరపకాయ రుచి చూడగానే నోరు మండడం ప్రారంభమవుతుంది. కానీ అలాంటి కారంగా ఉండే పదార్థం మన ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుందని తెలిస్తే మీరు కూడా ఆశ్చర్యపోతారు.. అవును పచ్చి మిరపకాయ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పచ్చి మిరపకాయల్లో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి బరువు తగ్గడానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి, చర్మ ఆరోగ్యాన్ని కాపాడడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి.. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడాని సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. వాస్తవానికి పచ్చి మిరపకాయ పేరు వింటేనే.. చాలా మంది భయపడతారు.. దీని మంట నషాళానికి ఎక్కుతుంది. ఎందుకంటే కారంగా ఉండటం వల్ల దానికి చాలా మంది దూరంగా ఉంటారు. అయితే.. దాని పోషక విలువలు గురించి తెలిస్తే.. అస్సలు వదిలిపెట్టరని.. మీరు అనుకున్నదానికంటే ఎక్కువగా ఉంటాయని పేర్కొంటున్నారు ఆరోగ్య నిపుణులు.. పచ్చి మిరపకాయ తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో తెలుసుకోండి..

పచ్చి మిరపకాయలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు

చర్మం ఆరోగ్యం మెరుగుపడుతుంది అందం పెరుగుతుంది: పచ్చి మిరపకాయలు విటమిన్ సి గొప్ప వనరుగా పరిగణిస్తారు. దీనితో పాటు ఇందులో బీటా-కెరోటిన్ కూడా ఉంటుంది.. ఈ రెండు పోషకాలు మన చర్మానికి మేలు చేస్తాయి. ఇది చర్మం మెరుపు, బిగుతు, మెరుగైన ఆకృతిని నిర్వహించడంలో సహాయపడుతుంది. ఐరన్ సమృద్ధిగా ఉంటుంది: పచ్చి మిరపకాయలలో కూడా చాలా ఐరన్ ఉంటుంది. ఇది మన శరీరంలో రక్త ప్రసరణను పెంచడానికి చాలా ముఖ్యమైనది. దీని కారణంగా, మన శరీరానికి శక్తి లభిస్తుంది.. శరీరం చురుకుగా ఉంటుంది.. దీంతో మీరు ఎలాంటి అలసటను ఎదుర్కోవాల్సిన అవసరం ఉండదు.. ఇనుము మన చర్మానికి కూడా మేలు చేస్తుంది.. ఇంకా బ్రెయిన్ ను చురుకుగా ఉంచుతుంది.. శరీర ఉష్ణోగ్రత నియంత్రించబడుతుంది: పచ్చి మిరపకాయలలో క్యాప్సైసిన్ అనే సమ్మేళనం కనిపిస్తుంది. ఇది మెదడులోని హైపోథాలమస్ శీతలీకరణ కేంద్రాన్ని చురుగ్గా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది శరీర ఉష్ణోగ్రతను నియంత్రణలో ఉంచుతుంది. భారతదేశం వంటి వేడి దేశాల ప్రజలకు పచ్చి మిరపకాయలను నమలడం ప్రయోజనకరంగా ఉంటుందంటున్నారు నిపుణులు.. రోగనిరోధక శక్తి పెరుగుతుంది: పచ్చి మిరపకాయల్లో విటమిన్ సి ఉండటం వల్ల, ఇది మన శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది.. ఇంకా ఇన్ఫెక్షన్ల నుండి మనల్ని రక్షిస్తుంది. ఇన్ఫెక్షన్ కారణంగా జలుబు %-% దగ్గుతో బాధపడేవారికి, పచ్చి మిరపకాయలు దివ్యౌషధం కంటే తక్కువ కాదు.. ఎందుకంటే ఇది శ్లేష్మాన్ని పలుచన చేస్తుంది.

డయాబెటిస్ రోగులకు అలర్ట్.. ఇలాంటి తప్పులు చేశారో షుగర్ అస్సలు కంట్రోల్ కాదు..

డయాబెటిస్ అనేది ఒక వ్యాధి.. దీనిని సకాలంలో నియంత్రించకపోతే శరీరంలోని అనేక భాగాలు నెమ్మదిగా దెబ్బతింటాయి. దీనికి కారణం కేవలం వ్యాధి మాత్రమే కాదు, మనం రోజూ చేసే కొన్ని చిన్న చిన్న తప్పులు.. వీటిని మనం తరచూ విస్మరించడం వల్ల మరింత ప్రమాదంలో పడతామని పేర్కొంటున్నారు వైద్య నిపుణులు.. ప్రస్తుత కాలంలో మధుమేహం కేసులు భారీగా పెరుగుతున్నాయి.. ఇలాంటి పరిస్థితుల్లో జీవనశైలి, మనం తీసుకునే ఆహారం పై దృష్టిసారించడం మంచిది.. దీంతో రక్తంలో చక్కెర శాతాన్ని అదుపులో ఉంచుకోవచ్చంటున్నారు వైద్యనిపుణులు.. అయితే.. డయాబెటిస్ రోగులకు అతిపెద్ద సవాలు రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుకోవడం.. తరచుగా ప్రజలు మందులు తీసుకుంటారు.. వారి ఆహారంపై కూడా శ్రద్ధ చూపుతారు.. కానీ ఇప్పటికీ వారి చక్కెర స్థాయి కొన్నిసార్లు అమాంతం పెరుగుతుంది.. కొన్నిసార్లు అకస్మాత్తుగా తగ్గుతుంది. ఈ పరిస్థితి.. చికిత్స లేకపోవడం వల్ల మాత్రమే కాదు, జీవనశైలి, అలవాట్లలో కొన్ని చిన్న తప్పుల వల్ల వస్తుంది. రక్తంలో చక్కెర ఎందుకు అదుపులో ఉండదు.. ఇది ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలుసుకుందాం.. రక్తంలో చక్కెర నియంత్రణలో లేకపోతే, ఔషధం మార్చడం ఒక్కటే పరిష్కారం కాదు. మీ జీవనశైలి, ఆహారం, ఒత్తిడి స్థాయి %-% కార్యాచరణపై శ్రద్ధ చూపడం ముఖ్యం. ఈ సాధారణ తప్పులను నివారించడం ద్వారా, మీరు చక్కెర స్థాయిని నియంత్రించడమే కాకుండా, మధుమేహం సమస్యల నుండి కూడా మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చు. మీరు రక్తంలో చక్కెరను నియంత్రించడానికి కూడా ప్రయత్నిస్తుంటే, ఈ సాధారణ తప్పులను నివారించడం చాలా ముఖ్యం..

సక్రమంగా తినకపోవడం ఆహార ప్రణాళికను పాటించకపోవడం

మధుమేహంలో సమయానికి, సమతుల్య పద్ధతిలో తినడం చాలా ముఖ్యం. చాలా మంది మందులపై ఆధారపడతారు.. దీంతో ఏదైనా తినవచ్చని అనుకుంటారు.. కానీ ఇది అతిపెద్ద తప్పు. కొన్నిసార్లు ఎక్కువసేపు ఆకలితో ఉండటం లేదా ఒకేసారి ఎక్కువగా తినడం రెండూ రక్తంలో చక్కెరను పెంచుతాయి. తెల్ల రొట్టె, బియ్యం, స్వీట్లు, ప్యాక్ చేసిన ఆహారాన్ని నివారించండి.

వ్యాయామం లేకపోవడం లేదా చాలా తక్కువ కదలికలు

రక్తంలో చక్కెర నియంత్రణలో శారీరక శ్రమ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. మీరు రోజంతా కూర్చుని ఎటువంటి వ్యాయామం చేయకుండా ఉంటే, శరీరంలో ఇన్సులిన్ సున్నితత్వం తగ్గుతుంది. ప్రతిరోజూ 30 నిమిషాల నడక, యోగా లేదా తేలికపాటి వ్యాయామం కూడా చక్కెర స్థాయిలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

మందులు సకాలంలో తీసుకోకపోవడం లేదా వాటిని మీరే మార్చుకోకపోవడం

చాలా మంది వైద్యుడిని సంప్రదించకుండానే ఔషధం తీసుకోవడం లేదా మోతాదు పెంచడం లేదా తగ్గించడం మర్చిపోతారు. ఇది అకస్మాత్తుగా చక్కెర స్థాయిని పెంచవచ్చు లేదా తగ్గించవచ్చు. కొన్నిసార్లు ఇంటి నివారణల కోసం ప్రజలు ఔషధం తీసుకోవడం మానేస్తారు.. ఇది ప్రమాదకరం కావచ్చు.

నిద్ర లేకపోవడం ఎక్కువ ఒత్తిడికి గురికావడం

మానసిక ఒత్తిడి నిద్ర లేకపోవడం వల్ల మధుమేహం మరింత తీవ్రమవుతుంది. మీరు ఒత్తిడికి గురైనప్పుడు, శరీరంలో కార్టిసాల్ హార్మోన్ పెరుగుతుంది. ఇది రక్తంలో చక్కెరను పెంచుతుంది. ప్రతిరోజూ 7-8 గంటల నిద్ర, ధ్యానం వంటి పద్ధతులు ఒత్తిడిని తగ్గిస్తాయి.

రక్తంలో చక్కెరను క్రమం తప్పకుండా పర్యవేక్షించకపోవడం

మీరు డయాబెటిక్ రోగి అయితే, వారానికి కనీసం 2-3 సార్లు మీ చక్కెర స్థాయిని తనిఖీ చేసుకోవడం ముఖ్యం. చాలా సార్లు ప్రజలు ఏవైనా లక్షణాలు కనిపించే వరకు వారి రక్తంలో చక్కెరను తనిఖీ చేసుకోరు. కానీ ఎటువంటి లక్షణాలు లేకుండా కూడా రక్తంలో చక్కెర ఎక్కువగా లేదా తక్కువగా ఉండవచ్చు.. కావున ఎప్పటికీ తనఖీలను మర్చిపోవద్దు..

తగినంత నీరు తాగకపోవడం అధిక చక్కెర పానీయాలు తీసుకోవడం

తక్కువ నీరు త్రాగడం వల్ల శరీరం డీహైడ్రేట్ అవుతుంది. రక్తంలో గ్లూకోజ్ పరిమాణం పెరుగుతుంది. అలాగే, చాలా మంది పండ్ల రసాలు ఆరోగ్యకరమైనవని భావించి తాగుతారు.. అయితే వాటిలో అధిక మొత్తంలో సహజ చక్కెర ఉంటుంది.. ఇది చక్కెర స్థాయిని పెంచుతుంది.

డాక్టర్ నుండి క్రమం తప్పకుండా ఫాలో-అప్ తీసుకోకపోవడం..

మీరు చాలా కాలంగా డయాబెటిక్ రోగి అయితే, మందులతోనే కాకుండా క్రమం తప్పకుండా తనిఖీ చేయడం ద్వారా కూడా నియంత్రణ సాధ్యమవుతుంది. లిపిడ్ ప్రొఫైల్ మూత్రపిండాల పనితీరు వంటి పరీక్షలు ఎప్పటికప్పుడు చేయించుకోవడం ముఖ్యం.. రక్తంలో చక్కెర శాతం పెరిగినా.. లేదా తగ్గినా.. వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స పొందండి..

నోటి క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచే అలవాట్లు ఇవే..

ఈ లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం వద్దు సుమా

ప్రపంచ వ్యాప్తంగా రోజు రోజుకీ క్యాన్సర్ బాధితుల సంఖ్య పెరుగుతోంది. క్యాన్సర్ లో అనేక రకాలున్నాయి. వాటిల్లో ఒకటి నోటి క్యాన్సర్. ఇది చాలా ప్రమాదకరమైన వ్యాధి. నోటి క్యాన్సర్ కారణంగా.. పెదవులు, నాలుక, బుగ్గలు, గొంతు కణజాలాలు ప్రభావితమవుతాయి. నోటి క్యాన్సర్ పొగాకుతో పాటు..అనేక ఇతర కారణాల వల్ల కూడా వస్తుందని మీకు తెలుసా? అవును నోటి క్యాన్సర్ ప్రమాదం పెరగడానికి గల కారణాలు ఏమిటి? దాని లక్షణాలు ఏమిటో ఈ రోజు తెలుసుకుందాం.. నోటి క్యాన్సర్ ని ఓరల్ క్యాన్సర్ అని కూడా పిలుస్తారు. పెదవులు, నాలుక, చిగుళ్ళు, బుగ్గల లోపలి భాగం, అంగిలి, గొంతు కణజాలాన్ని ప్రభావితం చేసే తీవ్రమైన వ్యాధి. పొగాకు, సిగరెట్లు దీనికి ప్రధాన కారణాలుగా పరిగణించబడుతున్నాయి. అయితే ఈ వ్యాధి బారిన తక్కువ శ్రద్ధ పెట్టే అనేక ఇతర కారణాలు కూడా ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నోటి క్యాన్సర్ ధూమపానంతో పాటు, అనారోగ్యకరమైన జీవనశైలి కూడా కారణమవుతుంది. ఈ రోజు ఏ అలవాట్లు నోటి క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి? దీనిని ఎలా గుర్తించాలో తెలుసుకుందాం..

నోటి క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచే 5 అలవాట్లు:

పొగాకు, ధూమపానం: పొగాకు నమలడం, గుట్కా, పాన్ మసాలా, సిగరెట్లు కాల్చడం నోటి క్యాన్సర్‌కు అతిపెద్ద కారణాలు. పొగాకులో ఉండే నికోటిన్, క్యాన్సర్ కారక అంశాలు నోటి కణజాలాలను దెబ్బతీస్తాయి. దీనివల్ల క్యాన్సర్ కణాలు అభివృద్ధి చెందుతాయి.

మద్యం సేవించడం: ఆల్కహాల్ నోటి క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. ఆల్కహాల్, పొగాకు రెండింటినీ ఉపయోగించేవారికి ఈ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

అనారోగ్యకరమైన ఆహారం, పోషక లోపాలు: పండ్లు, కూరగాయలు తక్కువగా తినడం వల్ల శరీరంలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు లోపానికి దారితీస్తాయి. ఎందుకంటే పండ్లు, కూరగాయలు తినడం వలన కణాలను దెబ్బతినకుండా కాపాడతాయి. వీటిని తినక పోవడం వలన శరీరంలో విటమిన్లు లోపం ఏర్పడి.. నోటి క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి.

నోటి పరిశుభ్రత నిర్లక్ష్యం: దంతాలు, నోటిని సరిగ్గా శుభ్రం చేసుకోకపోవడం వల్ల బ్యాక్టీరియా పెరిగి ఇన్ఫెక్షన్ వ్యాపిస్తుంది. ఇది దీర్ఘకాలంలో నోటి క్యాన్సర్‌కు దారితీస్తుంది.

ఇన్ఫెక్షన్: కొన్ని రకాల వైరస్ నోటి క్యాన్సర్‌కు కారణమవుతుంది. ఈ వైరస్ అసురక్షిత శారీరక కలయిక లేదా ఈ వైరస్ సోకిన వ్యక్తితో కలయిక ద్వారా వ్యాపిస్తుంది.

నోటి క్యాన్సర్ లక్షణాలు ఏమిటి?

నోటిలో లేదా పెదవులపై దీర్ఘకాలికంగా ఉండి నయం కాని పుండు లేదా గడ్డ

నోరు లేదా గొంతులో నిరంతర నొప్పి.

గొంతు లేదా నోటిలో తెలుపు లేదా ఎరుపు దద్దుర్లు.

మింగడానికి లేదా నమలడానికి ఇబ్బంది.

స్వరంలో మార్పు లేదా నిరంతర గొంతు నొప్పి.

నోటి నుంచి రక్తస్రావం లేదా దంతాలు వదులు అవ్వడం

మెడ లేదా దవడలో వాపు.

నోటి క్యాన్సర్ ప్రమాద నివారణకు ఏమి చేయాలంటే

పొగాకు, ధూమపానానికి పూర్తిగా దూరంగా ఉండాలి.

మద్యం అస్సలు తాగవద్దు. కొద్ది మోతాదులో తాగడం కూడా ఆరోగ్యానికి హానికరం.

సమతుల్య ఆహారం తీసుకోవాలి. ఇందులో పండ్లు, ఆకుపచ్చ కూరగాయలనుచేర్చుకోవాలి

క్రమం తప్పకుండా దంత పరీక్షలు చేయించుకోవాలి. నోటి పరిశుభ్రతను జాగ్రత్తగా చూసుకోవాలి.

వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా ఇన్ఫెక్షన్ ను నివారించండి.

చిన్నగా ఉందనుకోకండి.. వర్షకాలంలో బోడకాకరతో బోలెడు లాభాలు!

బోడ కాకరకాయ తెలియని వారు ఎవరుంటారు చెప్పండి. వీటితో కర్రీ వండితే ఉండే టేస్ట్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అయితే బోడ కాకర కర్రీతో రుచి మాత్రమే కాదండోయ్, అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంట. కాగా, వర్షాకాలంలో బోడకాకర కాయ తినడం వలన ఎలాంటి లాభాలు ఉన్నాయో ఇప్పుడు చూద్దాం.

బోడ కాకర కాయను కూరగాయల్లోనే కింగ్ అంటారు. ఎందుకంటే చికెన్, మటన్‌లో లభించనన్ని పోషకాలు ఇందులో లభిస్తాయి. అందుకే చాలా మంది బోడ కాకర కాయ తినాలని చెబుతుంటారు. మరీ ముఖ్యంగా వర్షకాలంలో ఇవి ఎక్కువగా లభిస్తుంటాయి. అయితే ఈ సీజన్‌లో బోడ కాకర తినడం వలన వైరల్ ఇన్ఫెక్షన్స్ దరి చేరవంట. ఇందులో అన్నిరకాల విటమిన్స్, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. అందుకే ప్రతి ఒక్కరూ ఈ కాకరను మీ డైట్‌లో చేర్చుకోవాలని చెబుతుంటారు.

బోడ కాకరలో శరీరానికి కావాల్సిన అనేక పోషకాలు లభిస్తాయి. విటమిన్స్,అమైనో ఆమ్లాలు, ఫ్లేవనాయిడ్స్, పోటాషియం, ఫాస్పరస్, ఇవన్నీ ఉంటాయి. అందుకే వర్షకాలంలో తప్పకుండా వీటిని తినాలంటారు. అదే విధంగా డయాబెటీస్ ఉన్న వారు వర్షాకాలంలో బోడ కాకర కాయను తినడం వల ఇది రక్తంలోని చక్కర స్థాయిలను నియంత్రిస్తుందంట. ఇందులో గ్లైసెమిక్ ఎక్కువగా ఉండటం వలన ఇది డయాబెటీస్ రోగులకు చాలా మేలు చేస్తుందంట.

అదేవిధంగా బోడకాకరలో విటమిన్ సీ పుష్కలంగా ఉంటుంది. అలాగే ఆల్కలాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్, ఫాస్పరస్ వంటివి ఎక్కువ మోతాదులో ఉంటాయి. అందు వలన బోడ కాకరను తినడం వలన క్యాన్సర్ వంటి సమస్యలు దరి చేరవంట. అంతే కాకుండా ఇది రక్త పోటు ప్రమాదాన్ని తగ్గించి, గుండె సమస్యలు రాకుండా చేస్తుందంట.

అలాగే బోడ కాకరలో విటమిన్ సి, కాల్షియం పుష్కలంగా ఉంటుంది. అందువలన ఇది ఎముకల బలానికి చాలా మంచిది. అలాగే దీనిని వర్షాకాలంలో తినడం వలన వైరల్ ఇన్ఫెక్షన్స్, జలుబు, దగ్గు , వైరల్ ఫీవర్స్ నుంచి రక్షణ కలిపిస్తుందంట. అంతే కాకుండా బోడ కాకరలో ఎక్కువ మోతాదులో పొటాషియం ఉండటం వలన ఇది రక్తపోటు సమస్యతో బాధపడే వారికి మంచి ఔషధం అంటున్నారు ఆరోగ్య నిపుణులు.

బరువు తగ్గాలి అనుకునే వారికి కూడా బోడ కాకర చాలా మంచిదంట. దీనిని ప్రతి రోజూ తినడం వలన ఇది బరువును నియంత్రిస్తుందంట. ఎందుకంటే? బోడ కాకరలో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. అందువలన దీనిని ప్రతి తీరోజూ తీసుకుంటే, ఇది కడుపు నిండిన భావన కలిగి అధిక ఆకలిని నియంత్రిస్తుంది. జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది.

ఇవి ట్యాబ్లెట్స్ కాదు.. ప్రాణాలు తీసే కిల్లర్స్..

చీటీకిమాటికి వేసుకుంటే ఇక అంతే

ఆరోగ్య నిపుణులు మందులను ఎక్కువగా, వైద్యులను సంప్రదించకుండా వాడమని ఎవరూ సిఫారసు చేయరు. కానీ ఇప్పటికీ ప్రజలు స్వీట్లలా నొప్పి నివారణ మందులను తీసుకుంటున్నారు. అయితే ఇది మీ కాలేయాన్ని దెబ్బతీస్తుందని.. క్రమంగా శరీరం మొత్తం ప్రభావితం అవుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొన్నిసార్లు శరీరంలోని ఏ భాగంలోనైనా నొప్పి రావడం సాధారణం.. కొంత సమయం తర్వాత అది దానంతట అదే నయమవుతుంది. ఎందుకంటే ఈ నొప్పి సాధారణంగా తప్పుడు నిద్ర భంగిమ, ఆహారపు అలవాట్లు, జీవనశైలి అలవాట్లు, ఒత్తిడి వంటి వాటి వల్ల వస్తుంది. కానీ నేటి కాలంలో ప్రజలు తలనొప్పి, ఋతు నొప్పి లేదా చిన్న శరీర నొప్పి వచ్చినప్పుడు వెంటనే మందుల దుకాణం నుంచి నొప్పి నివారణ (పెయిన్ కిల్లర్ ట్యాబ్లెట్స్) మందులు కొని వెంటనే వేసుకుంటారు.. కానీ ఈ అలవాటు క్రమంగా మీ కాలేయాన్ని దెబ్బతీస్తుందని మీకు తెలుసా..? అవును పెయిన్ కిల్లర్స్.. ప్రాణాలు తీసే కిల్లర్స్ అని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాస్కులర్ సర్జన్ వెరికోస్ వెయిన్స్ స్పెషలిస్ట్ డాక్టర్ సుమిత్ కపాడియా తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో పెయిన్ కిల్లర్స్ ప్రమాదం గురించి హెచ్చరించారు. నొప్పి నివారణ మాత్ర క్రమంగా అలవాటుగా మారినప్పుడు, కాలేయం దానికి మూల్యం చెల్లించాల్సి ఉంటుందని నిపుణులు అంటున్నారు. కానీ మీ కాలేయం పూర్తిగా దెబ్బతినే వరకు ఎలాంటి హెచ్చరికలు ఇవ్వదు.. అది ఆగిపోయే వరకు నిశ్శబ్దంగా పనిచేస్తుంది. అటువంటి పరిస్థితిలో, నొప్పి నివారణ మందులు మీ కాలేయాన్ని నెమ్మదిగా ఎలా దెబ్బతీస్తాయో, అది కూడా ఎటువంటి లక్షణాలు లేకుండా.. ఎలా హాని తలపెడతాయి.. అనే విషయాలను తెలుసుకోండి..

కాలేయానికి సైలెంట్ కిల్లర్ 'పెయిన్ కిల్లర్ మాత్రలు'.. ఎందుకంటే..

మీరు సూచించిన మోతాదు కంటే కొంచెం ఎక్కువ మందు తీసుకుంటే.. అది కాలేయానికి చాలా హానికరం. ముఖ్యంగా పారాసెటమాల్ అధిక మోతాదు మీ కాలేయానికి ప్రమాదకరం. క్రమం తప్పకుండా నొప్పి నివారణ మందులు తీసుకోవడం వల్ల కాలేయ ఎంజైమ్‌లు పెరిగే ప్రమాదం పెరుగుతుంది. దీనివల్ల లక్షణాలు లేకపోయినా కాలేయం దెబ్బతింటుంది. ఇబుప్రోఫెన్ వంటి లు కాలేయ వాపును పెంచుతాయి.. కొవ్వు కాలేయాన్ని (ఫ్యాటీ లివర్) మరింత దిగజార్చుతాయి.. దీని ఫలితంగా కాలేయ వైఫల్యం, మార్పిడి జరగవచ్చు. ఆల్కహాల్ తాగిన తర్వాత పెయిన్ కిల్లర్ (నొప్పి నివారిణి) తీసుకుంటే, ఇది సాధారణంగా హ్యాంగోవర్ వల్ల వచ్చే తలనొప్పికి ఉపయోగించబడుతుంది. ఇది మీకు రిలాక్స్‌గా అనిపించవచ్చు కానీ ఇది కాలేయానికి విషపూరిత కలయిక..

వైద్యుడి సలహా లేకుండా ఎక్కువ కాలం మందు తీసుకుంటే, కాలేయం శాశ్వతంగా దెబ్బతింటుంది.

మందులు కాలేయానికి హాని కలిగించకుండా ఉండాలంటే ఏమి చేయాలి?

నిజంగా అవసరమైనప్పుడు మాత్రమే ఔషధం తీసుకోండి

సూచించిన మొత్తం కంటే ఎక్కువ మోతాదును ఎప్పుడూ తీసుకోకండి

పదే పదే తీసుకుంటుంటే వైద్యుడిని సంప్రదించండి.

ముఖం లేదా చెట్టు ఈ చిత్రంలో మీరు చూసిందే మీ వ్యక్తిత్వం..తార్కిక వ్యక్తా లేదా భావోద్వేగ వ్యక్తా తెలుసుకోండి..

ఆప్టికల్ ఇల్యూషన్ చిత్రాలు మెదడుకు పని కల్పించే, తెలివితేటలను పరీక్షించే సరదా ఆట మాత్రమే కాదు. మన వ్యక్తిత్వాన్ని వెల్లడించే ఒక రకమైన వ్యక్తిత్వ పరీక్ష కూడా. ఆప్టికల్ ఇల్యూషన్ పర్సనాలిటీ టెస్ట్‌కు సంబంధించిన అనేక చిత్రాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ప్రసుత్తం వైరల్ అవుతున్న ఒక చిత్రం ఇక్కడ ఉంది. ఈ చిత్రంలో మీరు ముఖం లేదా చెట్టును చూస్తున్నారో దాని ఆధారంగా మీరు భావోద్వేగానికి లోనయ్యే వ్యక్తి కాదా అనేది తెలుసుకోండి.. సంఖ్యాశాస్త్రం, జ్యోతిష్యం మాత్రమే కాదు ఆప్టికల్ ఇల్యూషన్ పిక్చర్స్, సాముద్రిక శాస్త్రం, ముక్కు ఆకారం, పాదాల ఆకారం, శరీర ఆకారం వంటి వివిధ వ్యక్తిత్వ పరీక్షలు కూడా మనిషి జీవితాన్ని, రహస్య వ్యక్తిత్వాన్ని అర్థం చేసుకోవడానికి మీకు సహాయపడతాయి. మీరు కూడా అలాంటి వ్యక్తిత్వ పరీక్షల ద్వారా అంతర్ముఖత్వం, బహిర్ముఖత్వం, కోపం, ప్రశాంతత మొదలైన మీ రహస్య లక్షణాలను తెలుసుకోవచ్చు. అదేవిధంగా నేటి వ్యక్తిత్వ పరీక్షలో భాగంగా వైరల్ అవుతున్న ఆప్టికల్ ఇల్యూషన్ పిక్చర్ ఆధారం మీరు ఎటువంటి వారో తెలుసుకోవచ్చు. ఇందులో చెట్టు లేదా ముఖం ఆధారంగా మీరు సహజమైన వ్యక్తినా లేదా భావోద్వేగ వ్యక్తినా అనేది తెలుసుకోండి.. ఈ చిత్రం మీ గురించి మీకు తెలియజేస్తుంది వైరల్‌గా మారిన ఈ ప్రత్యేకమైన ఆప్టికల్ ఇల్యూషన్ ఫోటోలో రెండు అంశాలు ఉన్నాయి. అందులో ఒక చెట్టు, ఒకటి మనిషి ముఖం. మీరు ఈ చిత్రంలో మొదట దేనిని చూస్తారో అదే మీ వ్యక్త్విత్వం.. అంటే మీరు మొదట చూసిన చిత్రం ద్వారా మీరు తార్కిక వ్యక్తినా లేదా భావోద్వేగ వ్యక్తినా అనేది తెలియజేస్తుంది.

చెట్టు: ఈ చిత్రంలో మీరు మొదట చెట్టును చూసినట్లయితే.. మీరు ప్రతి చిన్న విషయంపైన శ్రద్ధ చూపే వ్యక్తి. అంతేకాదు మీరు వాస్తవంలో జీవించే తార్కిక వ్యక్తి అని అర్థం. మీరు భావోద్వేగాల కంటే వాస్తవాలకు ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తారు. ఈ మనస్తత్వం సాంకేతిక, విశ్లేషణాత్మక, ఆచరణాత్మక వాతావరణాలలో బాగా పనిచేయడానికి మీకు సహాయపడుతుంది. వీరు అన్ని విషయాలలో సత్యానికి విలువ ఇస్తారు. మీరు చెప్పే హేతుబద్ధమైన సలహా కారణంగా ఇతరుల దృష్టిలో నమ్మదగిన వ్యక్తిగా కనిపిస్తారు.

ముఖం: ఈ ప్రత్యేకమైన ఆప్టికల్ భ్రమ చిత్రంలో మీరు మొదట ఒక ముఖాన్ని చూస్తే.. మీరు భావోద్వేగ వ్యక్తి అని అర్థం. వీరు ఇతరుల భావాలకు విలువ ఇస్తారు. వీరు సమస్యలను ఎలా పరిష్కరిస్తారో, ఆలోచనలను ఎలా కమ్యూనికేట్ చేస్తారో లేదా ఇతరులను ఎలా అర్థం చేసుకుంటారో అనే విషయంపై సృజనాత్మకత ప్రధాన పాత్ర పోషిస్తుంది. వీరు ఇతరులను ప్రేమిస్తారు. సానుభూతితో అర్థం చేసుకుంటారు. ఇతరుల భావాలకు విలువ ఇస్తారు. వీరు చాలా సున్నితమైన మనస్కులు.

హైదరాబాదీలకు గుడ్ న్యూస్..

నైట్ సఫారీ మళ్లీ షురూ!

హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్ సందర్శకులకు సరికొత్త అనుభూతిని అందించేందుకు సిద్ధమైంది. కేంద్ర జూ అథారిటీ అఫ్ ఇండియా జూలలో నైట్ సఫారీ (రాత్రి పూట సఫారీ)పై గతంలో విధించిన నిషేధాన్ని ఎత్తివేయడంతో, హైదరాబాద్ జూలో కూడా దీన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ ప్రాజెక్ట్ ఇంకా ప్రాథమిక దశలో ఉన్నప్పటికీ, త్వరలోనే ఇది అందుబాటులోకి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్ సందర్శకులకు ఒక కొత్త అనుభవాన్ని అందించబోతోంది. కేంద్ర జూ అథారిటీ అఫ్ ఇండియా జూలలో నైట్ సఫారీ (రాత్రి పూట సఫారీ) పై నిషేధాన్ని ఎత్తివేయడంతో, హైదరాబాద్ జూలో కూడా దీన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ఇంకా ప్రాథమిక దశలో ఉంది, కానీ త్వరలోనే ఇది అందుబాటులోకి వస్తుందని అంచనా వేస్తున్నారు.

వివరాలివే..

ప్రారంభం: ఈ నైట్ సఫారీ వచ్చే ఏడాదిలోగా అందుబాటులోకి వస్తుందని భావిస్తున్నారు. సమయం: రాత్రి 6:00 గంటల నుండి రాత్రి 11:00 గంటల **వరకు ప్రత్యేకత:** రాత్రిపూట చురుకుగా ఉండే జంతువులను (నిశాచర జాతులు) ఈ సఫారీలో చూడవచ్చు.

నెహ్రూ జూ పార్క్ గురించి

హైదరాబాద్‌లోని బహదూర్‌పురా దగ్గర మిర్ ఆలం ట్యాంక్ పక్కన నెహ్రూ జూ పార్క్ ఉంది. దీనిని 1963 అక్టోబర్ 6న ప్రారంభించారు. దీని నిర్మాణం 1959 అక్టోబర్ 26న మొదలై నాలుగు సంవత్సరాలు పట్టింది. ఈ జూ పార్క్ 200 సంవత్సరాల క్రితం 24 తోరణాలతో నిర్మించిన మిర్ ఆలం ట్యాంక్ బండ్ పక్కన ఉంది.

ఏమేం ఉన్నాయంటే..

హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో మొత్తం 2,240 జంతువులు నివసిస్తున్నాయి. వీటిలో 55 జాతులకు చెందిన 664 క్షీరదాలు, 97 జాతుల నుండి 1,227 పక్షులు, 38 జాతుల 341 సరీసృపాలు, 2 జాతులకు చెందిన 8 ఉభయచరాలు ఉన్నాయి. ఈ జూ సహజ వాతావరణం నివాస, వలస పక్షులను కూడా ఆకర్షిస్తుంది. నైట్ సఫారీ ప్రారంభం జంతుప్రేమికులకు, సందర్శకులకు ఒక ప్రత్యేక అనుభూతిని అందిస్తుందని ఆశిస్తున్నారు.

డయాబెటిస్‌కు క్యారెట్లు

నారింజ రంగులో ఉండే క్యారెట్లను వండుకోవడమే కాదు, పచ్చివిగానే కరకరా నమిలేస్తాం. వీటివల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయనేది తెలిసిన విషయమే. అయితే, క్యారెట్లు మధుమేహానికి మందుగా కూడా పనికిరావచ్చు అంటున్నది ఓ తాజా అధ్యయనం. యూనివర్సిటీ ఆఫ్ సదరన్ డెన్మార్క్‌కు చెందిన పరిశోధకులు ఈ అధ్యయనం జరిపారు. క్యారెట్లలో ఉండే ఓ రెండు పదార్థాలు పొట్టలో ఉండే బ్యాక్టీరియాను పెంపొందించడంలో కీలకంగా వ్యవహరిస్తాయని వాళ్లు కనుగొన్నారు. క్యారెట్లు రక్తంలో చక్కెర స్థాయులను క్రమబద్ధీకరించడంలో దోహదపడతాయని వెల్లడించారు. జంతువులు, ఎలుకల మీద ఈ అధ్యయనం నిర్వహించారు. ఇందులో క్యారెట్లు తిన్నవాటి పొట్టలో మంచి బ్యాక్టీరియా పెరిగిందని తేలింది. మనుషుల మీద ఇంకా అధ్యయనం నిర్వహించాల్సి ఉంది. ముందుముందు మధుమేహానికి క్యారెట్లు ఖర్చులేని చికిత్సగా పనికిరావచ్చుని వాళ్లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

పతంజలి బిగ్ అప్‌డేట్..
ఆ రోజే మొదటి త్రైమాసిక ఫలితాల విడుదల



పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ తన మొదటి త్రైమాసిక ఫలితాల ప్రకటనకు సంబంధించి కీలక అప్‌డేట్ ఇచ్చింది. మొదటి త్రైమాసిక ఆర్థిక ఫలితాలను ఆగస్టు 14న విడుదల 2025న విడుదల చేస్తుందని తెలిపింది. ఆగస్టు 14న ఆర్థిక ఫలితాలు ప్రకటించిన తర్వాత 48 గంటల పాటు ట్రేడింగ్ విండో క్లోజ్ కానుంది. బాబా రామ్‌దేవ్ పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ 30 జూన్ 2025తో ముగిసిన త్రైమాసిక ఫలితాల ప్రకటనకు సంబంధించి బిగ్ అప్‌డేట్ ఇచ్చింది. కంపెనీ తన మొదటి త్రైమాసిక ఆర్థిక ఫలితాలను ఆగస్టు 14న విడుదల 2025న విడుదల చేస్తుందని తెలిపింది. ఆగస్టు 14న డైరెక్టర్ల బోర్డు సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో మొదటి త్రైమాసిక ఆర్థిక ఫలితాలను చర్చించి ఆమోదించడం జరుగుతుందని స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు కంపెనీ తెలిపింది.

ఫలితాల తర్వాత ట్రేడింగ్ విండో క్లోజ్

ఆగస్టు 14న ఆర్థిక ఫలితాలు ప్రకటించిన తర్వాత 48 గంటల పాటు ట్రేడింగ్ విండో క్లోజ్ కానుంది. అంటే ఈ సమయంలో కంపెనీతో సంబంధం ఉన్న ఏ ఇన్‌సైడర్ షేర్లను కొనుగోలు చేయలేరు లేదా విక్రయించలేరు. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఇన్‌సైడర్ ట్రేడింగ్ నిబంధనల ప్రకారం ఈ క్లోజింగ్ అమల్లో ఉండనుంది.

వాటాదారులకు బోనస్ షేర్లు

పతంజలి ఫుడ్స్ తన పెట్టుబడిదారులకు బోనస్ షేర్లను ఇవ్వబోతోంది. 2:1 బోనస్ షేర్లను జారీ చేయాలనే ప్రతిపాదనను తమ బోర్డు ఆమోదించిందని కంపెనీ జూలై 17న ప్రకటించింది. కంపెనీలో 1శాతం వాటా ఉంటే, అదనంగా 2షేర్లు ఉచితంగా లభిస్తాయి. అయితే, బోనస్ షేర్లకు రికార్డు డేట్‌ను ఇంకా ప్రకటించబడలేదు.

4లో అదిరే లాభాలు

మార్చి త్రైమాసికంలో పతంజలి ఫుడ్స్ మంచి ఫలితాలను నమోదు చేసింది. కంపెనీ ఏకీకృత నికర లాభం గతేడాది ఇదే కాలంలో రూ. 206.3 కోట్లు ఉంటే ఈ సారి రూ. 358.5 కోట్లకు చేరుకుంది. కంపెనీ ఆదాయం 17.8% పెరిగి రూ. 9,692.2 కోట్లకు చేరుకుంది. కంపెనీ కూడా అద్భుతంగా ఉంది. గతేడాది ఇదే సమయంలో రూ. 376.5 కోట్లు ఉండగా.. రూ. 37.1% పెరిగి రూ. 516.2 కోట్లకు చేరుకుంది. మెరుగైన వ్యయ నియంత్రణ, పెరుగుతున్న స్కేల్ కారణంగా, కంపెనీ నిర్వహణ మార్జిన్ కూడా 4.6% నుండి 5.3శాతానికి పెరిగింది.

జియో యూజర్లకు గుడ్‌న్యూస్..
రూ.51లకే 5% డేటా.. నెలరోజుల వ్యాలిడిటీ!

డేటా ప్రయోజనాన్ని కూడా అందిస్తుంది. ఈ ప్లాన్ ఇతర ప్రయోజనాల్లో జియోటీవీ, జియోఏఐక్లౌడ్‌లకు యాక్సెస్ ఉన్నాయి. హై స్పీడ్ డేటా పరిమితి పూర్తయిన తర్వాత ఇంటర్నెట్ వేగం 64%కి పడిపోతుందని గమనించాలి. అలాగే..జియో తన కస్టమర్ల కోసం ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తూనే ఉంది. దేశంలో మొట్టమొదటి టెలికాం నెట్‌వర్క్ ప్రొవైడర్‌గా జియో అటువంటి ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. ఇది కేవలం రూ. 51 చెల్లించడం ద్వారా వినియోగదారులకు అపరిమిత 5% డేటా ప్రయోజనాన్ని అందిస్తుంది. జియో 5% నెట్‌వర్క్ కవర్ ప్రాంతంలో నివసించే, 5% స్మార్ట్‌ఫోన్‌లను ఉపయోగించే వినియోగదారులకు ఈ ఆఫర్ ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది. మీరు జియో కస్టమర్ అయితే అపరిమిత 5% డేటా చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

జియో రూ.51 ప్లాన్ ప్రయోజనాలు

జియో అధికారిక వెబ్‌సైట్ ప్రకారం.. జియో రూ.51 ప్లాన్ వినియోగదారులకు డేటాను అందించడానికి ప్రత్యేకంగా రూపొందించారు. ఈ ప్లాన్ 3%హై స్పీడ్ 4 డేటాతో పాటు అపరిమిత 5% డేటాను అందిస్తుంది. ఈ ప్లాన్ చెల్లుబాటు ప్రత్యేకంగా 1.5% రోజువారీ డేటాతో కూడిన ప్లాన్‌కు వర్తిస్తుంది. ఇది 1 నెల వరకు చెల్లుతుంది. ఈ డేటా ప్లాన్‌ను ఈ కొనసాగుతున్న యాక్టివ్ ప్లాన్‌లతో కలపడం ద్వారా వినియోగదారులు అపరిమిత 5 డేటాను పొందవచ్చు. దీనితో పాటు జియో రూ.101, రూ.151 ప్లాన్‌ల సబ్‌స్క్రైబర్‌లకు అపరిమిత 5%+% డేటా కూడా అందించనుంది.

జియో రూ.101 ప్లాన్ 6% హై స్పీడ్ డేటాతో అపరిమిత 5% ప్రయోజనాలను అందిస్తుంది. ఈ ప్లాన్ అన్ని రోజువారీ 1% డేటా ప్లాన్‌లకు చెల్లుతుంది. అదే సమయంలో రోజువారీ 1.5% డేటా ప్లాన్‌తో ఇది 2 నెలల చెల్లుబాటుతో చెల్లుతుంది. 4 హై స్పీడ్ డేటా పరిమితి అయిపోయిన తర్వాత, ఇంటర్నెట్ వేగం 64 %ఖఎజూం%కి పడిపోతుంది. జియో రూ.151 ప్లాన్ 9%+దీ% హై స్పీడ్ డేటాతో అపరిమిత 5% ప్రయోజనాలను అందిస్తుంది. ఈ ప్లాన్ 2 నెలల చెల్లుబాటుతో రోజువారీ 1.5% డేటాతో కూడిన ప్లాన్‌తో చెల్లుతుంది. 4% హై స్పీడ్ డేటా పరిమితి అయిపోయిన తర్వాత ఇంటర్నెట్ వేగం 64 %ఖఎజూం%కి పడిపోతుంది. జియో గత నెలలో రూ.198 ఖరీదు చేసే చౌకైన 5% ప్రీపెయిడ్ ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. జియో రూ.198 ప్రీపెయిడ్ ప్లాన్‌లో అపరిమిత వాయిస్ కాలింగ్ అందిస్తుంది. ఈ ప్లాన్‌లో రోజువారీ 2 డేటా సౌకర్యం అందుబాటులో ఉంది. ఈ ప్లాన్ రోజుకు 100 ప్రయోజనాన్ని అందిస్తుంది. ఈ ప్లాన్ 14 రోజుల పాటు ఉంటుంది. ఈ ప్లాన్ అపరిమిత 5% డేటా ప్రయోజనాన్ని కూడా అందిస్తుంది. ఈ ప్లాన్ ఇతర ప్రయోజనాల్లో జియోటీవీ, జియోఏఐక్లౌడ్‌లకు యాక్సెస్ ఉన్నాయి. హై స్పీడ్ డేటా పరిమితి పూర్తయిన తర్వాత ఇంటర్నెట్ వేగం 64%కి పడిపోతుందని గమనించాలి.

సడెన్‌గా మీ అకౌంట్‌లో రూ.కోటి జమయితే ఏం
చేయాలో తెలుసా..? లేదంటే చిక్కుల్లో పడతారు సుమా..

అకస్మాత్తుగా మీ ఖాతాలోకి కోట్ల రూపాయలు వస్తే.. మీరేం చేస్తారు. ఖర్చు చేస్తారా..? అలా చేస్తే చిక్కుల్లో పడినట్లే. డిజిటల్ యుగంలో, ప్రతి లావాదేవీ ట్రాక్ చేయబడుతుంది. అటువంటి పరిస్థితిలో డబ్బును వేరే అకౌంట్లకు ట్రాన్స్‌ఫర్ చేస్తే దర్యాప్తు సంస్థలు దానిని సులభంగా ట్రాక్ చేయగలవు. ఒక్కోసారి ఊహించని సంఘటనలు జరుగుతుంటాయి. వాటిని చూసి మనమే ఆశ్చర్యపోతాం.. ఉన్నట్లుండి బ్యాంక్ అకౌంట్‌లో కోట్లు జమ అవుతాయి. ఎక్కడి నుంచి వచ్చాయో కూడా మనకు తెలియవు. ఇప్పటికే ఇటువంటి ఘటనలు చాలా సార్లు విని ఉండొచ్చు. తాజాగా ఉత్తరప్రదేశ్‌లో ఇటువంటి ఘటనే జరిగింది. గ్రేటర్ నోయిడాలోని డంకౌర్‌లో మరణించిన ఒక మహిళ ఖాతాలోకి కోట్ల రూపాయలు డిపాజిట్ అయిన ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఒకవేళ మీకే ఇలా అకౌంట్‌లో ఉన్నట్టుండి కోట్ల డబ్బు డిపాజిట్ అయితే మీరు ఏం చేస్తారు. ఆ అకౌంట్ నుంచి డబ్బు ఖాళీ చేస్తారా..? ఒకవేళ మీరు అలా చేస్తే చిక్కుల్లో పడినట్లే.. అలా చేయడం వల్ల మీరు చట్టపరమైన ఇబ్బందుల్లో పడవచ్చు.. చివరకు జైలుకు కడా వెళ్లాల్సి రావచ్చు. నేటి డిజిటల్ యుగంలో ప్రతి లావాదేవీ రికార్డ్ అయి ఉంటుంది. అటువంటి పరిస్థితిలో మీ అకౌంట్‌లో పడ్డ అమౌంట్‌ను ఖర్చు చేస్తే దర్యాప్తు సంస్థలు దానిని సులభంగా ట్రాక్ చేయగలవు. అందుకే అలా డబ్బు పడిన వెంటనే ఫిర్యాదు చేయాలి. మీ బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్‌లోని హెల్ప్ విభాగానికి వెళ్లి ఫిర్యాదు చేయండి. మీ ఫిర్యాదులో లావాదేవీ %×ణ%ని చేర్చడం మర్చిపోవద్దు. లేదా మీరు నేరుగా బ్యాంకుకు వెళ్లి ఫిర్యాదు చేయవచ్చు.

ఆర్బీఐ పోర్టల్‌లో ఫిర్యాదు ..

అదే సమయంలో చట్టపరమైన చిక్కుల్లో పడొద్దని అనుకుంటే ఆర్బీఐ అధికారిక వెబ్‌సైట్ కి వెళ్లి "ఫిర్యాదును సమర్పించు"పై క్లిక్ చేసి కంప్లైంట్‌ను ఫైల్ చేయండి. ఫిర్యాదు దాఖలు చేసిన తర్వాత.. మీకు ఫిర్యాదు రిఫరెన్స్ నంబర్ వస్తుంది. దానిని మిస్ చేయకుండా దగ్గర ఉంచుకోవాలి. భవిష్యత్తులో ఏదైన దర్యాప్తు జరిగినప్పుడు మీకు అది ఎంతో ఉపయోగపడుతుంది.

పాస్‌వర్డ్‌లను మార్చండి

కొన్ని సార్లు డబ్బు జమ చేసి అకౌంట్‌ను హ్యాక్ చేసే అవకాశం ఉంటుంది. అలాంటి సందర్భంలో సడెన్‌గా డబ్బు మీ అకౌంట్‌లో పడితే.. మీ అన్ని బ్యాంకింగ్ యాప్‌లు, నెట్ బ్యాంకింగ్, యూపీఐ యొక్క పాస్‌వర్డ్‌లను మార్చండి. దీంతో పాటు ఫ్యాక్టర్ సెక్యూరిటీ ఫీచర్‌ను ఆన్ చేయండి.లా చేయడం ద్వారా, మీ ఖాతాలో దేనినైనా హ్యాక్ చేసే ప్రయత్నం జరిగితే.. అది విఫలమవుతుంది.

మేక్ ఇన్ ఇండియా ఉత్పత్తులకు పట్టంగట్టిన భారతీయులు..
రాఖీ సందర్భంగా 17 వేల కోట్ల వ్యాపారం జరుగుతుందని అంచనా

రాఖీ పండగ వస్తుందంటే చాలు నెల రోజుల ముందు నుంచే మార్కెట్ లో సందడి మొదలవుతుంది. తోబుట్టువులు ఆనందంగా జరుపుకునే పండగ. ఈ సంవత్సరం రాఖీ పండుగ ఆగస్టు 9న జరుపుకోనున్నారు. ఇప్పటికే సోదరీమణులు రాఖీ కట్టేందుకు రెడీ అవుతున్నారు. అయితే ఈ ఏడాది రాఖీ పండగ కేవలం సాంప్రదాయ పండుగగా మాత్రమే కాదు.. పెద్ద వ్యాపారాన్ని జరిపిన పండగగా నిలిచిందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ వెల్లడించింది. సోదరులు , సోదరీమణులు ప్రేమతో జరుపుకునే అతిపెద్ద పండుగ రాఖీకి కేవలం ఒక్కరోజు మాత్రమే మిగిలి ఉంది. ఈ నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీ నుంచి గల్లీ వరకూ మార్కెట్లలో షాపింగ్ చేయడానికి జనం భారీగా తరలివస్తున్నారు. మన దేశంలో వ్యాపారుల సంస్థ అయిన కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ ఈ పండుగకు సంబంధించి ఒక అంచనా వేసింది. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా రాఖీ పండగ సందర్భంగా జరిగిన వ్యాపారం దాదాపు రూ.17,000 కోట్లు ఉంటుందని అంచనా వేసింది. దీనితో పాటు స్వీట్లు, పండ్లు, బహుమతుల కోసం దాదాపు రూ.4,000 కోట్లు ఖర్చు చేస్తున్నారని అంచనా. ఈసారి మార్కెట్లో లభించే రాఖీలు చాలా ప్రత్యేకంగా ఉన్నాయి. రాఖీలలో కూడా అనేక కొత్త డిజైన్లు, థీమ్‌లు కనిపిస్తున్నాయి.

మార్కెట్లలో కనిపించే స్వావలంబన

ప్రత్యేకత ఏమిటంటే ఈసారి చైనాలో తయారు చేసిన రాఖీ లేదా పండుగ వస్తువులు మార్కెట్లో అస్సలు అందుబాటులో లేవు. ఈ సంవత్సరం రాఖీ పండుగ అన్నదమ్ముల, అక్కాచెల్లెల ప్రేమకు మాత్రమే కాదు, దేశభక్తి, స్వావలంబన భారతదేశం స్ఫూర్తిని కూడా కలిగి ఉంది. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా దేశ సైన్యం తన ధైర్యాన్ని ప్రదర్శించింది. క్విట్ ఇండియా ఉద్యమం కూడా ఆగస్టు 9న జరుపుకుంటారు. ఈ ఏడాది రాఖీ పండుగ కూడా అదే రోజున జరుపుకోనున్నారు. అందువల్ల ఈసారి రాఖీ పట్ల మార్కెట్లలో భిన్నమైన ఉత్సాహం, దేశభక్తి భావన కనిపిస్తుంది. ఈసారి రాఖీ దేశభక్తికి, సోదర సోదరీమణుల ప్రేమకు ప్రతీకగా ఉంటుందని చాందినీ చౌక్ ఎంపీ, అఖిల భారత వర్తకుల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ఖండేల్వాల్ అన్నారు. ముఖ్యంగా సైనికులకు అంకితం చేసిన రాఖీలకు డిమాండ్ కూడా బాగా పెరిగింది. ప్రతి నగరంలో సైనికులకు రాఖీ కట్టి వారిని సత్కరిస్తున్నారు.

రాఖీలో కొత్త డిజైన్లు, థీమ్‌లు హిట్

ఈసారి మార్కెట్లో అనేక కొత్త , ప్రత్యేకమైన డిజైన్ రాఖీలు కనిపిస్తున్నాయి. సాంప్రదాయ రాఖీలతో పాటు, వోకల్ ఫర్ లోకల్, డిజిటల్ రాఖీ, మోదీ రాఖీ, ఆత్మనిర్భర్ భారత్ రాఖీ, జై హింద్ రాఖీ, వందేమాతరం రాఖీ వంటి అనేక థీమ్ ఆధారిత రాఖీలు బాగా అమ్ముడవుతున్నాయి. దీనితో పాటు పర్యావరణం పట్ల అవగాహన కారణంగా పర్యావరణ అనుకూల రాఖీల పట్ల క్రేజ్ కూడా పెరిగింది. నేల, విత్తనాలు, ఖాదీ, వెదురు, పత్తి వంటి సహజ వస్తువులతో తయారు చేసిన రాఖీలను ప్రజలు ఇష్టపడుతున్నారని చెప్పారు.

వివిధ సంస్కృతులు, కళలకు సంబంధించిన రాఖీలు

ఈసారి దేశంలోని వివిధ సంస్కృతులు,యు కళలు కూడా రాఖీలలో చోటు సంపాదించాయి. ఉదాహరణకు ఛత్తీస్‌గఢ్ నుంచి కోసా రాఖీ, కోల్‌కతా నుంచి జనపనార రాఖీ, ముంబై నుంచి సిల్క్ రాఖీ, నాగ్‌పూర్ నుంచి ఖాదీ రాఖీ, జైపూర్ నుంచి సంగనేరి రాఖీ, పూణే నుంచి సీడ్ రాఖీ, జార్ఖండ్ నుంచి వెదురు రాఖీ, అస్సాం నుంచి టీ లీఫ్ రాఖీ, బీహార్ నుంచి మధుబని రాఖీలు బాగా ప్రాచుర్యం పొందుతున్నాయి. ఈ రాఖీలు అందంగా కనిపించడమే కాదు స్థానిక మహిళా వ్యవస్థాపకులు, స్వయం సహాయక బృందాలు, చేతివృత్తులవారికి కూడా సహాయపడతాయని ప్రవీణ్ ఖండేల్వాల్ అన్నారు. ఇది మహిళా సాధికారత, స్థానిక పరిశ్రమను ప్రోత్సహించడానికి మంచి మార్గంగా మారుతోందని చెప్పారు. ఇప్పుడు భారతీయ వినియోగదారులు గర్వంగా, ఆత్మగౌరవంతో పండుగలను జరుపుకోవడం ప్రారంభించారు. దేశ ప్రజలు మేక్ ఇన్ ఇండియా ఉత్పత్తులను ఇష్టపడుతున్నారు. నా దేశం ఇక్కడ తయారు అయ్యే వస్తువులనే ఉపయోగించాలంటే భావన ప్రతి ఇంటికి చేరుకుంటోందని చెప్పారు.

పెరుగుతున్న బంగారం ధర.. తులం ఎంత అంటే?



బంగారం కొనుగోలు చేయాలని ఎవరు అనుకోరు, మహిళలు ఎక్కువగా ఇష్టపడేది బంగారమే. అందుకే వీరు ఎక్కువగా గోల్డ్ కొనుగోలు చేయాలి అనుకుంటారు. ఇక ఏ చిన్న శుభకార్యం అయినా బంగారం తప్పనిసరి. ప్రస్తుతం శ్రావణ మాసం కావడంతో ఈ మాసంలో పెళ్లిలు, శుభకార్యాలు చాలా ఉంటాయి. దీంతో చాలా మంది గోల్డ్ కొనుగోలు చేయాలి అనుకుంటారు. కానీ గోల్డ్ కొనుగోలు చేసే వారికి ఇది షాకింగ్ న్యూస్ అనే చెప్పాలి. ఎందుకంటే నేడు గోల్డ్ ధర స్వల్పంగా పెరిగింది.బంగారం కొనుగోలు చేయాలని ఎవరు అనుకోరు, మహిళలు ఎక్కువగా ఇష్టపడేది బంగారమే. అందుకే వీరు ఎక్కువగా గోల్డ్ కొనుగోలు చేయాలి అనుకుంటారు. ఇక ఏ చిన్న శుభకార్యం అయినా బంగారం తప్పనిసరి. ప్రస్తుతం శ్రావణ మాసం కావడంతో ఈ మాసంలో పెళ్లిలు, శుభకార్యాలు చాలా ఉంటాయి. దీంతో చాలా మంది గోల్డ్ కొనుగోలు చేయాలి అనుకుంటారు. కానీ గోల్డ్ కొనుగోలు చేసే వారికి ఇది షాకింగ్ న్యూస్ అనే చెప్పాలి. ఎందుకంటే నేడు గోల్డ్ ధర స్వల్పంగా పెరిగింది.బంగారం ధరలు అనేవి రోజు రోజుకు పెరుగుతూ సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. మన దేశంలో బంగారానికి ఉన్న డిమాండ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. చాలా మంది ఎక్కువగా కొనడానికి ఇష్టపడే దాంట్లో బంగారం ఒకటి ముందుంటుంది. కానీ ప్రస్తుతం గోల్డ్ రేట్స్ అనేవి ఆకాశాన్నంటుతున్నాయి. రోజు రోజుకు ధరలు పెరుగుతూ సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇప్పటికే గోల్డ్ రేట్స్ లక్షమార్క్ దాటిన విషయం తెలిసిందే. కాగా, నేడు శుక్ర వారం అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. ఆగస్టు 8, 2025న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,02,560 గా ఉండగా,22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.94,010గా ఉంది.ఆగస్టు 07, 2025 శు(క్ర)వారం (నిన్న)24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,02,550గా ఉండగా,నేడు రూ.10 పెరగడంతో గోల్డ్ రేట్ రూ.102,560గా ఉంది ప్రముఖ నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే.. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,02,560ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.94,010 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,27,000లుగా ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,02,560 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.94,010లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,20,000 లుగా ఉంది.వరంగల్ జిల్లాలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,02,560, 22 క్యారెట్ల ధర 94,010లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,27,000లుగా ఉంది.

లోన్ పూర్తిగా కట్టేసినా.. మీ సిబిల్ స్కోర్ పెరగలేదా?
అయితే ఇలా తప్పకుండా చేయండి!

రుణం పూర్తిగా చెల్లించినా, క్రెడిట్ స్కోర్‌లో వెంటనే మార్పు కనిపించకపోవచ్చు. రుణదాతల నుండి క్రెడిట్ బ్యూరోలకు సమాచారం నవీకరణకు సమయం పడుతుంది. లోన్ క్లోజర్ డాక్యుమెంట్స్, నో-డ్యూస్ సర్టిఫికేట్ పొందండి. క్రెడిట్ స్కోర్ అప్డేట్ కాకపోతే, క్రెడిట్ బ్యూరో వెబ్‌సైట్‌లో వివాద పరిష్కారాన్ని అన్వేషించండి

రుణం చెల్లించడం అనేది తీసుకున్నవారి బాధ్యత. దాంతో పాటు ఒక ముఖ్యమైన ఆర్థిక మైలురాయి. ఇది మీ రుణ భారాన్ని తగ్గించడమే కాకుండా మీ క్రెడిట్ స్కోర్‌ను కూడా పెంచుతుంది. కానీ రుణం ముగిసిన తర్వాత కూడా మీ క్రెడిట్ స్కోర్ అప్డేట్ అవ్వకుంటే ఏమి చేయాలి? ఇప్పుడు తెలుసుకుందాం..

1 / 5

మీ ఆర్థిక ఆరోగ్యాన్ని నిర్ణయించడంలో మీ క్రెడిట్ స్కోరు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. మీరు కొత్త లోన్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నా, లేదా క్రెడిట్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నా, మీ క్రెడిట్ యోగ్యతను అంచనా వేయడానికి రుణదాతలు తరచుగా మీ క్రెడిట్ స్కోర్‌ను తనిఖీ చేస్తారు. మంచి స్కోరు మీరు డిఫాల్ట్ లేకుండా రుణాన్ని తిరిగి చెల్లించగలరనే హామీని ఇస్తుంది.

2 / 5

రుణం పూర్తిగా చెల్లించిన తర్వాత కూడా క్రెడిట్ స్కోరు వెంటనే మారకపోవచ్చు ప్రతిబింబించకపోవచ్చు. ఎందుకంటే రుణదాతలు నవీకరించబడిన సమాచారాన్ని క్రెడిట్ బ్యూరోలకు నివేదించడానికి 30 నుండి 60 రోజులు పట్టవచ్చు - అందుకే రుణ స్థితి ఇప్పటికీ యాక్టివ్‌గా కనిపించవచ్చు. దీనికి కొన్ని కారణాలు ఉండవచ్చు, వాటిలో రుణదాత వారి వైపు స్థితిని నవీకరించకపోవడం, క్రెడిట్ బ్యూరో ప్రాసెసింగ్ సమయం, అలస్యమైన రిపోర్టింగ్ ప్రక్రియ, సరిపోలని సమాచారం లేదా డేటాను సమర్పించడంలో సాంకేతిక లోపం ఉన్నాయి.

3 / 5

ఈ సమస్యను పరిష్కరించుకోవడానికి మీ రుణదాతను సంప్రదించి లోన్ క్లోజర్ డాక్యుమెంట్ల కోసం అడగండి. నో-డ్యూస్ సర్టిఫికేట్ లేదా లోన్ క్లోజర్ లెటర్ వంటి ముఖ్యమైన పత్రాలను మీరు పొందారని నిర్ధారించుకోండి. దానిలో మీ చివరి %జుడీ×% తేదీ కూడా పేర్కొనబడాలి. మీ రుణదాత క్లోజర్‌ను నిర్ధారించినప్పటికీ మీ నివేదిక మారకపోతే, మీరు క్రెడిట్ బ్యూరో అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించి, వివాద పరిష్కార పోర్టల్‌ను ఎంచుకుని, ఇంకా యాక్టివ్‌గా కనిపిస్తున్న లోన్ వంటి సమస్యను రుజువుతో ఎంచుకోవాలి.

4 / 5

ఈ సమస్య 7 నుండి 21 పని దినాలలో పరిష్కారం అయ్యే అవకాశం ఉంది. మీరు ఒక వివాదాన్ని లేవనెత్తిన తర్వాత, మీ క్రెడిట్ నివేదికను క్రమం తప్పకుండా తనిఖీ చేయండి. క్రెడిట్ స్కోర్ లేదా %ఆుదీ×ూ% స్కోర్ అనేది మీ క్రెడిట్ అర్హతను సూచించే మూడు అంకెల సంఖ్య. ఈ స్కోర్ మీ క్రెడిట్ చరిత్రపై ఆధారపడి ఉంటుంది, రుణ చెల్లింపులు, క్రెడిట్ కార్డ్ వినియోగం లేదా బిల్లుల చెల్లింపుతో సహా. క్రెడిట్ స్కోర్‌లు సాధారణంగా 300 నుండి 900 వరకు ఉంటాయి. స్కోరు ఎంత ఎక్కువగా ఉంటే, రుణాలకు ఆమోదం పొందే అవకాశాలు అంత ఎక్కువగా ఉంటాయి.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com